తెలంగాణ
# తెలుగు-వెలుగు
తెలుగు జాతీయ దినపత్రిక
ప్రతిక్షణం ప్రజల పక్షం
సంపుటి:02 సంచిక :216 హైదరాబాద్: సంపాదకులు : గున్నాల అనిల్ రెడ్డి 19 మంగళవారం నవంబర్ 2024 పేజీలు : 12 వెల:రూ.5/-
Published from : Hyderabad, Rangareddy, Nizamabad, Adilabad, and Bhadradri Kothagudem, , Vijayawada, Vishakapatnam, Kurnool, Anantapur

### ప్రధానికి చెప్పుకోవడానికి
# ఒక సక్సెస్ స్టోరీ లేదు

● ఏడాదిలోపే 50వేల ఉద్యోగాలిచ్చాం ● 50 రోజుల్లో రుణ మాఫీ చేశాం ● రైతుల రుణ ఖాతాల్లో రూ.18 వేల కోట్లు వెసం ● పదకొండేళ్లలో మహారాష్ట్రకు ఒక్క విజయగాథ లేదు ● ఏటా 2 కోట్ల ఉద్యోగాలు ఇస్తామని ప్రధాని అన్నారు ● 2002కు ముందే దేశంలోని ప్రతి పేదవానికి ఇల్లు అన్నారు ● రైతుల ఆదాయం రెట్టింపు చేస్తామన్న హామీ ఎక్కడ? ● రైతులకు వ్యతిరేకంగా మూడు నల్ల చట్టాలు తెచ్చారు ● మహారాష్ట్ర ఎన్నికల ప్రచారంలో సిఎం రేవంత్ రెడ్డి



**పుణే,నవంబర్18తెలుగు వెలుగు:**

తెలంగాణలో యువతకు 50 వేల మందికి ప్రభుత్వ ఉద్యోగాలు ఇచ్చామని, ఎల్‌బీ నగర్ స్టేడియంలో స్వయంగా నేను నియామక పత్రాలు అందించామని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. మహారాష్ట్ర ఎన్నికల ప్రచారంలో భాగంగా పుణేలో రేవంత్ రెడ్డి మాట్లాడుతూ.. పదకొండేళ్ల పాలన తర్వాత కూడా ప్రధానమంత్రి నరేంద్రమోడీ ప్రభుత్వానికి చెప్పుకోవడానికి ఒక సక్సెస్ స్టోరీ లేదన్నారు. ఈ పదకొండేళ్లలో కేంద్ర ప్రభుత్వానికి, ఇక్కడ మహారాష్ట్రలోని మహాయుతి ప్రభుత్వానికి చెప్పుకోవడానికి ఒక్క విజయగాథ లేదని తెలిపారు. ప్రతిసారి బాంబు పేలుళ్లు.. ఇతర కొత్త కొత్త అంశాలను ప్రధానమంత్రి మోదీ.. బీజేపీ ఎన్నికల ముందుకు తెరపైకి తెస్తున్నాయి.. చెప్పుకోవడానికి ఏం లేకనే వాటిపై ఆధారపడుతున్నారని తెలిపారు. 2014 ఎన్నికలకు ముందు రైతుల ఆదాయం రెట్టింపు చేస్తామని, ఏటా 2 కోట్ల ఉద్యోగాలు ఇస్తామని, 2002కు ముందే దేశంలోని ప్రతి పేదవానికి ఇల్లు నిర్మిస్తామని నరేంద్ర మోడీ హామీ ఇచ్చారన్నారు.

వివరాలు 2లో



### సీఎంని చంపిన వ్యక్తికి
## క్షమాభిక్ష ప్రసాదిస్తారా?

బల్వంత్‌సింగ్ రాజోనా క్షమాభిక్షపై 2 వారాల్లో చెప్పండి

రాష్ట్రపతిని కోరిన సుప్రీంకోర్టు

**న్యూఢిల్లీ,నవంబర్18తెలుగు వెలుగు:**

బల్వంత్‌సింగ్ రాజోనా క్షమాభిక్ష పిటిషన్‌ను రాష్ట్రపతి ముందు సమర్పించాలని రాష్ట్రపతి కార్యదర్శి సుప్రీంకోర్టు ఆదేశించింది. రెండు వారాల్లో క్షమాభిక్ష పిటిషన్‌ను పరిశీలించాలని రాష్ట్రపతిని సుప్రీంకోర్టు కోరింది.

వివరాలు 2లో

## హెజ్‌బొల్లా మీడియా చీఫ్ హతం!!

హెజ్‌బొల్లా కీలక నేతను మట్టుబెట్టిన ఇజ్రాయెల్ సైన్యం

**న్యూఢిల్లీ,నవంబర్18తెలుగు వెలుగు:**

హెజ్‌బొల్లాకు చెందిన మరో కీలక నేతను ఇజ్రాయెల్ సైన్యం మట్టుబెట్టింది. లెబనాన్ రాజధాని బీరుట్‌పై ఇజ్రాయెల్ జరిపిన వైమానిక దాడిలో హెజ్‌బొల్లా మీడియా వ్యవహారాల బాధ్యతలు నిర్వహించే ప్రధాన ప్రతినిధి మహమ్మద్ అఫిఫ్ చనిపోయాడు.



వివరాలు 12లో

### తెలంగాణలో ఏం జరుగుతుందో
# దేశానికి తెలియాలి

సీఎం బ్రదర్ గిరిజన రైతులపై దాడి చేసినా కేసులుండవా?

దళిత రైతుల ఇళ్లపై దౌర్జన్యకాండ

లగచర్లలో అర్ధరాత్రి మహిళలపై పోలీసుల దాడి చేశారు

గిరిజన రైతులను అరెస్టు చేసి చిత్రహింసలు పెట్టారు

భూములను ప్రభుత్వం బలవంతంగా గుంజుకుంటోంది

లగచర్ల ఘటన చిన్నదేమీ కాదు..

ఈ ఘటనపై ప్రధాని, రాహుల్ గాంధీ స్పందించాలి

బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ డిమాండ్

**న్యూఢిల్లీ,నవంబర్18తెలుగు వెలుగు:**

మణిపూర్, లక్షద్వీప్ కంటే లగచర్ల ఘటన చిన్నదేమీ కాదని.. ఈ ఘటనపై ప్రధాని నరేంద్ర మోదీ, కాంగ్రెస్ నేత రాహుల్ గాంధీ స్పందించాలని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల తారకరామారావు డిమాండ్ చేశారు. లగచర్ల బాధితులతో కలిసి ఆయన జాతీయ మానవహక్కుల సంఘాన్ని కలిశారు. అనంతరం బాధితులతో కలిసి ఆయన మీడియా సమావేశం నిర్వహించారు. తెలంగాణలో ఏం జరుగుతుందో దేశానికి తెలియాలని.. పేద గిరిజనుల భూములను రేవంత్ సర్కార్ బలవంతంగా గుంజుకుంటోందని కేటీఆర్ ఆరోపించారు. అర్ధరాత్రి పోలీసులు, ప్రైవేటు వ్యక్తులతో కలిసి దళిత రైతుల ఇళ్లపై దౌర్జన్యకాండ జరుగుతుందని.. సీఎం బ్రదర్ గిరిజన రైతులపై దాడి చేసినా కేసులుండవని విమర్శించారు. ప్రజాప్రతినిధి కాకున్నా సీఎం సోదరుడికి కలెక్టర్ స్వాగతం పలుకుతున్నారన్నారు. రాజ్యాంగ రక్షకులమంటున్న రాహుల్ సీఎం నియోజకవర్గంలో దమనకాండ స్పందించాలన్నారు. లగచర్లలో అర్ధరాత్రి మహిళలపై పోలీసుల దాడి చేశారని.. గిరిజన రైతులపై అక్రమంగా అరెస్టు చేసి చిత్రహింసలు పెట్టారన్నారు.లగచర్ల ఘటనపై ప్రధాని మోదీ, రాహుల్, ఖర్గే ఎందుకు స్పందించరు? అంటూ ప్రశ్నించారు.



వివరాలు 2లో

## ప్రభుత్వ రంగ ఎస్‌బీఐ మరింత విస్తరణ

త్వరలో 500 బ్రాంచ్‌లు ప్రారంభిస్తాం

బ్యాంకుల వడ్డీ రేట్లు మరింత సులభం చేస్తాం

కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్

**న్యూఢిల్లీ,నవంబర్18తెలుగు వెలుగు:**

బ్యాంకుల వడ్డీ రేట్లు మరింత సరసమైన ధరకు అందుబాటులో ఉంచాలని కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ తెలిపారు. 11వ ఎస్‌బీఐ బ్యాంకింగ్ మరియు ఎకనామిక్స్ కాన్‌క్లేవ్ 2024లో సీతారామన్ పాల్గొని మాట్లాడారు.

వివరాలు 2లో





### మణిపూర్ హింసపై అమిత్ షా
## మరోసారి సమావేశం

శాంతిభద్రతల పరిస్థితిపై సమీక్ష

శాంతిభద్రతలను కాపాడాలని బలగాలకు సూచన

50 కంపెనీల అదనపు కేంద్ర బలగాల మోహరింపు

వివరాలు 2లో

### మహబూబ్‌నగర్ ఎంపి
## డికె అరుణ అరెస్ట్

లగచర్లకు వెళుతుండగ అడ్డుకున్న పోలీసులు

**వికారాబాద్,నవంబర్18తెలుగు వెలుగు:**

లగచర్లకు వెళుతున్న మహబూబ్‌నగర్ బీజేపీ ఎంపీ డీకే అరుణను పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. కొడంగల్ నియోజకవర్గం లగచర్లకు వెళ్తున్న ఎంపీ డీకే అరుణను మొయినాబాద్ దగ్గర పోలీసులు అడ్డుకున్నారు. దీంతో కాసేపు బీజేపీ కార్యకర్తలకు పోలీసులకు మధ్య వాగ్వాదం జరిగింది. అనంతరం డీకే అరుణను అరెస్టు చేసి మొయినాబాద్ పీఎస్ కు తరలించారు. ఈ సందర్భంగా డీకే అరుణ .. సీఎం రేవంత్ రెడ్డిపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేవారు. సీఎం రేవంత్ రెడ్డి ఓ చేతకాని దద్దమ్మ.. పాలనచేతకాక, తనను అడ్డుకుంటున్నారని విమర్శించారు. సొంత నియోజకవర్గంలో శాంతిభద్రతలు కంట్రోల్ చేయలేని అసమర్దుడు రేవంత్ రెడ్డి అని మండిపడ్డారు. తెలంగాణలో ప్రజాస్వామ్యం ఉందా చచ్చిపోయిందా అంటూ పోలీసులపై మండిపడ్డారు డీకే అరుణ.



వివరాలు 12లో

### అప్పల కోసమే
## టాస్‌ట్‌ఫోర్స్ ఏర్పాటు

కెసిఆర్ బాటలోనే అప్పలు చేస్తున్న రేవంత్

మరోమారు మండిపడ్డ కేంద్రమంత్రి కిషన్ రెడ్డి

**హైదరాబాద్,నవంబర్18తెలుగు వెలుగు:**

కేసీఆర్, రేవంత్‌రెడ్డి రాజకీయాల్లో నైతిక విలువలు వదిలేశారని కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి మండిపడ్డారు. రాష్ట్రాన్ని పూర్తిగా భ్రష్టు పట్టించే ప్రయత్నం చేస్తున్నారని వ్యాఖ్యానిం చారు. కేసీఆర్ రూ.7 లక్షల కోట్లమేర అప్పులు చేస్తే...రేవంత్ రెడ్డి ఏకంగా అప్పుల కోసం ఒక టాస్క్‌ఫోర్స్ ఏర్పాటు చేశారని మండిపడ్డారు. రాష్ట్రంలో భారాస, కాంగ్రెస్ పార్టీలు దిగజారుడు రాజకీయాలు చేస్తున్నాయని కిషన్‌రెడ్డి మరోమారు విమర్శించారు. గతంలో భారాస ప్రభుత్వం ఎలా ఉందో.. ఇప్పుడు కాంగ్రెస్ సర్కారు కూడా అలాగే ఉందన్నారు. అదే రకమైన అవినీతి, గాలి మాటలు విని ప్రజలు విసిగి పోతున్నారన్నారు.



వివరాలు 12లో

### కర్నాటకలో బిజెపి రాజకీయ
## బేరాల కలకలం

మాండ్య ఎమ్మెల్యే రవికుమార్ గౌడ ఆరోపణలు

తగిన ఆధారాలు ఉన్నాయని వెల్లడి

ఆరోపణలను తిప్పికొట్టిన కేంద్రమంత్రి

**బెంగళూరు,నవంబర్18తెలుగు వెలుగు:**

కర్ణాటకలో కాంగ్రెస్ ప్రభుత్వాన్ని పడగొట్టేందుకు భాజపా ప్రయత్నిస్తోందంటూ మాండ్య ఎమ్మెల్యే రవికుమార్ గౌడ చేసిన ఆరోపణలు రాజకీయ దుమారం రేపుతున్నాయి. అధికార పార్టీకి చెందిన ఒక్కో ఎమ్మెల్యేకు భాజపా రూ.100 కోట్లు చొప్పున ఆఫర్ చేస్తోందని ఎమ్మెల్యే ఆరోపించారు. ఎమ్మెల్యేలను కొనుగోలు చేయడం ద్వారా ప్రభుత్వాన్ని పడగొట్టే ప్రయత్నాలను భాజపా మానుకోవాలని హెచ్చరించారు. 'ఆపరేషన్ కమల'లో మా ఎమ్మెల్యేలు పడరని భాజపా ప్రయత్నాలను నిరూపించే డాక్యుమెంట్లు, ఆధారాలు మా వద్ద ఉన్నాయి.

వివరాలు 12లో



తెలంగాణ తెలుగు-వెలుగు
తెలుగు జాతీయ దినపత్రిక
ప్రతిక్షణం ప్రజల పక్షం

# సంపాదకీయం

## జనాభా పెరుగుదలతో
# వనరుల కొరత !

జనాభా పెరుగుదల వనరులకు ముప్పుగా పరిణమించనుంది. ఆరత్లాంటి దేశాలు ఇప్పటికే జనాభాతో సమస్యలు ఎదర్కొంటోంది. మేమిద్దరం..మాకిద్దరు.. అన్న నినాదం చాలా పాతది. మళ్లీ ఇప్పుడు ఆ నినాదాన్ని విధానంగా తీసుకుని ముందుకు సాగాల్సిన ఆవశ్యకత ఏర్పడింది. జనాభా నియంత్రణ అన్నది అన్ని వర్గాలకు,కులాలకు సమానంగా ఉండాలి. దీనిలో నియంత్రణఅన్నది ఉండరాదు. దీనికితోడుయువత జనాభాతగ్గుతోందన్న ఆందోళన కూడా ఉంది. జనాభా నియంత్రణ అత్యవసర, తక్షణ చర్యగా మారాలి. కేంద్ర,రాష్ట్రాలు జనాభా నియంత్రణకు తక్షణ చర్యలు తీసుకోవాలి. జనాభా నియంత్రణ అన్నది దేశ విశాల ప్రయోజన చర్యగా గుర్తించాలి. ఇందులో ఎలాంటి భేషజాలకు పోరాదు. ఎలాంటి బుజ్జగింపులకు తావుండరాదు. అలాగే మతాల ఆధారంగా జనాభాపై ఆంక్షలుఉండరాదు. దేశంలో జన విస్ఫోటనంతో ఇప్పటికే ఆహారభద్రత ఆందోళనకరంగగా మారింది. నిరుద్యోగం పెరిగుతోంది. వనరులు రోజురోజుకూ హరించుకుపోతున్నాయి. ఆహారధాన్యాలు ఉత్పత్తి అవుతున్నా ఆకలిగొన్నవారు కోట్లలోనే ఉంటున్నారు. ఉన్నవారికే తిండీగుడ్డా, గూడు లేకుండా పోతుంది. ప్రపంచ జనాభా 800 కోట్లకు చేరడం ఒక ఎత్తయితే మనదేశ జనాభా మరింతగా పెరిగి చైనాను అధిగమించింది. దాదాపు 140 కోట్లు అంటున్నా ...145 కోట్లు ఉండవచ్చని అంచనా.రానున్న జనాభా లెక్కల సేకరణలో ఇది మరింత స్పష్టత రానుంది. జనాభా పెరుగుదలపై ఐక్యరాజ్యసమితి లెక్కలు ఆందోళన కలిగించేవిగా ఉన్నాయి. దీనికితోడు పట్టణీకరణతో ప్రకృతి ధ్వంసం అవుతోంది. కాలుష్యం పెరుగుతోంది. సహజవనరులపై దాడి జరుగుతోంది. జనాభా నియంత్రణపై దేశంలో ఎలాంటి చర్యలు తీసుకోవడం లేదు. గతంలో ఇద్దరు లేక ముగ్గురు అన్న నినాదం బాగా ప్రాచర్యం అయ్యింది. ఇకపోతే పెరుగుతున్న జీవనప్రమాణాల కారణంగా మరణాల రేటు కూడా తగ్గుతోంది. దీంతో వృద్ధుల సంఖ్య కూడా పెరుగుతోంది. ఈక్రమంలో దేశంలో ఆహారకొరత రాకుండా చూసుకోవాలి. వనరులు దెబ్బతినకుండా చూసుకోవాలి. ఉన్నవారందరికి గాలి,నీరు సక్రమంగా అందుతుందా లేదా అన్నది కూడా అంచనా వేసుకోవాలి. జనభా పెరుగుదల మానవాళి చరిత్రలో ఓ మైలురాయిగా మారిన నేపథ్యంలో నియంత్రణ కూడా మనచేతుల్లోనే ఉందని గుర్తించి ముందుకు సాగాలి. పేద దేశాల్లో జనాభా గరిష్ట స్థాయిలో పెరుగుతూ ఉంటే, ధనిక దేశాల్లో దీనికి భిన్నమైన స్థితి! 800 కోట్ల జనాభాలో ఆసియా, ఆఫ్రికా దేశాలదే సింహభాగం. దానిలోనూ మన దేశానిదే పైచేయి. గడిచిన పన్నెండేళ్ల లో భారత్‌లో 17.7 కోట్ల మంది పెరగగా, చైనాలో 7.3 కోట్ల మంది పెరిగారని ఐక్యరాజ్యసమితి ఇప్పటికే పేర్కొంది. 2050 నాటికి 170 కోట్ల జనాభాతో భారత్ తొలి స్థానానికి, అదే సమయంలో చైనా జనాభా 130 కోట్లకు పరిమితం కానుందని అంచనా! ప్రపంచ జనాభా 2037 నాటికి 900 కోట్లకు, 2058 నాటికి వెయ్యి కోట్లకు, 2080 నాటికి 1400 కోట్లకు చేరుతుందని భావిస్తున్నారు. ఈలెక్కల అంచనాల మేరకు భారత్‌లోనే జన విస్ఫోటనం విపరీతంగా ఉంది. దీనిని అభివృద్ధిగా కంటే తిరోగమనంగానే చూడాలి. జనాభాను పెంచుకుంటూ పోతే వారికి తినడా నికి తిండికూడా పెట్టలేని దౌర్భాగ్యానికి చేరుకోగలమని గుర్తించాలి. ఎవరికి వారు దీనిపై నియంత్రణ పాటించాలి. భూగోళం మీద జీవం ఉనికి ప్రారంభమైనప్పటి నుండి ఈ స్థాయిలో పురోగతి సాధించిన మరో జీవి లేదనడం అతిశయోక్తి కాదు. జంతువుల్లో జంతువుగా మనుగడ కోసం పోరాడిన స్థితి నుండి బుద్ధిజీవిగా మారేంత వరకు మానవజాతి సాగించిన ఈ ప్రయాణం అనితర సాధ్యం! ఈ క్రమంలోనే భూగోళమంతా మనుషులు విస్తరించారు. భిన్న వాతావరణ పరిస్థితులను, ప్రకృతి వైపరీత్యాలను ఎదర్కొని ముందుకు సాగతున్నారు. అయితే, ఈ విస్తరణ భూగోళమంతా ఒకే మాదిరి

జరగలేదు. ఒక్కో ప్రాంతంలో ఒక్కో విధంగా జరిగింది. మనుగడ పోరాటంలో భాగంగా మనిషి సాగించిన వలసలూ జనాభా సంఖ్యను ప్రభావితం చేశాయి. నాగరికత పెరిగిన తరువాత పేదరికం కూడా కుటుంబాలలో సభ్యుల సంఖ్యను ప్రభావితం చేసింది. సంతానం ఎక్కువుంటే సంపాదించే వారి సంఖ్య పెరుగుతుందని అనుకోవడం ఇప్పటికీ వింటూనే ఉంటాం. ఐక్యరాజ్య సమితి తాజాగా విడుదల చేసిన నివేదిక కూడా ఇదే విషయాన్ని చెబుతోంది. జనాభా ఈ స్థాయికి చేరుకోవడం మానవాళికి వరమా..శాపమా అన్న లెక్కలు వేసుకుని, అందుకు అనుగుణంగా ప్రభుత్వాలు ఎటువంటి విధానాలు అవలంబించాలన్నది చర్చచేయాలి. జనాభా విస్ఫోటనం తీవ్ర ఆందోళన కలిగించే అంశం. చైనాలో ఒకప్పుడు వన్ ఆర్ నన్ నినాదం ఇచ్చిన ఆ దేశ ప్రభుత్వం జనాభాను నియంత్రించగలిగింది. ఇప్పుడు ఒకరు, లేదా ఇద్దరు అంటున్నట్లు వార్తలు వస్తున్నాయి. కొన్ని దేశాల్లో పిల్లలను ఎక్కువగా కనేవారికి అక్కడి ప్రభుత్వాలు అనేక రాయితీలు కల్పిస్తున్నాయి. రష్యాలాంటి చలిదేశాల్లో ఇది ఆహ్వానించదగ్గదే. ప్రస్తుతం మన దేశంలో యువకుల సంఖ్య అత్యధికంగా ఉంది. మరో యాభై ఏళ్ళ తరువాత ఇదే స్థితి ఉంటుందన్న గ్యారంటీ లేదు. పిల్లలను కనాలా..వద్దా అన్నది భార్యాభర్తలే నిర్ణయించుకుంటారు. అయితే ఎంతమందిని కనాలన్నది ప్రభుత్వం నిర్ణయించాలి. దేశంలోని వనరులను, ఆర్థిక స్థితిగతులను బట్టి జనాభా నియంత్రణ ఇప్పుడే తక్షణావసరమైన చర్యగాచూడాలి. పిల్లలను కంటూ పోతే అటు తల్లికి, ఇటు దేశానికి తీరని నష్టం వాటిల్లగలదు. తల్లి ఆరోగ్యం దెబ్బతిన్నట్లుగానే దేశసౌభాగ్యం కూడా దెబ్బతినగలదు. అందువల్ల దేశంలో ఏకీకృత జనాభా విధానం రావాలి. జనాభా నియంత్రణ అన్నది నిరంకుశంగా మారాలి. కొన్నేళ్ల పాటు ఇలా చేస్తూ పోతే తప్ప మన జానాభాను అదుపులో పెట్టుకోలేం. ఇందుకు కేంద్రం తక్షణంగా స్పందించాలి. తక్షణ చర్యలు చేపట్టాలి. జనాభా నియంత్రణ అన్నది యుద్ధ ప్రాతిపదికన చేపట్టాలి. ఇందుకు కఠిన చర్యలకు ఉపక్రమించాలి. అలాగే ఇందుకు చట్టం చేసి ముందుకు సాగితేనే దేశం పురోగమించగలదు. యువతను ఇందుకు అనుగుణంగా చైతన్యం చేయాలి.

## ప్రధానికి చెప్పుకోవడానికి
# ఒక సక్సెస్ స్టోరీ లేదు

మొదటి పేజీ తరువాయి

రైతుల ఆదాయం రెట్టింపు చేయకపోగా వారికి వ్యతిరేకంగా మూడు నల్ల చట్టాలు తెచ్చారని తెలిపారు. 16 నెలల పాటు రైతులు ధర్నాలు, ఆందోళనలు చేశారన్నారు. ఆ సమయంలో 700 మందికిపైగా రైతులు ప్రాణాలు కోల్పోయారని అన్నారు. దేశంలోనే అత్యధికంగా మహారాష్ట్రలోనే రైతులు ఆత్మహత్యలు చేసుకుంటున్నారు%ొ% ఈ విషయంపై ప్రధానమంత్రి మాట్లాడరు..? అని ప్రశ్నించారు. నేను ఎంపీగా ఉన్నప్పుడు 2 కోట్ల ఉద్యోగాలపై లోక్‌సభలో ప్రశ్నించా అన్నారు. కేవలం 7.50 లక్షల ఉద్యోగాలు ఇచ్చామని సమాధానం ఇచ్చారు%ొ% అంటే పదకొండేళ్ల పాలనలో ఒక్క శాతం ఉద్యోగాలు కూడా ఇవ్వలేదన్నారు. రైతులు, పేదలు, ఉద్యోగాల విషయంలో నరేంద్ర మోడీ ప్రభుత్వం విఫలమైందన్నారు. ఇచ్చిన హామీలంటిన్నిలో విఫలమైన నరేంద్ర మోదీ తెలంగాణ, కర్ణాటక, హిమాచల్ ప్రదేశ్ ల్లో కాంగ్రెస్ ప్రభుత్వ హామీలపై ఆరోపణలు చేస్తున్నారని తెలిపారు. తెలంగాణ ముఖ్యమంత్రి హోదాలో తాను సవాల్ విసురుతున్నా అన్నారు. కేంద్ర మంత్రి లేదా కేంద్ర ఉన్నతాధికారి ఆధ్వర్యంలో ఒక కమిటీ వేసి తెలంగాణకు పంపాలని తెలిపారు. వాళ్లకు వివరాలు ఇస్తాం.. అవసరమైతే వారి విమాన ఖర్చులు మేమే భరిస్తామన్నారు. మేము 50 రోజుల్లో రైతుల రుణ ఖాతాల్లో రూ.18 వేల కోట్లు వేసి రుణ మాఫీ చేశాం%ొ% ప్రతి రైతు ఖాతా వివరాలు అందిస్తామన్నారు. తెలంగాణలో యువతకు 50 వేల మందికి ప్రభుత్వ ఉద్యోగాలు ఇచ్చాం. ఎల్‌బీ నగర్ స్టేడియంలో స్వయంగా నేను నియామక పత్రాలు అందించా అన్నారు. తెలంగాణలో మహిళలు ఎక్కడి నుంచైనా ఎక్కడి వరకైనా ఉచితంగా ప్రయణించే అవకాశం కల్పించాలన్నారు. ఇప్పటికే కోట్లాది మంది మహిళలు ఉచితంగా ప్రయాణిస్తున్నారని తెలిపారు. 2004లో సోనియా గాంధీ సూచన మేరకు దీపం పథకం కింద రూ.400 కే గ్యాస్ సిలిండర్..స్టవ్ కేంద్ర ప్రభుత్వం అందజేసిందన్నారు. నరేంద్ర మోడీ ప్రధానమంత్రి అయిన తర్వాత రూ.400 గ్యాస్ సిలిండర్‌ను రూ.1200కు పెంచారన్నారు. సిలిండర్ ధర పెంపు ద్వారా పేద మహిళలు రూపాయి రూపాయి వంటింట్లో దాచుకున్న డబ్బును మోడీ చోరీ చేశారని సంచలన వ్యాఖ్యలు చేశారు. తెలంగాణలో పేద మహిళలకు రూ.500కే సిలిండర్ ఇస్తున్నాం%ొ% 50 లక్షల కుటుంబాలు రూ.500కే సిలిండర్ ఇస్తున్నాం.. కావాలంటే ఆ వివరాలు అందిస్తామన్నారు.రైతులకు 24 గంటలు ఉచిత కరెంట్ సరఫరా చేస్తున్నాం.. పట్టణాలు, పల్లెల్లో పేదలకు 200 యూనిట్ల వరకు ఉచిత కరెంట్ ఇస్తున్నామన్నారు. స్వాతంత్ర్యం వచ్చిన తర్వాత ఏ రాష్ట్రంలోనూ రానంత ధాన్యం దిగుబడి తెలంగాణలో ఈ సారి వచ్చిందన్నారు. మొత్తం 1.50 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం పండింది.. ఎమ్మెస్పీకి అదనంగా రైతులకు ప్రతి క్వింటాకు మా ప్రభుత్వం రూ.500 బోనస్ ఇస్తోందన్నారు. పేదలకు కార్పొరేట్ ఆసుపత్రుల్లో వైద్యం అందించేందుకు గానూ సోనియా గాంధీ నేతృత్వంలో దేశంలోనే మొదటి సారిగా రాజీవ్ ఆరోగ్య శ్రీ పథకాన్ని కాంగ్రెస్ ప్రభుత్వం ప్రారంభించిందని తెలిపారు. ఇప్పుడు దానిని తెలంగాణలో మేం రూ.10 లక్షలకు పెంచాం%ొ%పేదల వైద్యానికి ఇప్పటి వరకు రూ.50 వేల కోట్లు తెలంగాణ ప్రభుత్వం ఖర్చు చేసిందన్నారు. మా గ్యారంటీలు కచ్చితమైన గ్యారంటీలు.. మోదీ గ్యారంటీలు కాదు.. భారతీయ జుటా పార్టీ గ్యారంటీలు కాదన్నారు. తెలంగాణ ఇస్తానని సోనియా హామీ ఇచ్చారు.. ఆంధ్రప్రదేశ్‌లో పార్టీ దెబ్బతింటదని తెలిసినా ఇచ్చారన్నారు. ఈ రోజుతో ఎన్నికల ప్రచారం ముగుస్తున్నందున మోడీ.. బీజేపీ నాయకులు రేపు హైదరాబాద్ వస్తే సచివాలయంలో కూర్చోబెట్టి నేను చెప్పిన ప్రతి అంశం వివరాలు అందజేస్తా%ొ%అందులో ఏమైనా తప్పు ఉంటే క్షమాపణలు చెబుతా అన్నారు. మోడీకి%ొ% పదకొండేళ్ల కాలంలో దేశంలోనూ, మహారాష్ట్రలోనూ విజయగాథలు (సక్సెస్ స్టోరీలు) ఏం లేవన్నారు. ముంబయి దేశానికి ఆర్థిక రాజధాని%ొ% మహారాష్ట్రలో రాజకీయంగా దేశంలో రెండో పెద్ద రాష్ట్రం..అటువంటి రాష్ట్రాన్ని మోదీ కోవర్ట్ ఆపరేషన్లు.. విద్రోహుల అడ్డాగా మార్చారన్నారు. చిన్న కార్యకర్త శిందేను బాలాసాహెబ్ మంత్రి వరకు తీసుకువస్తే ఆయనను ఉద్ధవ్ ఠాక్రేకు వ్యతిరేకంగా మోదీకి గులాంగా మారారని తెలిపారు. శరద్ పవార్ సొంత బిడ్డను కాదని సోదరుని కుమారుడు అజిత్ పవార్‌ను మంత్రి పదవులు ఇస్తే ఆయనను మోడీకి గులాంగా మారారని మండిపడ్డారు. అశోక్ చవాన్‌ను కాంగ్రెస్ ముఖ్యమంత్రి చేస్తే ఆయన మోదీకి గులాంగా మారారని కీలక వ్యాఖ్యలు చేశారు. ముంబయిలోని ధారావిని కబ్జా చేసేందుకు విద్రోహులైన శిందే, అజిత్ పవార్, అశోక్ చవాన్‌ను వినియోగించుకుంటున్నారని తెలిపారు. రూ.12 కోట్ల మహారాష్ట్ర ప్రజలకు ఒకటి విజ్ఞప్తి చేస్తున్నా అన్నారు. ఇది ఎన్నిక కాదు.. ఇదో యుద్ధం.. గుజరాత్‌కు చెందిన ఇద్దరు మహారాష్ట్రను దోచుకునేందుకు ప్రయత్నిస్తున్నారని సంచలన వ్యాఖ్యలు చేశారు. మహారాష్ట్ర ప్రజలు ఆలోచించి వచ్చే ఎన్నికల్లో మహా వికాస్ అఘాడీకి (ఎంవీఏ) ఓటు వేయాలన్నారు.మహారాష్ట్రలో ఎంవీఏను గెలిపిస్తే తెలంగాణలో అమలవుతున్న అన్ని హామీలు మహారాష్ట్రలో అమలవుతాయన్నారు. విలేకరుల ప్రశ్నలకు సీఎం రేవంత్ రెడ్డి జవాబులు అన్నారు. మైనారిటీ రిజర్వేషన్లు చట్టపరంగా చేయాల్సినవి%ొ% తెలంగాణలో మేం 4 శాతం అమలు చేస్తున్నాం.. ఇక్కడ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత ఇక్కడ చర్చించి నిర్ణయం తీసుకుంటారని తెలిపారు. మోడీకి కేంద్రంలో పదకొండేళ్లలో విజయ గాథ లేదు.. గుజరాత్‌లోనూ లేదు.. చరిత్రలో మహారాష్ట్ర గురించి శివాజీ.. అంబేద్కర్ తదితరుల గొప్పతానాన్ని చదువుకున్నారని తెలిపారు.ఇప్పుడు మీరు షిండే.. అజిత్ పవార్ గురించి ఏం చెప్పాలనుకుంటున్నారు..? అని ప్రశ్నించారు. కాంగ్రెస్ లో విభేదాలంటూ బీజేపీ వాట్సాప్ యూనివర్సిటీ తప్పుడు ప్రచారం చేస్తోందని కీలక వ్యాఖ్యలు చేశారు. తెలంగాణలోనూ జూనియర్లు.. సీనియర్లు అని ప్రచారం చేశారన్నారు.కర్ణాటక, హిమాచల్ ప్రదేశ్‌లోనూ అలానే ప్రచారం చేశారని తెలిపారు. చివరకు ఏమైంది..? సంక్షోభ సమయంలోనే పార్టీలోనైనా.. దేశంలోనైనా జెండా పట్టుకునేందుకు నూతన నాయకత్వం బయటకు వస్తుందన్నారు. సంక్షోభం లేకుండా మీకు కొత్త నేత రారని తెలిపారు. మోడీ.. అంబానీ, అదానీ కోసం పని చేస్తారన్నారు. ఇప్పుడు అంబానీ కూడా లేరు.. అదానీ ఒక్కరి కోసమే పని చేస్తున్నారని సంచలన వ్యాఖ్యలు చేశారు. అదానీకి మహారాష్ట్రను పూర్తిగా దోచిపెట్టేందుకు వారు ప్రయత్నిస్తున్నారని అన్నారు. హిమాచల్ ప్రదేశ్‌లో 95 శాతానికిపైగా ప్రజలు హిందువులు.. వారు బీజేపీకి ఓటు వేయలేదు.. కాంగ్రెస్‌కు వేశారు. మహారాష్ట్రలోనూ కాంగ్రెస్‌ను ఆదరిస్తారన్నారు. మోడీ ప్రధానమంత్రి అయ్యాక కార్పొరేట్ కంపెనీల అప్పులు రూ.16 లక్షల కోట్లు మాఫీ చేశారన్నారు. అదే మేం రైతులకు రుణమాఫీ చేస్తే బీజేపీ నేతలు ప్రశ్నిస్తున్నారని తెలిపారు. పేద మహిళలకు సంక్షేమ కార్యక్రమాలు అమలు చేస్తే ఎందుకు చేస్తారని ప్రశ్నిస్తున్నారని కీలక వ్యాఖ్యలు చేశారు. పేద మహిళలకు అందించే సంక్షేమం, సహాయం తిరిగి మార్కెట్‌లోకి వస్తుందని, అది ఖర్చు కాదు పెట్టుబడి అని రేవంత్ రెడ్డి సంచలన వ్యాఖ్యలు చేశారు.

## సీఎంని చంపిన వ్యక్తికి
# క్షమాభిక్ష ప్రసాదిస్తారా?

మొదటి పేజీ తరువాయి

అప్పటి పంజాబ్ ముఖ్యమంత్రి బియాంత్ సింగ్ హత్య కేసులో రాజోనాకు మరణశిక్ష విధించబడింది. దీంతో నిందితుడు రాష్ట్రపతికి క్షమాభిక్ష పిటిషన్‌ను దాఖలు చేశాడు. క్షమాభిక్ష పిటిషన్‌ను పరిష్కరించడంలో జాప్యం కారణంగా.. శిక్షను తగ్గించి, విడుదల చేయాలని విజ్ఞప్తి చేస్తూ రాజోనా సుప్రీంకోర్టులో దరఖాస్తు చేశారు. నిర్ణీత గడువులోగా క్షమాభిక్ష పిటిషన్‌ను పరిశీలించకపోతే ఉపశమనం కోసం పిటిషనర్ అభ్యర్థనను పరిశీలిస్తామని సుప్రీంకోర్టు న్యాయమూర్తి జస్టిస్ బిఆర్ గవాయ్ నేతృత్వంలోని ధర్మాసనం తెలిపింది. అనంతరం దీనిపై తదుపరి విచారణను డిసెంబరు 3వ తేదీకి వాయిదా వేసింది.పంజాబ్ సచివాలయం.. ఉదయం 12 గంటలు.. కారులో కూర్చున్న ముఖ్యమంత్రి బియాంత్‌సింగ్.. ఎవరితోనే మాట్లాడుతున్నాడు. సరిగ్గా ఇదే సమయంలో అక్కడికి వచ్చిన ఓ మానవ బాంబు తనను తాను పేల్చుకున్నాడు. ఈ సంఘటనలో సీఎం బియాంత్ సింగ్ అక్కడికక్కడే విగతజీవిగా మారగా.. మొత్తం 16 మంది కూడా చనిపోయారు. ఈ హత్యాకాండకు పాల్పడిన ఇద్దరికి ఉరిశిక్ష, మరో ముగ్గురు నిందితులకు జీవిత ఖైదు శిక్ష తీర్పును కోర్టు ప్రకటించింది. ఈ ఘటన సరిగ్గా ఇదే రోజున 1995 లో జరిగింది. భారతదేశానికి స్వాంతంత్ర్యం వచ్చినప్పటి నుంచి పంజాబ్‌లో అల్లర్లు, ఆందోళనలు సర్వసాధారణంగా మారాయి. ఎప్పుడు ఏదో ఒక చోట హింస జరిగేది. ఆందోళనలకు ఫుల్‌స్టాప్ పెట్టేందుకు కేంద్రం చాలా సార్లు అక్కడ రాష్ట్రపతి పాలన విధించింది. 1987 లో కూడా కేంద్రం రాష్ట్రపతి పాలనకు ఆదేశించింది. నాలుగేండ్ల తర్వాత అక్కడి అసెంబ్లీకి ఎన్నికలు జరుపగా, కాంగ్రెస్ విజయం సాధించి ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసింది. ముఖ్యమంత్రిగా బియాంత్ సింగ్ నియమితులయ్యారు. వేర్పాటువాదంతో హింసకు పాల్పడుతున్న ఖలిస్తానీ తీవ్రవాదుల సమస్య బియాంత్ సింగ్ ముందు పెద్ద సవాల్‌గా నిలిచింది. సచివాలయం వద్ద కారులో కూర్చుండి అధికారులతో మాట్లాడుతుండగా బెల్ట్ బాంబు రూపంలో మృత్యువు ఎదురుగా వచ్చింది. భద్రతా అధికారులు పక్కకు తప్పించేంతలో ఒక్కసారిగా విస్ఫోటనం జరిగి.. బియాంత్‌సింగ్‌తో పాటు ఎందరో ముక్కలుముక్కలుగా మారిపోయారు. ఈ దాడికి ప్రధాన కారకులైన జగతార సింగ్, బల్వంత్ సింగ్ రాజోనాలకు పంజాబ్ కోర్టు ఉరిశిక్ష విధించింది. మరో ముగ్గురికి జీవిత ఖైదు విధించింది. అయితే, తర్వాత జగతార సింగ్ హైకోర్టును ఆశ్రయించగా.. జగతారకు కింది కోర్టు విధించిన శిక్షను జీవిత ఖైదుగా పంజాబ్ హైకోర్టు మారుస్తూ తీర్పునిచ్చింది. కానీ, బల్వంత్ సింగ్ శిక్షను హైకోర్టు సమర్థించింది. కాగా, 2019 లో గురుపూరబ్ సందర్భంగా బల్వంత్‌సింగ్ శిక్షను జీవిత ఖైదుగా కేంద్ర హోం శాఖ మార్చింది.

## తెలంగాణలో ఏం జరుగుతుందో
# దేశానికి తెలియాలి

మొదటి పేజీ తరువాయి

మణిపూర్, లక్షద్వీప్ కంటే లగచర్ల ఘటన చిన్నదేమీ కాదని.. సీఎం సోదరుడి కంపెనీ కోసమే ఇంతమంది గిరిజనులు బాధపెడుతున్నరని ఆరోపించారు. తెలంగాణలో ఏం జరుగుతుందో తెలియనట్లు బీజేపీ నాటకాలు ఆడుతుందని.. సీఎం నియోజకవర్గంలో జరుగుతున్న దమనకాండపై స్పందించాలని డిమాండ్ చేశారు. పేద గిరిజనుల బాధ రాహుల్‌గాంధీకి కనిపిస్తలేదా?.. లగచర్లపై అర్ధరాత్రి దమనకొండ బీజేపీకి కనబడడం లేదా? అంటూ నిలదీశారు. కొడంగల్‌లో 3వేల ఎకరాల్లో ఫార్మా విలేజీ కోసం సీఎం నిర్ణయించారని.. రైతులకు నోటీసులు ఇచ్చి.. వాటిని తిరస్కరించిన వారిని బెదిరిస్తున్నారన్నారు. మహారాష్ట్ర ఎన్నికల ప్రచారం గడువు ముగిసింది.. రాహుల్ ఇప్పటికైనా స్పందించాలని.. రైతులతో చర్చలు జరిపేందుకు ఎవరూ ముందుకురావడం లేదన్నారు. ఫార్మా సిటీ కోసం మా హయాంలో 14వేల ఎకరాల భూమిని సేకరిస్తున్నారని.. తమ హయాంలో ఆ రైతులందరినీ ఒప్పించి భూములను సేకరించామన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం వైఫల్యాలను ఎత్తి చూపితే అక్రమ అరెస్టులు చేస్తున్నారన్నారు. కాంగ్రెస్ ఆరు గ్యారంటీలతో తెలంగాణ ప్రజలను మోసం చేసిందని.. మా బీఆర్ఎస్ నేతలందరూ జాతీయ మానవహక్కుల, మహిళా హక్కుల కమిషన్‌ను కలిశారన్నారు. ఎస్టీ హక్కుల కమిషన్ సైతం కలిసి లగచర్ల దమనకాండ వివరించారన్నారు. సీఎం నియోజకవర్గంలో తొమ్మిది నెలలుగా గొడవలు జరుగుతున్నా ఎవరూ పట్టించుకోవడం లేదన్నారు. ఎకరానికి రూ.60–రూ.70లక్షల విలువైన భూమికి రూ.10లక్షలు ఇస్తామంటున్నారని.. లగచర్ల అర్ధరాత్రి మహిళలనీ చూడకుండా దాడులు చేశారన్నారన్నారు. గిరిజన రైతులను అరెస్టు చేసి చిత్రహింసలు పెట్టారని.. మణిపూర్ గురించి మాట్లాడే రాహుల్ గాంధీ కొడంగల్ దమనకాండపై ఎందుకు మాట్లాడరు ? మండిపడ్డారు. రాహుల్ గాంధీ, ప్రధాని నరేంద్ర మోదీ సైతం స్పందించాలని డిమాండ్ చేశారు. రాజ్యసభలో ఈ విషయం లేవనెత్తుతాం.. పార్లమెంట్‌లోనూ ఈ విషయం మాట్లాడాలని కోరుతామన్నారు. లగచర్ల బాధితుల తరఫున ఢిల్లీకి బీఆర్ఎస్ శ్రేణులందరికీ ధన్యవాదులు చెబుతున్నానన్నారు. న్యాల్‌కల్‌తో పాటు పలుచోట్ల భూముల విషయంలో ప్రజలు నిరసనలు తెలుపుతున్నారని.. కందుకూరు, యాచారంలో పర్యటించి రైతుల్లో కాంగ్రెస్ నేతల్లో విషం నింపారన్నారు. అదే 14వేల ఎకరాల్లో ఫోర్త్‌సిటీ, ఫార్మా విలేజీలను ఏర్పాటు చేస్తున్నారని, భూములు ఇవ్వకపోతే తొక్కుతామని సీఎం సోదరుడు అంటున్నాడని మండిపడ్డారు. కొడంగల్ నియోజకవర్గంలో ఇంత ఆందోళన జరిగితే రేవంత్ మహారాష్ట్రలో ప్రచారం చేస్తారా? అంటూ ధ్వజమెత్తారు. ఢిల్లీకి మూటలు పంపుతున్నందుకు రేవంత్ ఐదేళ్లు ముఖ్యమంత్రిగా ఉంటారని.. కాంగ్రెస్ ప్రభుత్వాన్ని అస్థిరపరిచే ఉద్దేశం మాకు లేదన్నారు.

## మణిపూర్ హింసపై అమిత్ షా
# మరోసారి సమావేశం

మొదటి పేజీ తరువాయి

**న్యూఢిల్లీ,నవంబర్18తెలుగు వెలుగు:**

మణిపూర్‌లో హింస ఆగడం లేదు. రాష్ట్రంలో క్షీణిస్తున్న శాంతిభద్రతల పరిస్థితిపై కేంద్ర హోంమంత్రి అమిత్ షా వరుసగా రెండో రోజు అధికారులతో ఉన్నత స్థాయి సమావేశం నిర్వహించారు. భద్రతా ఏర్పాట్లను సమీక్షించిన ఆయన శాంతిభద్రతలను కాపాడాలని భద్రతా బలగాలు, రాష్ట్ర ఏజెన్సీలకు సూచించారు. రాష్ట్రంలో భద్రత కోసం 50 కంపెనీల అదనపు కేంద్ర పోలీసు బలగాలను షా పంపించారు. సోమవారం జరిగిన సుదీర్ఘ సమావేశంలో సీనియర్ భద్రతా అధికారులతో హోంమంత్రి పరిస్థితిని వివరంగా సమీక్షించారు. అలాగే.. రాష్ట్రంలో శాంతిభద్రతల పరిరక్షణకు చర్యలు తీసుకోవాలని కేంద్ర పోలీసు బలగాలు, రాష్ట్ర పోలీసులను అమిత్ షా కోరారు. మరోవైపు.. మణిపూర్‌లో శాంతిభద్రతల పరిరక్షణకు కేంద్ర ప్రభుత్వం కేంద్ర పోలీసు బలగాల మోహరింపును కూడా పెంచుతోంది. 50 అదనపు కంపెనీల కేంద్ర పోలీసు బలగాలను అక్కడికి పంపుతోంది. ఇంతకు ముందు కూడా కేంద్రం 20 కంపెనీల బలగాలను అక్కడకు పంపించింది. మణిపూర్‌లో తాజా హింసాత్మక సంఘటనల కారణంగా పెరుగుతున్న ఉద్రిక్తత దృష్ట్యా.. కేంద్రమంత్రి అమిత్ షా ఆదివారం మహారాష్ట్రలో ఎన్నికల ప్రచార కార్యక్రమాన్ని అసంపూర్తిగా వదిలివేసి, నార్త్ బ్లాక్‌లోని సీనియర్ భద్రతా అధికారులతో అత్యవసర సమావేశంలో మణిపూర్‌లోని పరిస్థితిని సమీక్షించారు. మణిపూర్‌లో హింసాత్మక ఘటనల అనంతరం పలు జిల్లాల్లో కర్ఫ్యూ విధించడంతోపాటు మరికొన్ని ప్రాంతాల్లో ఇంటర్నెట్ సేవలు కూడా బంద్ కావడం గమనార్హం. హింసాత్మక సంఘటనల తరువాత.. ఆగ్రహంతో కొందరు కొంతమంది ఎమ్మెల్యేలు, మంత్రుల ఇళ్లను ధ్వంసం చేసి తగులబెట్టారు. రాష్ట్రంలోని కొన్ని ప్రాంతాల్లో ఉద్రిక్త పరిస్థితిని సృష్టించారు.

## ప్రభుత్వ రంగ ఎస్‌బీఐ
# మరింత విస్తరణ

మొదటి పేజీ తరువాయి

ప్రభుత్వ రంగ స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియాను మరింత విస్తరించనున్నట్లు పేర్కొన్నారు. ప్రస్తుత ఆర్థిక సంవత్సరం చివరి నాటికి దేశవ్యాప్తంగా మరో 500 బ్రాంచీలను ప్రారంభించనున్నట్లు వెల్లడించారు. దీంతో బ్యాంకు బ్రాంచీల సంఖ్య 23 వేలకు చేరుతుందన్నారు.1921 నుంచి బ్యాంకు ఎలా విస్తరించిందో సీతారామన్ గుర్తుచేశారు. "అప్పట్లో మూడు ప్రెసిడెన్సీ బ్యాంకులను విలీనం చేసి ఇంపీరియల్ బ్యాంక్ ఆఫ్ ఇండియాగా ఏర్పాటు చేశారు. ఆ తర్వాత 1955లో పార్లమెంట్‌లో చట్టం చేసి స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియాగా మార్చారు. 1921లో 250 బ్రాంచీలు ఉండగా.. ఇప్పుడా సంఖ్య 22,500కు పెరిగింది. వచ్చే ఏడాది మార్చి చివరి నాటికి మరో 500 బ్రాంచీలు అందుబాటులోకి రానున్నాయి" అని ఆర్థిక మంత్రి వివరించారు. ప్రస్తుతం ఎస్‌బీఐకి 50 కోట్లకు పైగా కస్టమర్లు ఉన్నారని, దేశంలోని మొత్తం డిపాజిట్లలో ఈ బ్యాంకు వాటా 22.4శాతంగా ఉందని వెల్లడించారు. డిజిటల్ పెట్టుబడులు కూడా విపరీతంగా పెరుగుతున్నాయన్నారు. రోజుకు 20 కోట్ల యూపీఐ లావాదేవీలను బ్యాంకు నిర్వహిస్తోందని తెలిపారు.

# ఎట్టి పరిస్థితుల్లో మా భూములను వదులుకునే ప్రసక్తే లేదు.

( సంగారెడ్డి జిల్లా తెలంగాణ తెలుగు వెలుగు ప్రతినిధి )



ముఖ్యమంత్రి తమ్ముళ్లు దౌర్జన్యం చేసి మా భూములు లక్కుంటున్నారు:- జైలులో బాధిత రైతులు లగిచెర్ల ఘటనలో జైలులో వున్న బాధితులను పరామర్శించిన బీజేపీ ఎంపీ లు ఈటెల రాజేందర్ మరియు డికె అరుణ వారితో పాటు బాధితులను ములఖత్ అయినా బీజేపీ సంగారెడ్డి జిల్లా అధ్యక్షురాలు గోదావరి అంజిరెడ్డిఈ సందర్భంగా ఎంపీ డీకే అరుణ మాట్లాడుతూ, లగిచెర్లా గ్రామం నా పార్లమెంట్ పరిధిలో వున్నప్పటికీ లగిచేర్లా సందర్శించేందుకు నన్ను ఎందుకు అనుమతించడం లేదని ప్రశ్నించారు.అక్కడికి ఎంపీ గా నేను వెళ్లేందుకు పూర్తి అధికారం వున్నప్పటికీ అక్కడి పరిస్థితులు నిజానిజాలు బయట ప్రపంచానికి తెలియకుండా ఆపేందుకు ముఖ్యమంత్రి ఎందుకంత తాపత్రయపడుతున్నారు అని అన్నారు.ఘటన జరిగిన రోజు రాత్రి ముఖ్యమంత్రి తమ్ముడు మరియు కాంగ్రెస్ కార్యకర్తలు రైతులను భయబ్రాంతులకు గురిచేసి వారి నుండి భూములు గుంజుకున్న విషయం వాస్తవం కదా అని ప్రశ్నించారు...ముఖ్యమంత్రి సొంత జిల్లాలోనే ఇలాంటి పరిస్థితి వుంటే మరి తన ఉనికికే ప్రమాదం వుందని భావించిన ముఖ్యమంత్రి 144 సేక్షన్ పెట్టి అక్కడి విషయాలు బయటకు తెలియకుండా ఎక్కడికక్కడ అందరినీ అడ్డుకుంటున్నారు.రైతులను విచక్షణ రహితంగా కొట్టి ఇవాళ్ళ జైల్ లో ఉంచడం చూస్తుంటే ముఖ్యమంత్రి ఒక నియంత లాగా కనపడుతున్నారు అన్నారు.గర్భిణీ మహిళా భర్తను కూడా తీసుకువచ్చి అందరిపై కక్షసాధింపు చర్యలకు పాల్పడుతున్నారు.లిమల్కాజ్ గిరి ఎంపీ ఈటెల రాజేందర్ మాట్లాడుతూరైతులు తమ భూములను వదులుకునే ప్రసక్తే లేదని స్పష్టం చేసినందుకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వారిపై కక్షసాధింపు చర్యలకు దిగడం సమంజసం కాదు రైతులను జైలు లో పెట్టి వారిని విచక్షణ రహితంగా కొట్టడం చూస్తుంటే అక్కడ జరిగిన విషయాలు ఎంత గోప్యంగా వుంచాలనుకుంటున్నారో అర్థం ఔతుంది.లాగిచెర్లా లో జరిగిన వాస్తవాలను ప్రభుత్వం ఎందుకు భయట పెట్టలేకపోతుంది అని అన్నారు.రైతుల పక్షాన బీజేపీ పోరాటం చేస్తుందని వారి కుటుంబాలను కూడా కలుస్తామని అన్నారు.లగిచర్ల గ్రామానికి వెళ్తున్నా నాయకులను ఎందుకు అరెస్టు చేస్తున్నారని అన్నారు.అక్కడికి వెళ్తున్నా డీకే అరుణ ను 13వ తేదిన ఎందుకు అరెస్టు చేశారని ముఖ్యమంత్రి తమ్ముడిని ఎందుకు అక్కడికి అనుమతించారని అన్నారు.అలా అనుమతించడంలో ఆంతర్యం ఏంటని అన్నారు.ఈ కార్యక్రమంలో బీజేపీ జిల్లా అధ్యక్షురాలు గోదావరిఅంజిరెడ్డి మరియు రాష్ట్ర కార్యవర్గ సభ్యులు అంజిరెడ్డి గారు, రాజేశ్వర్ రావ్ దేశ్పండే జిల్లా ప్రధాన కార్యదర్శి మాణిక్ రావు,వెంకట నరసింహ రెడ్డి సుభాష్ రెడ్డి , కొండాపురం జగన్ ,ద్వారక రావి మినా గౌడ్ , మందుల నాగరాజ్ , రాజు గౌడ్ , దోమల విజయ్ కుమార్ , మండల అధ్యక్షులు సదానంద్ చారి పాపయ్య జిల్లా మండల నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు...

## ఇంటింటి సమగ్ర కుటుంబ సర్వే (సామాజిక,ఆర్థిక,విద్య,ఉపాధి,రాజకీయ కుల సర్వే) లో ములుగు జిల్లా మొదటి స్థానం (87.1) శాతం

(తెలంగాణ తెలుగు వెలుగు ప్రతినిధి)

సమగ్ర కుటుంబ సర్వే లో ప్రజలందరూ భాగస్వాములు అయినందుకు ప్రత్యేక ధన్యవాదాలు- ములుగు జిల్లా కలెక్టర్ గారిని మరియు జిల్లా,మండల,గ్రామ అధికారులను అభినందించిన రాష్ట్ర పంచాయితీ రాజ్ గ్రామీణాభివృద్ధి స్త్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రి వర్యులు డాక్టర్ దనసరి అనసూయ సీతక్క రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇంటింటి సమగ్ర కుటుంబ సర్వే లో రాష్ట్రములోనే ములుగు జిల్లా 87.1 మొదటి స్థానం లో ఉంచినందుకు గాను జిల్లా కలెక్టర్ గారిని జిల్లా,మండల, గ్రామ అధికారులను సర్వే లో భాగస్వాములుగా ఉన్న ప్రజలకు ధన్యవాదాలు తెలిపిన రాష్ట్ర పంచాయితీ రాజ్ గ్రామీణాభివృద్ధి స్త్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రి వర్యులు డాక్టర్ దనసరి అనసూయ సీతక్క గారు దేశ చరిత్రలోనే అపూర్వమైన రీతిలో రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన సమగ్ర కుటుంబ సర్వే తెలంగాణ సమాజపు సంక్లిష్టతకు, మౌలిక సమస్యలకు అద్దం పట్టేలా ఈ సర్వే జరుగుతుంది అని సమగ్ర కుటుంబ సర్వే ఇచ్చిన వాస్తవిక అంచనాలు నూతన రాష్ట్ర ప్రభుత్వానికి దిశా నిర్దేశన చేయడమే కాదు, అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాల అమలులో కీలకమైన సూక్ష్మస్థాయి ప్రణాళికా రచనకు దోహదపడేవిగా ఉంటాయి అని నూతన రాష్ట్రంలో ప్రజలు ప్రధానంగా భూమి, నీరు, నీడ, ఉపాధుల కోసం తపిస్తున్నారని సర్వే నిగ్గు తెలుస్తుంది ఆ లక్ష్యాల సాధనకు అన్ని వర్గాలను కలుపుకొని సమష్టిగా కృషి చేయాల్సిన బాధ్యత రాష్ట్ర ప్రభుత్వం తీసుకుంటుంది.సమగ్ర కుటుంబ సర్వే లో ప్రజలు భాగస్వాములు కావాలని మంత్రి వర్యులు డాక్టర్ దనసరి అనసూయ సీతక్క గారు పిలుపునిచ్చారు



## దళితుల ముందస్తు అరెస్టులను ఖండించిన కౌశిక్ రెడ్డి..!

(తెలుగు వెలుగు ప్రతినిధి కరీంనగర్ నవంబర్ 18)

కరీంనగర్ జిల్లా హుజురాబాద్ నియోజకవర్గంలోనీ వివిధ ప్రాంతాల్లో దళిత బందు దళితులను పోలీసులు అదుపులోకి తీసుకోవడం దారుణం అని హుజురాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి అన్నారు. హుజురాబాద్ నియోజకవర్గంలో దళిత బంధు కుటుంబసభ్యులను పోలీసులు అన్యాయంగా అరెస్ట్ చేయడం అత్యంత దారుణమని, దళితుల హక్కులను కాపాడాల్సిన పోలీసులే, వారి ఆత్మగౌరవాన్ని దెబ్బతీయడం తీవ్ర ఆవేదన కలిగిస్తోంది. ఈ అరెస్టును తాను ఖండిస్తున్నట్లు తెలిపారు. వారి న్యాయమైన హక్కులను గుర్తించి, వెంటనే వారిని విడిచిపెట్టాలని డిమాండ్ చేస్తున్నాం. ఇలా చేయకపోతే, ప్రజలందరితో కలిసి పెద్దఎత్తున ఆందోళనలకు దిగడం తథ్యంఅని, హుజురాబాద్ ప్రజల గౌరవం, దళితుల హక్కుల పరిరక్షణ కోసం మా పోరాటం కొనసాగుతుందనీ హెచ్చరించారు.



## బిఆర్ఎస్ పార్టీ కార్యాకర్త కుటుంబానికి పరామర్శించిన

### మాజీ ఎమ్మెల్యే మహారెడ్డి భూపాల్ రెడ్డి

తెలంగాణ తెలుగు వెలుగు ప్రతినిధి నారాయణఖేడ్ నవంబర్ 18

నారాయణఖేడ్ నియోజకవర్గం కల్హేర్ మండలం మాసాన్ పల్లి గ్రామానికి చెందిన రామ్మోహన్ గారి తల్లి మరణించిన విషయం తెలుసుకొని వారి కుటుంబ సభ్యులను పరామర్శించి ధైర్యాన్ని చెప్పిన నారాయణఖేడ్ మాజీ శాసనసభ్యులు మహా రెడ్డి భూపాల్ రెడ్డి వారితోపాటు తాజా మాజీ జెడ్పిటిసి నరసింహారెడ్డి,మండల పార్టీ అధ్యక్షులు రామ్ సింగ్, మాజీ ఆత్మ చైర్మన్ దిలీప్ కుమార్, మాజీ మండల పార్టీ అధ్యక్షులు నారాయణరావు, సుధాకర్, అంజిరెడ్డి తదితరులు ఉన్నారు.



## సంగారెడ్డిలో కాంగ్రెస్ ముఖ్య కార్యకర్తల సమావేశం..

### ముఖ్య అతిథులుగా హాజరైన టిపిసిసి అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్, మంత్రి దామోదర రాజనర్సింహ..కార్యక్రమంలో పాల్గొన్న నీలం మధు ముదిరాజ్..

( తెలంగాణ తెలుగు వెలుగు ప్రతినిధి )

సంగారెడ్డి పట్టణంలో సంగారెడ్డి కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షురాలు నిర్మల జగ్గారెడ్డి ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించారు.ఈ సమావేశానికి టీపీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్, రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ, టీపీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డి, నారాయణఖేడ్ ఎమ్మెల్యే సంజీవ రెడ్డి తో కలిసి మెదక్ పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ కంటెస్టెడ్ క్యాండిడేట్ నీలం మధు ముదిరాజ్ పాల్గొన్నారు.ఈ సందర్భంగా రాబోవు స్థానిక సంస్థల ఎన్నికలతో పాటు ఎమ్మెల్సీ ఎన్నికల్లో అనుసరించాల్సిన విధానాలపై కార్యకర్తలకు వారు దిశా నిర్దేశం చేశారు. ప్రతి కార్యకర్తకు కాంగ్రెస్ పార్టీ అండగా ఉంటుందని వారు భరోసా ఇచ్చారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ విజయం కోసం కార్యకర్తలు అంతా సైనికుల పనిచేసి కాంగ్రెస్ పార్టీ చేపట్టిన సంక్షేమ కార్యక్రమాలు ప్రజల్లోకి వెళ్లేలా పనిచేయాలని సూచించారు..



### బెల్లంపల్లి ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో నిర్వహించిన

## ప్రజా దర్బార్ కు విశేష స్పందన

తెలుగు వెలుగు నవంబర్ 18 మంచిర్యాల్ జిల్లా

బెల్లంపల్లి పట్టణం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో నియోజకవర్గంలోని ప్రజల సమస్యల పరిష్కార నిమిత్తం ఎమ్మెల్యే గడ్డం వినోద్ డివిజన్ స్థాయి , మరియు, మండల స్థాయి అధికారుల సమక్షంలో నిర్వహించిన ప్రజా దర్బార్ కార్యక్రమానికి పెద్ద ఎత్తున ప్రజలు హాజరై వినతి పత్రాలు అందజేశారు.ఈ సందర్భంగా నియోజకవర్గంలోని ప్రజలు క్యాంపు కార్యాలయానికి చేరుకుని తమకు రేషన్ కార్డులు లేవని, కొత్తవి మంజూరు చేయాలని, వితంతు, ఒంటరి మహిళ, వికలాంగ పెన్షన్లు రావడం లేదని, ఉండడానికి ఇండ్లు లేవని, ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేయాలని, భూ సమస్యలు ఉన్నాయని ఫిర్యాదులలో పేర్కొనడం జరిగింది.

కొన్ని సమస్యలను ప్రజా దర్బార్ లో అక్కడికక్కడే పరిష్కారం చేయడం జరిగింది.వారు పేర్కొన్నారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే గడ్డం వినోద్ మాట్లాడుతూ ప్రజా దర్బార్ కు సహకరించిన అధికారులకు కృతజ్ఞతలు తెలిపారు.ఈరోజు వచ్చిన 300 ఫిర్యాదులను అధికారులతో రివ్యూ మీటింగ్ ఏర్పాటుచేసి సమస్యలను పరిష్కరిస్తాం.చట్ట విరుద్ధమైన కార్యకలాపాలకు పాల్పడితే చట్టపరమైన చర్యలు తీసుకోవాలని బెల్లంపల్లి ఏసీపీ రవికుమార్ ను ఆదేశించారు.కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ ,డివిజన్ స్థాయి అధికారులు కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, ఇతర ప్రజాప్రతినిధులు, పెద్ద ఎత్తున ప్రజలు పాల్గొన్నారు.






## ప్రజావాణి కార్యక్రమంలో భాగంగా పిర్యాదిదారుల నుండి ఫిర్యాదులు స్వీకరించిన

### జిల్లా ఎస్.పి. డి.ఉదయ్ కుమార్ రెడ్డి ఐ.పి ఎస్

(తెలుగు వెలుగు ప్రతినిధి ),

మెదక్ జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయంలో జిల్లా ఎస్.పి.డి.ఉదయ్ కుమార్ రెడ్డి ఐ.పి.ఎస్. ప్రజావాణి కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది. ఫిర్యాదుదారుల సమస్యలను విని వాటిని చట్టప్రకారం పరిష్కరించాల్సిందిగా సంబందిత అధికారులకు పలు సూచనలు చేయడమైనది.సోమవారం నాడు ప్రజావాణి కార్యక్రమంలో భాగంగా జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ఫిర్యాదుదారుల నుండి అర్జీలను స్వీకరించి వాటిని తక్షణ పరిష్కారం కోసం సంబంధిత స్టేషన్ ల యొక్క ఎస్ఐ మరియు సిఐ లకు ఫోన్ ద్వారా మాట్లాడి సమస్య స్థితిని మరియు పరిష్కారానికి సూచనలు చేయడం జరిగింది.ప్రజలు నిర్భయంగా, మూడో వ్యక్తి ప్రమేయం లేకుండా ఎలాంటి, పైరవీలు లేకుండా స్వచ్ఛందంగా పోలీసు సేవల్ని వినియోగించుకుంటూ, సమస్యలు చట్ట ప్రకారం పరిష్కరించుకొనేల, పోలీసులు ప్రజలకు మరింత దగ్గరయ్యేలా, శాంతి భద్రతలు పరిరక్షిస్తూ ముందుకు సాగడమే లక్ష్యంగా జిల్లా పోలీస్ శాఖ పని చేస్తుందని తెలియజేశారు. ప్రజా సమస్యలు పై ఫిర్యాదులు నేరుగా స్వీకరిస్తూ ప్రతి సోమవారం ప్రజావాణి కార్యక్రమం ద్వారా సమస్యలు పరిష్కారిస్తున్నాము అని తెలియజేశారు.





## జిల్లాలో ప్రశాంతంగా గ్రూప్-3 పరీక్ష ముగింపు:

### జిల్లా కలెక్టర్ వెంకటేష్ దోత్రే

తెలంగాణ తెలుగు వెలుగు జిల్లా ప్రతినిధి, నవంబర్ : 18

కొమురంభీమ్ ఆసిఫాబాద్ జిల్లాలో ఈ నెల 17, 18 తేదీలలో నిర్వహించిన గ్రూప్-3 పరీక్ష సోమవారం ప్రశాంతంగా ముగిసిందని జిల్లా కలెక్టర్ వెంకటేష్ దోత్రే అన్నారు. సోమవారం ఆసిఫాబాద్ పట్టణంలోని మాతృ శ్రీ డిగ్రీ కళాశాలలో ఏర్పాటుచేసిన పరీక్షా కేంద్రాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ గ్రూప్-3 పరీక్షలు జిల్లాలో ప్రశాంత వాతావరణంలో సజావుగా నిర్వహించడం జరిగిందని తెలిపారు. పరీక్షల నిర్వహణలో భాగంగా అభ్యర్థులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా పూర్తి స్థాయిలో ఏర్పాట్లు చేయడం జరిగిందని, 18 పరీక్ష కేంద్రాలను ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. ముఖ్య పర్యవేక్షకులు, శాఖ అధికారుల సమన్వయంతో పరీక్షలు ప్రశాంతంగా జరిగేలా చర్యలు తీసుకోవడం జరిగిందని, ఎలాంటి అవాంఛనీయ ఘటనలు చోటు చేసుకోకుండా కట్టుదిట్టమైన భద్రతా ఏర్పాట్లు చేయడం జరిగిందని తెలిపారు. పరీక్షలు పూర్తి అయినందున ఓ.ఎం.ఆర్. జవాబు పత్రాలను బందోబస్తు మధ్య స్ట్రాంగ్ రూమ్ కు తరలించడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ముఖ్య పర్యవేక్షకులు, శాఖ అధికారులు, పరిశీలకులు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.





# రైతుల కష్టాలు పట్టించుకోండి సారు...!

ధాన్యం కొనుగోలు కేంద్రం ఏర్పాటు చేయాలని రైతులు ఆందోళన

రైతులు పడుతున్న సమస్యలను జాయింట్ కలెక్టర్ కలిసి

వినతి పత్రం ఇచ్చిన కొట్రంగి తరుణ్

**తెలుగు వెలుగు నవంబర్ 18 మంచిర్యాల జిల్లా**



జైపూర్ మండలం మిట్టపల్లి గ్రామంలో ధాన్యం కొనుగోలు కేంద్రం ఏర్పాటు చేయకపోవడం వల్ల రాత్రి, పగలు పొలాలల్లో ధాన్యం పోసుకొని రాత్రి, పగలు కాపలాగా ఉండాల్సిన పరిస్థితి వచ్చింది అని, ధాన్యం కేంద్రంలో ఇచ్చేస్తే ఇతర కూలీ పనులు చేసుకుని కుటుంబాన్ని పోషించుకునేవాళ్ళమని కానీ ఎటూ వెళ్లకుండా ఇబ్బందులకు గురి అవుతున్నామని రైతులు ఆవేదన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా రైతు సంక్షేమ సమితి జిల్లా అధ్యక్షుడు కొట్రంగి తరుణ్ మాట్లాడుతూ పంట పండించినన్ని రోజులో పొలంలో కష్టపడి పంట కోసిన తరువాత అమ్మడానికి ఇబ్బంది అవుతుంది అని రైతులు పడుతున్న ఇలాంటి పరిస్థితులను పరిగణలోకి తీసుకొని వెంటనే ధాన్యం కొనుగోలు కేంద్రం ఏర్పాటు చేయాలని లేకపోతే గ్రామంలోని రైతులంతా కలెక్టరేట్ కార్యాలయాన్ని ముట్టడి చేస్తామని అధికారులు వెంటనే స్పందించాలని కొట్రంగి తరుణ్ డిమాండ్ చేశారు. మరియు జాయింట్ కలెక్టర్ గారిని కలిసి వినతి పత్రం ఇవ్వడం జరిగినది ఈ కార్యక్రమంలో దుర్గం రంజిత్, దూట సతీష్, మానుగు శేఖర్, సెగ్గం వెంకటేష్, గోదారి సతీష్ తదితరులు పాల్గొన్నారు.



# రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడికి మహేష్ కుమార్ గౌడ్ సన్మానం....

రాష్ట్ర మాజీ బీసీ డైరెక్టర్ పట్నం సుభాష్...

**( తెలుగు వెలుగు ప్రతినిధి సదాశివపేట ) నవంబర్ 18....**

సంగారెడ్డిలో నిర్వహించిన కాంగ్రెస్ పార్టీ కార్యకర్తల సమావేశానికి విచ్చేసిన రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్. మరియు జిల్లా మంత్రి దామోదర్ రాజనర్సింహ లకు రాష్ట్ర మాజీ బీసీ డైరెక్టర్. మాజీ చైర్మన్. పట్నం సుభాష్ మర్యాద పూర్వకంగా వారిని కలిసి శాలువాతో సన్మానించి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా సుభాష్ మాట్లాడుతూ రానున్న రోజులలో కాంగ్రెస్ పార్టీ బలోపేతం కోసం కృషిచేసి. జరగబోయే ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ జెండా ఎగరేలా కృషి చేస్తామన్నారు.



# బాలికల అభ్యున్నతికి కార్పొరేట్ కంపెనీలు చేయూత అందించాలి

-ఎస్.వెంకటేశ్వర్లు.జిల్లా విద్యాశాఖాధికారి

ప్రిన్స్ పైప్స్ సహకారంతో మహిత స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో

శౌచాలయం(టాయిలెట్స్) పునర్ నిర్మాణం

**(సంగారెడ్డి జిల్లా తెలుగు వెలుగు ప్రతినిధి సదాశివపేట )**

బాలికల సంక్షేమం కోసం స్వచ్ఛంద సంస్థల ఆర్థిక సహకారంతో పాఠశాలలో శౌచాలయాలు (టాయిలెట్స్) ఏర్పాటు చేయడం గర్వించదగ్గ విషయం అని సంగారెడ్డి జిల్లా విద్యాశాఖాధికారి ఎస్.వెంకటేశ్వర్లు అన్నారు. ప్రిన్స్ పైప్స్ కంపెనీ మరియు సత్వా కన్సల్టెన్సీ వారి సహకారంతో మహిత స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో ఈ రోజు సదాశివపేట మండలంలోని నిజాంపూర్,కోనాపూర్ మరియు పెద్దాపూర్ ఉన్నత పాఠశాలలో విద్యార్థినీ,విద్యార్థుల కోసం శౌచాలయాలు (టాయ్లెట్) లను ప్రారంభించడం జరిగిందని తెలిపారు.ఈ కార్యక్రమానికి జిల్లా విద్యాశాఖాధికారి ఎస్.వెంకటేశ్వర్లు మరియు ప్రిన్స్ పైప్స్ కంపనీ ప్లాంట్ హెడ్ రాజశేఖర్, మహిత స్వచ్ఛంద సంస్థ డైరెక్టర్ మల్లికార్జునరెడ్డి తదితరులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా ప్రిన్స్ పైప్స్ రాజశేఖర్ గారు మాట్లాడుతూ మహితా స్వచ్ఛంద సంస్థ సదాశివపేట మండలంలో చాలా కార్యక్రమాలు చేపట్టడం జరుగుతుందని వాటిని మహిళలు, ఆడపిల్లలు అందరూ సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.టెన్త్ క్లాస్ చదువుతున్నటువంటి పేద అమ్మాయిలకు ?10,000 రూపాయలు స్కాలర్ షిప్స్ మహిత సంస్థ ద్వారా ఇవ్వడం జరిగిందని తద్వారా వారు ఉన్నత విద్య కొనసాగిస్తారని తెలపడం జరిగింది.అదేవిధంగా విద్యాశాఖ అధికారి ఎస్.వెంకటేశ్వర్లు మాట్లాడుతూ సదాశివపేట మండలంలోని ఏడు గ్రామాల పాఠశాలల విద్యార్థులకు ఎడ్యుకేషన్ కిట్స్ అనగా బ్యాగ్స్,బుక్స్, పెన్నులు, స్కేచ్ పెన్నులు అందించడం మరియు టాయిలెట్స్ నిర్మించడం చాలా సంతోషించ విషయమని తెలిపారు.ఈ సందర్భంగా మహితా సంస్థ మల్లికార్జున రెడ్డి గారు మాట్లాడుతూ మహిళల మరియు విద్యార్థినుల కోసం మేము అనేక కార్యక్రమాలు తెలంగాణ మరియు ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రాల్లో అమలు చేస్తున్నట్లు తెలిపారు. రానున్న కాలంలో ఇంకా చాలా కార్యక్రమాలు సేవా కార్యక్రమాలు మహిళలు మరియు విద్యార్థినుల గురించి చేపడతామని తెలిపారు.ఈ కార్యక్రమంలో మండల విద్యాధికారి ఎన్.శంకర్ , కాంప్లెక్స్ హెచ్.ఎం రాజశ్రీ ,ప్రాజెక్టు కో ఆర్డినట్వర్ రవి, మొబిలిజర్ స్వప్న, రాజు సిఆర్పి నగేష్ మరియు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



# ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ అధ్యక్షతన జిల్లా కాంగ్రెస్ కార్యకర్తల విస్తృత స్థాయి సమావేశం.

ముఖ్య అతిథిగా మానకొండూర్ నియోజకవర్గ శాసనసభ్యులు డా.కవ్వంపల్లి సత్యనారాయణ...

**తెలుగు వెలుగు ప్రతినిధి కరీంనగర్ నవంబర్ 18**

వేములవాడ పట్టణంలో రాజన్న సిరిసిల్ల జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ అధ్యక్షతన జరిగిన జిల్లా కాంగ్రెస్ కార్యకర్తల విస్తృత స్థాయి సమావేశం నిర్వహించారు..కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత మన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మొట్టమొదటిసారిగా అధికారికంగా జిల్లా పర్యటనకు విచ్చేస్తున్న ముఖ్యమంత్రి కార్యక్రమాన్ని కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు విజయవంతం చేయాలి..కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చాక దక్షిణకాశీగా పేరుగాంచిన మన వేములవాడ రాజరాజేశ్వర దేవస్థానం అభివృద్ధికి ప్రత్యేక కార్యాచరణ చేపడుతుంది..గత పది సంవత్సరాల బీఆర్ఎస్ పాలనలో వేములవాడ దేవాలయం అభివృద్ధికి నోచుకోకుండా అణిచివేతకు గురయ్యింది..నేడు మన ఎమ్మెల్యే ఆది శ్రీనన్న నేతృత్వంలో వేములవాడ ఆలయ అభివృద్ధి కోసం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రత్యేక నిధులు కేటాయించారు..గతంలో పదిహేను సంవత్సరాలు ఎమ్మెల్యేగా ఉన్న వ్యక్తి తన ఎమ్మెల్యే పదవి కాపాడుకోవడానికి పనిచేశారు కానీ ఆది శ్రీనన్న అధికారంలోకి వచ్చిన పది నెలల్లోనే ముఖ్యమంత్రి కిమంత్రి పొన్నం ప్రభాకర్ దృష్టికి తీసుకెళ్లి నిధులు తీసుకవచ్చారనీ అన్నారు..కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత ఇచ్చిన హామీలు ఒక్కొక్కటి నేరవేరుస్తుంది ఆర్థిక పరమైన సమస్యలు ఉన్నప్పటికీ ఒక్కొక్క హామీనీ ప్రభుత్వం నెరవేరస్తుంది..కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం ప్రజాస్వామ్యయుతంగా రాజ్యాంగంబద్దంగా పరిపాలన కొనసాగుతుంది గతంలో ఈ జిల్లాలో ముఖ్యమంత్రి వచ్చిన కేటీఆర్ వచ్చిన వందలమంది పోలీసులతో అక్రమ అరెస్టు గృహ నిర్భందాలు ఉండేవి



అన్నారు...మిడ్ మానేరు ముంపు గ్రామాల బాధితుల సమస్యల పరిష్కారానికి గతంలో ప్రతిపక్ష నేత హెూదాలో రేవంత్ రెడ్డి పోరాటం చేశారు.నేడు ముఖ్యమంత్రి హెూదాలో రేవంత్ రెడ్డి మిడ్ మానేరు ముంపు బాధితులకు ఇండ్ల నిర్మాణానికి 236 కోట్ల రూపాయలు మంజూరు చేసిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి ముంపు గ్రామాల బాధితుల పక్షాన జిల్లా ప్రజల పక్షాన ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ ధన్యవాదములు తెలిపారు.కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు అభిమానూలు జిల్లా నలుమూలాల నుండి భారీగా తరలివచ్చి ముఖ్యమంత్రి సభను విజయవంతం చేయాలి అన్నారు..మిడ్ మానేరు ముంపు గ్రామాల ప్రజల సమస్యల పరిష్కారానికి కృషి చేసిన ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే అది శ్రీనివాస్,ని మానకొండూర్ ఎమ్మెల్యే డా.కవ్వంపల్లి సత్యనారాయణ కి మిడ్ మానేరు ముంపు గ్రామాల ఐక్యవేదిక పక్షాన ఘన సన్మానం చేసి సన్మానించారు.

# ఎం.పి.ఎల్ క్రికెట్ టోర్నమెంట్ ఫైనల్ మ్యాచ్ కు హాజరైన

బీసీవై పార్టీ సంగారెడ్డి జిల్లా ఇన్చార్జి న్యాయవాది కోవూరి సత్యనారాయణ గౌడ్.

**( సంగారెడ్డి జిల్లా తెలుగు వెలుగు ప్రతినిధి సదాశివపేట )**

సంగారెడ్డి జిల్లా, సదాశివపేట మండలంలోని మద్దికుంట గ్రామంలో ఎం.పి.ఎల్ క్రికెట్ టోర్నమెంట్ ఆర్గనైజర్ ఎండి.మోయిన్ పాషా ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ యొక్క ఎం.పి.ఎల్ క్రికెట్ టోర్నమెంట్ ఆర్గనైజింగ్ ముఖ్య బృందం పిలుపుమేరకు ఫైనల్ క్రికెట్ మ్యాచ్ కు హాజరైన బీసీవై పార్టీ సంగారెడ్డి జిల్లా ఇంచార్జ్ న్యాయవాది కోవూరి సత్యనారాయణ గౌడ్ గారికి ఎం.పి.ఎల్ క్రికెట్ టోర్నమెంట్ ఆర్గనైజర్ మోయిన్ పాషా, టీ.జి.ఎఫ్ చైర్మన్ వెంకట్ రెడ్డి, మాజీ ఎంపిటిసి మమత, ఉప సర్పంచ్ ఎండి మగ్దుం , మాజీ సర్పంచ్ సయ్యద్ అజీమ్ ఘనంగా శాలువాలతో పూలమాలతో సన్మానించారు. ఇట్టి తరుణంలో బీసీవై పార్టీ సంగారెడ్డి జిల్లా ఇన్చార్జి న్యాయవాది కోవూరి సత్యనారాయణ గౌడ్ మాట్లాడుతూ మద్దికుంట గ్రామం యొక్క భవిష్యత్తు యువకుల చేతుల్లో ఉందని అందుకు యువకులను మంచి మార్గంలో నడిపించేందుకు ఎం.పి.ఎల్ క్రికెట్ టోర్నమెంట్ను ఎండి మోయిన్ పాషా నిర్వహించడం ఎంతో ఆనందదాయకమని తెలిపారు. అదేవిధంగా ఫైనల్ క్రికెట్ మ్యాచ్ లో విజయం సాధించిన ఎం.కె బాయ్స్ క్రికెట్ టీంకు మరియు ఫైనల్ వరకు వచ్చిన ఎం.కె వరియర్స్ క్రికెట్ టీం కు అభినందనలు తెలుపుతూ క్రీడారంగంలో గెలుపు ఓటములు సహజమని వాటి నుండి నేర్చుకోవాల్సింది చాలా ఉంటుందని అందులో భాగంగా ముందు ముందు జరగబోయే క్రికెట్ టోర్నమెంట్లలో పాల్గొనడానికి క్రికెట్ క్రీడారంగంలో ఎంతో నైపుణ్యం అవసరమని తెలియజేశారు. ముందు ముందు మద్దికుంట గ్రామానికి క్రికెట్ క్రీడారంగంలో మంచి పేరు తీసుకురావాలని కొనియాడారు. ఈ సందర్భంగా ఎం.పి.ఎల్ క్రికెట్ టోర్నమెంట్ ఆర్గనైజర్ ఎండి మోయిన్ పాషా మాట్లాడుతూ ఈ యొక్క కార్యక్రమాన్ని దిగ్విజయం చేయడానికి సహకరించిన హర్షద్, వెంకట్ రెడ్డి, నజీర్, ముక్తార్, తోటి మిత్ర బృందానికి మరియు మద్దికుంట గ్రామ ప్రజలకు పేరుపేరునా ధన్యవాదాలు తెలియజేశారు. ఈ యొక్క కార్యక్రమంలో మద్దికుంట గ్రామ ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



# అనారోగ్యంతో బాధపడుతున్న వారానికి ఆర్థిక సహాయం.

కరీంనగర్ కాంగ్రెస్ పార్టీ అసెంబ్లీ ఇంచార్జ్ పురుమల్ల శ్రీనివాస్..

**తెలుగు వెలుగు ప్రతినిధి కరీంనగర్ నవంబర్ 18**

కిడ్నీలు ఫెయిల్ అయ్యి అనారోగ్యంతో బాధపడుతు వారానికి రెండు సార్లు డయాలసీస్ చేయించుకుంటున్న వావిలాల శంకరయ్య (70) ఆర్థిక పరిస్థితి తెలుసుకొని,మిత్రులు పురుమల్ల శ్రీనివాస్ సహకారంతో, ఇవాళ అనగా సోమవారం కందుల రాజన్న పటేల్ చారిటబుల్ ట్రస్ట్ ద్వారా 10,000 రూపాయల చెక్ అందించిన కరీంనగర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ అసెంబ్లీ ఇంచార్జ్ పురుమల్ల శ్రీనివాస్,ఈ కార్యక్రమంలో కొండ అభిషేక్,వెగ్గలం నరేష్,సంకినేని రాణాప్రతాప్ రావు,కొట్టే వినయ్ పటేల్,చందుపట్ల సాయిషరత్ రెడ్డి,బండారి అమర్,శనిగరపు సతీష్(రేకుర్తి),మూల రాకేష్ రెడ్డి,కందుల సాగర్,ముంజం అజయ్ పటేల్,కాటపల్లి విద్యాసాగర్ రెడ్డి,యాళ్ల శ్రీపాల్ రెడ్డి, తిప్పని విశ్వాస్, పెద్ది సందీప్, కుమారస్వామి, గోగూరి సాయి కృష్ణ రెడ్డి తదితరులు పాల్గొన్నారు...



# వేములవాడ రాజన్న ను దర్శించుకున్న అల్ఫోర్స్ నరేందర్ రెడ్డి

- వేములవాడ పట్టణంలో పలువురి పట్టభద్రులను కలిసి మద్దతు కోరిన అల్ఫోర్స్ నరేందర్ రెడ్డి.

**తెలుగు వెలుగు ప్రతినిధి కరీంనగర్ నవంబర్ 18**

వేములవాడ రాజరాజేశ్వర స్వామిని పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి అల్ఫోర్స్ నరేందర్ రెడ్డి సోమవారం దర్శించుకున్నారు.ఆలయ కల్యాణ మండపంలో అర్చకులు ఆశీర్వచనం,రాజన్న ప్రసా దాన్ని అందజేశారు. వేములవాడకు విచ్చేసిన నరేందర్ రెడ్డి కి ఆలయ ఉద్యోగులు, అర్చకులు శాలువాతో సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు..అనంతరం వేములవాడ పట్టణం లో పలువురు పట్టభద్రులను కలసి రానున్న పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో తనకు మద్దతు తెలిపి.. మొదటి ప్రాధాన్యత ఓటు వేసి భారీ మెజారిటీ తో గెలిపించాలని కోరారు... రాజకీయాల్లో చదువుకున్న మేధావులు, విద్యావేత్తలకు అవకాశం కల్పిస్తే సమాజం అన్ని రంగాల్లో అభివృద్ధి చెందుతుందని పేర్కొన్నారు.విద్యావంతులు ఎన్నికల్లో గెలిస్తే ప్రజల సమస్యలను పరిష్కరించ గలరని అన్నారు. విద్యారంగ సమస్యలు పరిష్కరించడంలో తన వంతు కృషి చేస్తానని హామీ ఇచ్చారు..నిరుద్యోగులకు ప్రత్యేక జాబ్ క్యాలెండర్ అమలుకు కృషి చేస్తానని పేర్కొన్నారు..ప్రభుత్వ ఉద్యోగులకు దీటుగా ప్రైవేటు ఉద్యోగులకు అన్ని రకాల వసతులతో పాటు ఉద్యోగ అవకాశాల కల్పనకై కృషి చేస్తానని వెల్లడించారు..ప్రభుత్వ ప్రభుత్వ ప్రైవేటు ఉద్యోగులు ఎదుర్కొంటున్న హెల్త్ కార్డుల జారీ సమస్యను పరిష్కరిస్తానని అన్నారు.. ఓటు నమోదు చేసుకుని పట్టభద్రులు నవంబర్ 23 నుండి డిసెంబర్ 9 వరకు ఎన్నికల కమిషన్ అవకాశమిచ్చిందని ప్రతి పట్టభద్రుడు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. పట్టభద్రుల వివిధ విద్యాసంస్థలు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని.. రానున్న పట్టబద్రుల ఎన్నికల్లో తనకు మద్దతు ఇచ్చి గెలిపించాలని కోరారు.




# రైతుకు అన్యాయం జరుగనివ్వం.

సుడా చైర్మన్ నరేందర్ రెడ్డి...

**తెలుగు వెలుగు ప్రతినిధి కరీంనగర్ నవంబర్ 18**

కరీంనగర్ జిల్లా చర్లభూత్కూర్ వద్ద కొనుగోలు కేంద్రాన్ని ఆకస్మికంగా పరిశీలించిన సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి.. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.రైతుకు అన్యాయం జరుగనివ్వం,గత ప్రభుత్వంలో రైతు దోపిడీకి గురైెండు.అధికారులు,మిల్లర్లు సహకరించాలని కోరిన సుడా చైర్మన్..రైతుల సమక్షంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చిత్ర పటానికి పాలాభిషేకం చేశారు.



# ఏములాడ రాజన్న ఆలయానికి నిధులు మంజూరు!

**తెలుగు వెలుగు ప్రతినిధి కరీంనగర్ నవంబర్ 18**

వేములవాడ శ్రీరాజరాజే శ్వర స్వామి ఆలయ అభివృద్ధితో పాటు పలు పనులు చేపట్టేందుకు ప్రభుత్వం రూ.127.65 కోట్లు మంజూరు చేసింది...సోమవారం ఈమేరకు వేర్వేరు ఉత్తర్వులు జారీ చేసింది. రూ.50 కోట్లతో వేములవాడ ఆలయ విస్తరణ, భక్తులకు అధునాతన సదుపాయా లతో కూడిన వసతులు కల్పించడం సహా ఇతర పనులు చేపట్టనున్నారు...రూ.26 కోట్లతో స్థానికంగా గుర్తించిన ఇతర అభివృద్ధి పనులు చేస్తారు. వేముల వాడ రాజన్న ఆలయం నుంచి మూలవాగు బ్రిడ్జి వరకు రోడ్డు విస్తరణ, భవనాలు, ఖాళీ స్థలాల సేకరణ కోసం రూ.రూ.47.85 కోట్లు మంజూరు చేశారు...సీఎం రేవంత్ రెడ్డి ఈనెల 20న వేములవాడ పర్యటనకు వెళ్తున్నారు. ఈనేపథ్యంలోనే అభివృద్ధి పనులకు నిధులు మంజూరు చేశారు. ఆ నిధులతో చేపట్టబోయే పనులకు ఈ పర్యటనలో సీఎం శంకుస్థాపన చేయనున్నారు..మొదట వేములవాడ రాజన్నను దర్శించుకొని ప్రత్యేక పూజలు చేస్తారు. ఆ తర్వాత గుడి చెరువు మైదానంలో నిర్వహించే బహిరంగ సభలో ఆయన పాల్గొనన్నారు.




# దళితులు కేవలం ఓట్ల కోసమేనా పదవులకు పనికిరారా

**(సంగారెడ్డి జిల్లా తెలంగాణ తెలుగు వెలుగు ప్రతినిధి)**



అందోల్ నియోజకవర్గం లో ఉన్న వైద్య ఆరోగ్య శాఖ మంత్రి వర్యులు దామోదర్ రాజానర్సింహా సుమారు గత 33 సంవత్సరాలుగా అందోల్ %ాజ% నియోజకవర్గం నుండి పోటీ చేసి గెలుపొటాములని చుసిన మంత్రి వర్యులునియోజకవర్గం %ాజ% నియోజకవర్గం కానీ దళితులు కేవలం ఓట్ల కోసమేనా పదవులకు పనికిరారా జెండాలు పట్టుకొని జైలు కొట్టడానికి జండాలు పట్టుకొని ఊరేంగింపులకు మాత్రమే పనికి వస్తారా పదవులకు పనికి రారా గత ప్రభుత్వం లో అన్ని మార్కెట్ కమిటీ చైర్మన్లు దళితులకు ఇచ్చి ఆత్మగౌరవాన్ని ఇచ్చి గౌరవంచిన విషయం తెలుసుకోలేదా సార్ మరి ఇప్పుడు మా మంత్రి ప్రాతినిధ్యం వహిస్తున్న %ాజ% నియోజకవర్గంలో 10 సంవత్సరాలు కష్టకాలం లో మీ వెన్నంటే ఉండి మీకు సేవాలాంధించిన దళితుల పరిస్థితి ఏంటి సార్లి ఒక్క మార్కెట్ కమిటీ లో చోటు ఇవ్వకపోవడం జిర్నిచ్చుకోలేక పోతున్నాం రాబోయే ఆత్మ కమిటీలో కూడా అన్యాయం జరుగుతున్నట్లు మీ కార్యకర్తల ద్వారా సమాచారం ఉంది దయచేసి మన సామజిక వర్గం లో ఉన్న దళితులు పార్టీ కోసం అహర్నిశలు రాత్రి పగలు కష్టపడి పని చేసి మీ గెలుపుకు కారణం అయినా నా అన్నదమ్ములకు ఎలాంటి పదవులు దక్కకపోవడంతో నిరాశ నిస్పృహలతో కాలం వెల్లదిస్తున్నారు ప్రతి రోజు కాంగ్రెస్ నాయకులను ఎక్కడ కదిలించిన వల్ల భాద వర్ణనతీతం దయచేసి నియోజకవర్గంలో మీరు ఇప్పటికే ప్రకటించిన మార్కెట్ కమిటీ చేర్మెన్ లు 3 అవి రెడ్డిలకే గ్రంధాలయ చేర్మెన్ ఒక %దీజ% మరి దళితుల పరిస్థితి.అందోల్ నియోజకవర్గం లో అన్ని కులాలతో పాటు దళితుల కూడా ఉన్నారనే విషయాన్నీ పరిగణలోకి తీసుకొని న్యాయం చేస్తారని ఆశిస్తున్నాను సార్

# గోపాలరావుపేటలో సీసీ రోడ్లకు శంఖుస్థాపన..

**కూసుమంచి, నవంబర్ 18: తెలుగు వెలుగు ప్రతినిధి**

రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి ఆదేశాల మేరకు కూసుమంచి మండలం జీళ్ళచెరువు పంచాయతీ శివారు గోపాలరావుపేట గ్రామంలో నూతన సీసీ రోడ్ల నిర్మాణ పనులకు కాంగ్రెస్ పార్టీ నాయకులు సోమవారం శంఖుస్థాపన చేశారు. ఉపాధి హామీ పథకం నుంచి జీళ్ళచెరువు గ్రామపంచాయతీకి రూ.30లక్షలకు గాను సీసీ రోడ్లు మంజూరు కాగా జీళ్ళచెరువు గ్రామానికి రూ.19.50లక్షలు, గోపాలరావుపేట గ్రామానికి రూ.10.50లక్షల చొప్పున సీసీ రోడ్లను రాష్ట్ర మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి మంజూరు చేశారు. కాగా గోపాలరావుపేట గ్రామంలో సీసీ రోడ్ల నిర్మాణ పనులకు స్థానిక కాంగ్రెస్ పార్టీ నాయకులు శంఖుస్థాపన చేశారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం హయాంలో గ్రామాలను అన్ని రంగాల్లో అభివృద్ధి చేయడమే లక్ష్యంగా ఇందిరమ్మ ప్రభుత్వం పనిచేస్తుందని అన్నారు. గ్రామాలను అభివృద్ధి చేసేందుకు మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి సీసీ రోడ్లు, డ్రైనేజీలను మంజూరు చేస్తున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ డైరెక్టర్ మొక్క ఉపేందర్, నాయకులు ఇంటూరి పుల్లయ్య, పెంద్ర అంజయ్య, గ్రామశాఖ అధ్యక్షుడు కొండా శ్రీనివాస్, బత్తుల కన్నయ్య, ఇంటూరి ఉపేందర్, గాదే ఉపేందర్, బెల్లం మురళి, ఇంటూరి మదు, ఇంటూరి కొండయ్య, నలమల కృష్ణయ్య, యువజన నాయకుడు గోపి సింహాద్రి, పోటు వెంకటేశ్వర్లు, గుగ్గిళ్ళ మాదవచారి తదితరులు పాల్గొన్నారు.



# రెండు తలల దూడ జననం

**తెలుగు వెలుగు ప్రతినిధి నారాయణఖేడ్ డివిజన్**

నారాయణఖేడ్ మండలం అనంతసాగర్లో రెండు తలల దూడ జన్మించింది. గ్రామంలోని రైతు సాయిరెడ్డికి చెందిన గేదెకు ఆదివారం జన్యు లోపంతో రెండు తలల దూడ పుట్టింది. ఈ దూడను రైతులు, స్థానికులు ఆసక్తిగా చూశారు. కాగా దూడ పుట్టిన గంటల వ్యవధిలోనే చనిపోయినట్లు సాయిరెడ్డి తెలిపారు. రెండు తలల దూడను పరిశీలించిన పశువైద్యాధికారి జన్యు లోపంతో ఇలాంటివి చోటు చేసుకుంటాయని తెలిపారు.



# కొండా మురళీని మర్యాదపూర్వకంగా కలిసిన వేముల మహేందర్ గౌడ్

**(తెలుగు వెలుగు ప్రతినిధి నవంబర్ 18 )**

మాజీ ఎమ్మెల్సీ కొండా మురళీని సోమవారం వరంగల్ లోని "ఓ" సిటిలో గల క్యాంప్ కార్యాలయంలో బీసీ సంక్షేమ సంఘం జయశంకర్ భూపాలపల్లి జిల్లా అధ్యక్షుడు వేముల మహేందర్ గౌడ్ మర్యాదపూర్వకంగా కలిశారు. రాష్ట్ర ప్రభుత్వం సామాజిక, సమగ్ర కుల సర్వే చేపట్టడంలో కొండా దంపతుల పాత్ర మరువలేనిదని ఈ సందర్భంగా వేముల మహేందర్ గౌడ్ కొనియాడారు.



# ఎస్వీఎస్ హాస్పిటల్లో చికిత్స పొందుతున్న బాధితురాలిని పరామర్శించిన కోన రాజశేఖర్ .

**తెలంగాణ తెలుగు వెలుగు ప్రతినిధి**

మహబూబ్ నగర్ జిల్లా దేవరకద్ర మండలం చిన్న రాజమూర్ గ్రామానికి చెందిన హరిజన్ జట్టి కాంగ్రెస్ పార్టీ కార్యకర్త తల్లి బాజాపల్లి జానమ్మ అనారోగ్యంతో ఎస్వీఎస్ హాస్పిటల్ లో చికిత్స పొందుతున్న విషయాన్ని తెలుసుకున్న కోన రాజశేఖర్ గారు దేవరకద్ర గౌరవ శాసనసభ్యులు మధుసూదన్ రెడ్డి గారి ఆదేశానుసారం హాస్పిటల్ కు వెళ్లి ఆమెను సోమవారం నాడు జీకేఆర్ ఫౌండేషన్ చైర్మన్ కాంగ్రెస్ పార్టీ నాయకులు కోన రాజశేఖర్ గారు పరామర్శించారు. వారి కుటుంబ సభ్యులను పలకరించి చికిత్స పొందుతున్న ఆమె అనారోగ్య వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఆమె పరిస్థితిని తెలుసుకున్న రాష్ట్ర మేదరి సంఘం ప్రధాన కార్యదర్శి కోన రాజశేఖర్ డాక్టర్లతో కలిసి సంప్రదించి ఆమె అనారోగ్యం గురించి పూర్తి వివరాలు తెలుసుకొని మెరుగైన వైద్యం అందించాలని కోన రాజశేఖర్ గారు డాక్టర్లతో మాట్లాడారు. వారి కుటుంబానికి ధైర్యం చెబుతూ కాంగ్రెస్ పార్టీ అండగా ఉంటుందని దేవరకద్ర గౌరవ శాసనసభ్యులు జి మధుసూదన్ రెడ్డి గారు అండగా ఉంటారని వారి కుటుంబానికి మనోధైర్యం చెబుతూ డాక్టర్లు మంచి మెరుగైన వైద్యం అందిస్తారని వారికి ధైర్యాన్ని చెప్పడం జరిగింది. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు..



# కార్తీకమాస సందర్భంగా పటాన్చెరు డివిజన్ పరిధిలోని చైతన్య నగర్ కాలనీలో గల శివాలయంలో నిర్వహించిన ప్రత్యేక పూజలు,అన్నసమారాధన కార్యక్రమంలో పాల్గొన

**కార్పొరేటర్ మెట్టు కుమార్ యాదవ్**

**(సంగారెడ్డి జిల్లాతెలంగాణ తెలుగు వెలుగు ప్రతినిధి)**

టెలికం చందు కుమార్తె జన్మదిన సందర్భంగా డివిజన్ పరిధిలోని శాంతినగర్ కాలనీలో గల శ్రీ అయ్యప్ప స్వామి వారి దేవాలయంలో నిర్వహించిన ప్రత్యేక పూజా కార్యక్రమాలు,అల్పాహారం కార్యక్రమంలో కార్పొరేటర్ మెట్టు కుమార్ యాదవ్ గారు పాల్గొనడం జరిగింది. ఈ సందర్భంగా టెలికం చందు కార్పొరేటర్ మెట్టు కుమార్ యాదవ్ కి అయ్యప్ప స్వామి వారి చిత్రపటాన్ని బహూకరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో నర్రా బిక్షపతి సంజీవ రెడ్డి కాజు స్వామి సత్యనారాయణ రవీంద్ర చారి గారు తదితరులు పాల్గొనడం జరిగింది.



# గంగా కావేరి సీడ్స్ ప్రై లిమిటెడ్ వారి సూపర్ బోల్ ఫ్లష్ క్షేత్ర స్థాయిలో పదర్శన

**ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా బ్యూరో తెలుగు వెలుగు**

నవంబర్ 18: మంచిర్యాల జిల్లాలో చెన్నూరు మండలంలోని మహంకాళివాడ గ్రామంలోని మానూశెట్టి శంకర్ పంట సేను లో గంగా కావేరి సీడ్స్ వారి సూపర్ బోల్ ఫ్లష్ పై క్షేత్ర స్థాయిలో పరిశీలింన నిర్వహించారు.ఈ కార్యక్రమంకి కంపెనీ ప్రతినిధి సేల్స్ ఆఫీసర్ ఎస్ వేణుగోపాల్ ఆధ్వర్యంలో చూట్టూ పక్కల గ్రామాలోని 132 మంది రైతులతో నిర్వహించడం జరిగింది.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ...గంగా కావేరి సీడ్స్ ప్రై లిమిటెడ్ వారి జీ కె సూపర్ బోల్ ఫ్లష్ అనే రకం ఏపుగా పెరిగి ఎక్కువ కొమ్మలు కలిగి వుండి,పెద్ద పెద్ద కాయలతో చిక్కటి కాపుతో రసం పీల్చు పురుగుల నుండి సమర్ధ వంతముగా తట్టుకోనే శక్తితో,ప్రతి కూల పరిస్థితిలోను తట్టుకోని మరల మరలా గూడపూత కాయలు వచ్చే లక్షణాలు కల్గివుంటుంది,వర్షాధారము,నీటీపారుదల క్రింద సాగుకు అనువైనది,పెద్ద పెద్ద కాయలతో చిక్కటి కాపుతో వుండటం వల్ల ప్రతి తియడం సులువు,ఇలా వుండటం వల్ల రైతులకు ఎక్కువ లాభం అని తెలిపారు.అంతేకాకుండా క్షేత్రశాల ప్రదర్శనకు వచ్చిన రైతులు చాలా బాగుంది మా సీడ్స్ రకం మాకు కావాలని తెలియజేశారు.ఈ కార్యక్రమానికి డీలర్స్ కీర్తన్,అధిక సంఖ్యలో రైతులు పాల్గొన్నారు.





# ఆలయ అభివృద్ధికి పాటుపడతా

## మానకొండూర్ శాసనసభ్యుడు డాక్టర్ కవ్వంపల్లి..

**తెలుగు వెలుగు ప్రతినిధి కరీంనగర్ నవంబర్ 18**

కరీంనగర్ జిల్లా తిమ్మాపూర్ మండలం నల్లగొండ గ్రామంలో శ్రీ లక్ష్మీనరసింహస్వామి ఆలయం ప్రాంగణంలో ప్రహరీ గోడ నిర్మాణానికి సోమవారం మానకొండూర్ శాసనసభ్యుడు డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ మాట్లాడుతూ ఆలయ అబివృద్ధికి తనవంతు కృషి చేస్తానన్నారు. ఆలయానికి వచ్చే భక్తులకు తగిన వసతులు కల్పించేందుకు దేవస్థానం పాలకవర్గం పాటుపడాలన్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ ధర్మకర్తల మండలి చైర్మన్ బండారుపల్లి లక్ష్మణ్, తిమ్మాపూర్ మండల కాంగ్రెస్ అధ్యక్షుడు మోరపల్లి రమణారెడ్డి,బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు సుధగోని లక్ష్మినారాయణగౌడ్,గ్రామశాఖ అధ్యక్షుడు మార్క నర్సయ్య, యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు చెన్నబోయిన రవి, పార్టీ నాయకులు తుమ్మనపల్లి శ్రీనివాసరావు, బండారు రమేశ్, పోల్ రమేశ్, ఆశిక్ పాషా, బుధారపు శ్రీనివాస్, సిరిగిరి కొండల్ రావు, అబ్దుల్ రజాక్, వి.అనిల్, రొడ్డ సాగర్,కవ్వంపల్లి మనోహర్, బి.శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.





# నిజాంపూర్(కె ) పాటశాలను ఆకస్మిక తనిఖీ చేసిన జిల్లా విద్యాధికారి

**(సంగారెడ్డి జిల్లా తెలుగు వెలుగు ప్రతినిధి సదాశివపేట )**

సంగారెడ్డి జిల్లా విద్యాధికారి వెంకటేశ్వర్లు సదాశివపేట మండలంలోని నిజాంపూర్ (కె )ప్రాథమిక పాఠశాలను సోమవారం ఉదయం ఆకస్మిక తనిఖీ చేశారు. తరగతి గదిలో విద్యార్థుల ప్రగతిని పరిశీలించారు.పాటశాలలో ఉపాధ్యాయులు తయారు చేసిన టీచింగ్ మెటీరియల్ ను పరిశీలించారు.పాఠశాల రికార్డులను,పాటశాల ఆవరణను పరిశీలించారు.విద్యార్థులకు దాతలు విరాళంగా ఇచ్చిన టై,బెల్టులు ప్రదానం చేశారు. మండల విద్యాధికారి శంకర్,ప్రధానోపాధ్యాయులు రామకృష్ణ,ఉపాధ్యాయులు సునీత,నవనీత సి.ఆర్.పి నగేష్ మరియు విద్యార్థులతో కలసి పాఠశాల ఆవరణలో మామిడి మొక్కను నాటారు. అనంతరం జిల్లా విద్యాధికారి వెంకటేశ్వర్లు మాట్లాడుతూ పాఠశాలలో విద్యార్థుల ప్రగతి చాలా బాగుంది అన్నారు. ఉపాధ్యాయులు చక్కగా పనిచేస్తున్నారని అన్నారు. ప్రధానోపాధ్యాయులు రామకృష్ణ అన్ని రకాల రికార్డులను చక్కగా నిర్వహిస్తూ,పాఠశాలను అభివృద్ధి చేస్తున్నారని రామకృష్ణ ను ప్రత్యేకంగా అభినందించారు.పాటశాల సిబ్బంది డి.ఈ.ఓ వెంకటేశ్వర్లును శాలువాతో సన్మానం చేశారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాధికారి శంకర్, ప్రధానో పాధ్యయులు రామకృష్ణ,, ఉపాధ్యాయులు నవనీత సునీత,అక్బర్, సి.ఆర్. పి నగేష్ ,విధ్యార్థులు పాల్గొన్నారు.





# ప్రజావాణి దరఖాస్తులను సత్వరం పరిష్కరించండి.

## కలెక్టర్ పమేలా సత్పతి...

**తెలుగు వెలుగు కరీంనగర్ బ్యూరో నవంబర్18**

ప్రజావాణిలో స్వీకరించే దరఖాస్తులను పెండింగ్ లో ఉంచకుండా సత్వరం పరిష్కరించాలని కలెక్టర్ పమేలా సత్పతి అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్ లోని ఆడిటోరియంలో ప్రజావాణి నిర్వహించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ లక్ష్మీకిరణ్ (రెవె న్యూ)తో కలిసి ప్రజల నుంచి దరఖాస్తులు స్వీకరించారు...ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ.. సీఎం ప్రజా దర్బార్ లాగిన్ లో ఉన్న అన్ని దరఖాస్తులను వచ్చేనెల ఒకటికల్లా పరిష్కరించాలని మండలాల అధికారులను ఆదేశించారు...కార్యక్రమంలో జిల్లా మైనారిటీ అధికారి పవన్ కుమార్, ఏవో సుధాకర్ రెడ్డి, ఇతర జిల్లా అధికారులు పాల్గొన్నారు.



# కరీంనగర్ లో విచ్చలవిడిగా నడుస్తున్న గంజాయి,గుట్కా,మట్కాను నివారించాలి...

## సిపిఎం నగర కార్యదర్శి గుడికందుల సత్యం.

## పోలీస్ కమిషనర్ కు వినతి పత్రం అందజేసిన సిపిఎం.

**తెలుగు వెలుగు ప్రతినిధి కరీంనగర్ నవంబర్ 18**




లి సోమవారం స్థానిక పోలీస్ కమిషనరేట్ లోని కమిషనర్ ఆఫ్ పోలీస్ ని సిపిఎం నగర కమిటీ ఆధ్వర్యంలో వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా సిపిఎం నగర కార్యదర్శి గుడికందుల సత్యం మాట్లాడుతూ నగరంలో ప్రకాశం గంజి,కిసాన్ నగర్, కాశ్మీర్ గడ్డ ,నాకా చౌరస్తా ప్రాంతాలలో విచ్చలవిడిగా గంజాయి అక్రమ అమ్మకాలు జరుగుతున్నాయని, ప్రకాశం గంజి కేంద్రంగా గుట్కా మట్కా వ్యాపారం జోరుగా సాగుతుందని దీని మూలంగా యువత, చిన్నపిల్లలు అక్రమ మార్గాలలో నడుస్తున్నారని అన్నారు. పోలీస్ యంత్రాంగం ప్రత్యేక దృష్టి పెట్టి గంజాయి గుట్కా మట్కా నివారించాలని,గంజాయి అమ్ముతున్న వారిపై చట్టా రీత్యా కఠిన చర్యలు తీసుకోవాలని అన్నారు.కరీంనగర్ పోలీస్ కమిషనర్ గా మహంతి రావడం మూలంగా రియల్ ఎస్టేట్ మాఫియాలో, రౌడీ షీటర్లలో వణుకు పుట్టి నగరం ప్రశాంతంగా ఉందని అయితే గంజాయి విచ్చలవిడిగా నడుస్తుందని దీని మూలంగా యువత చెడు మార్గంలో పయనిస్తున్నారని ప్రత్యేక చొరవ తీసుకోవాలని కోరారు. ఈ సందర్భంగా పోలీస్ కమిషనర్ మహంతి మాట్లాడుతూ... గంజాయి అమ్ముతున్న వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని నిర్దిష్టమైన సమాచారం ఉన్న ప్రతి ఒక్కరు పోలీస్ యంత్రాంగానికి తెలుపాలని అన్నారు. వినతి పత్రం అందించిన వారిలో నగర కమిటీ సభ్యులు పుల్లెల మల్లయ్య ఉన్నారు.

# ఒకే కాన్పులో ముగ్గురు శిశువుల జననం

**తెలంగాణ తెలుగు వెలుగు ప్రతినిధి**

గద్వాల జిల్లా కేంద్రంలోని ఓ మహిళకు రెండవ కాన్పులో ముగ్గురు శిశువులు జన్మించారని అనంత హాస్పిటల్ గైనకాలజిస్ట్ డాక్టర్ అశ్విని సోమవారం తెలిపారు.వివరాల్లోకి వెళితే..గద్వాల పట్టణం వద్దేవీదికి చెందిన జయశ్రీ,నరేష్ లకు 2020లో వివాహం కాగా..2022 మొదటి కాన్పులో ఒక పాప జన్మించిందన్నారు.ఇప్పుడు రెండవ కాన్పులో ఒకేసారి ముగ్గురు శిశువులకు జన్మనిచ్చిందని తెలిపారు.ఇప్పుడు జన్మించిన వారిలో ఒక పాప,ఇద్దరు మగశిశివులు ఉన్నారని, తల్లి బిడ్డలు క్షేమంగా ఉండటంతో.. అనంత హాస్పిటల్ సిబ్బందికి వారు కృతజ్ఞతలు తెలిపారు. గైనకాలజిస్ట్ డాక్టర్ అశ్విని మాట్లాడుతూ.. హాస్పిటల్ లో మొదటి సారి ఒకే కాన్పులో ముగ్గురు శిశివులు జన్మించడం..తల్లీబిడ్డలు క్షేమంగా ఉండటం సంతోషకరమన్నారు. కాన్పుకు సంబంధించి శస్త్ర చికిత్సలో సహకరించిన డాక్టర్ వినిషారెడ్డి,డాక్టర్ బిందు సాగర్ లు కృతజ్ఞతలు తెలిపారు








# రాష్ట్రస్థాయి ఎస్ జి ఎఫ్ క్రీడలలో పథకాలు సాధించిన

## శ్రీ చైతన్య డిఫెన్స్ - స్పోర్ట్స్ అకాడమీ విద్యార్థులు.

## తైక్వాండో జాతీయ స్థాయి పోటీలకి ఎంపికైన

## విద్యార్థినికి కలెక్టర్ అభినందనలు..

**తెలుగు వెలుగు ప్రతినిధి కరీంనగర్ నవంబర్ 18**

ఈ నెల 16,17 వ తేదీన సంగారెడ్డి జిల్లా సదాశివపేట లో జరిగిన ఎస్ జి ఎఫ్ అండర్ -19 రాష్ట్ర స్థాయి పోటీలలో శ్రీ చైతన్య డిఫెన్స్ స్పోర్ట్స్ అకాడమీ విద్యార్థినులు పాల్గొని ఉత్తమ ప్రతిభ కనబర్చి 68వ ఎస్ జి ఎఫ్ జాతీయ స్థాయి తైక్వాండో పోటీలకు ఎంపికయ్యారు, పతకాలు సాధించిన వారిలో ఎ.అక్షిత అండర్ 59 కేజీల ల విభాగంలో బంగారు పతకం ఇ.శరన్య 44 కేజీల విభాగంలో బంగారు పతకం సాధించి జాతీయ స్థాయికి ఎంపికైనారు, అలాగే 52 కేజీల విభాగంలో తేజస్విని మరియు 40 కేజీల విభాగంలో మహిత వెండి పతకాలు సాధించారు వీరిని కరీంనగర్ జిల్లా కలెక్టర్ పమీల సేతుపతి అభినందనలు తెలిపారు శ్రీ చైతన్య విద్యాసంస్థల అధినేత ముద్దసాని రమేష్ రెడ్డి ప్రత్యేక అభినందనలు తెలిపారు , ఎంపికైన విద్యార్థినిలు డిసెంబర్ 20 నుండి 24 తేదీలలో మద్యప్రదేశ్ లో జరిగనున్న జాతీయ స్థాయి పోటీల్లో పాల్గొన నున్నారు అని తెలిపారు, ఈ కార్యక్రమంలో కళాశాల డీన్ జగన్మోహనరెడ్డి పిడి లెంకల మహిపాల్ రెడ్డి తైక్వాండో కోచ్ బుర్ర ప్రవీణ్ కుమార్,పిఈటి రామక్రిష్ణ పాల్గొన్నారు.



# వండర్లా పిక్నిక్ టూర్స్ కి బయలుదేరిన రావుస్ గ్రూప్ ఆఫ్ స్కూల్ విద్యార్థిని విద్యార్థులు

**(సంగారెడ్డి జిల్లా తెలుగు వెలుగు ప్రతినిధి సదాశివపేట )**

సదాశివపేట పట్టణంలోని రావుస్ గ్రూప్ ఆఫ్ స్కూలు లో నవంబర్ 18 వ తేదీ నాడు విద్యార్థిని విద్యార్థులతో ఉపాధ్యాయులు అందరూ కలిసి వండర్లా టూర్ పిక్నిక్ వేయడం జరిగింది, ఈ పిక్నిక్ ప్రయాణం జెండాను ఊపి తదుపరి ప్రిన్సిపల్ వీనాదరి గారు మాట్లాడుతూ పిల్లలకు చదువు కాకుండా ఆటపాటలతో పాటు ఇలాంటి చిన్న చిన్న అకేషన్స్ కు తీసుకువెళ్లడం ద్వారా వారు చదువుపై ఎక్కువ శ్రద్ధ చూపెట్టడానికి ముందుంటారని అన్ని రంగాలలో ముందుకు సాగుతారని వారు మాట్లాడటం జరిగింది విద్యార్థిని విద్యార్థుల తల్లిదండ్రులు పిల్లల చదువు పైనే గాక ఆటల పాటలు పిక్నిక్స్ లాంటి ప్రోగ్రామ్స్ కు వారిని ఎంకరేజ్ చేయాలని వారు కోరడం జరిగింది. ఈ కార్యక్రమంలో %జ జు ా% నిదిన్ రావు, ప్రిన్సిపాల్ వినాధరి, వైస్ ప్రిన్సిపాల్ మంజుల గారు విద్యార్తిని విద్యార్థులతో పాటు పిక్నిక్ టూర్ కు ప్రయాణించడం జరిగింది




# కరీంనగర్ జిల్లాలో ప్రశాంతంగా ముగిసిన గ్రూప్-3 పరీక్ష.

**తెలుగు వెలుగు కరీంనగర్ బ్యూరో నవంబర్ 18**

కరీంనగర్ జిల్లాలో 17, 18 తేదీల్లో నిర్వహించిన గ్రూప్-3 పరీక్షలు ప్రశాంతంగా ముగిశాయి. మొత్తం మూడు సెషన్లుగా నిర్వహించిన పరీక్షలకు అధికారులు షెడ్యూల్లో పేర్కొన్న సమయానికి అభ్యర్థులు సకాలంలో పరీక్ష కేంద్రానికి చేరుకునీ ప్రశాంతమైన వాతావరణంలో పరీక్షలు రాశారు. అభ్యర్థుల హాల్ టికెట్, గుర్తింపు కార్డు పరిశీలించి.. క్షుణ్ణంగా తనిఖీ చేసిన తర్వాత పరీక్షకు అనుమతించారు. పరీక్ష కేంద్రాల పరిసరాల్లో సోమవారం కూడా 144 సెక్షన్ విధించారు.అదనపు కలెక్టర్ ప్రఫుల్ దేశాయి ఎప్పటికప్పుడు అధికారులతో సమీక్షిస్తూ పరీక్ష ఏర్పాట్లను పర్యవేక్షించారు. జిల్లాలోని పలు పరీక్షా కేంద్రాలను సందర్శించి ఏర్పాట్లను పరిశీలించారు.పరీక్ష ప్రశాంతంగా సాగేందుకు సిబ్బందికి పలు సూచనలు చేశారు.జిల్లా కేంద్రంలోని జడ్పీ కార్యాలయంలో ప్రశ్నాపత్రాలు భద్రపరిచిన స్ట్రాంగ్ రూమ్ నుంచి పోలీసు బందోబస్తు నడుమ పరీక్షా కేంద్రాలకు ప్రశ్నాపత్రాలను తరలించారు. గ్రూప్-3 పరీక్ష పూర్తయిన తర్వాత వివిధ పరీక్ష కేంద్రాల నుంచి ఆదివారం, సోమవారం వచ్చిన మూడు సెషన్లకు సంబంధించిన మొత్తం జవాబు పత్రాలకు సీల్ వేసిన అధికారులు వాటిని భారీ బందోబస్తు నడుమ హైదరాబాద్ కు తరలించారు.ట్రైనీ కలెక్టర్ అజయ్ యాదవ్, ఆర్డీవో మహేశ్వర్, ఏసిపి విజయ్ కుమార్, గ్రూప్-3 పరీక్ష కోఆర్డినేటర్లు వరలక్ష్మి, సతీష్ కుమార్, సీఐలు కోటేశ్వర్, విజయ్ కుమార్, జాన్ రెడ్డి, కలెక్టరేట్ సూపరింటె%శీ%డెంట్ కాళీ చరణ్ తదితరులు పరీక్ష నిర్వహణలో పాల్గొన్నారు.





# మైదానంలో సుడా చైర్మన్ మార్నింగ్ వాక్..

## సుడా చైర్మన్ నరేందర్ రెడ్డి...

**(తెలుగు వెలుగు ప్రతినిధి కరీంనగర్ నవంబర్ 18)**

కరీంనగర్ పట్టణ కేంద్రంలో గల విద్యానగర్ లోని వెటర్నరీ కాలేజీ మైదానంలో సుడా చైర్మన్,నగర కాంగ్రెస్ అధ్యక్షులు కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి మార్నింగ్ వాటిలో పాల్గొనారు....వాకర్స్ ను ఆత్మీయంగా పలకరించారు.సరదాగా కొద్ది సేపు ఉల్లాసంగా అందరితో కలిసి వాలీ బాల్ ఆడారు..అనంతరం హెూటల్ వద్ద వాకర్స్ తో కలిసి టీ తాగుతూ ఆత్మీయతతో మాట్లాడుకున్నారు..



# తెలంగాణ సంబరాలలో ..ఇందిరా మహిళా శక్తి సంబరాలు

**( తెలుగు వెలుగు ప్రతినిధి నవంబర్ 18 )**

గ్రామీణ పేదరిక నిర్మూలన సంస్థ ( సెర్ప్) ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న తెలంగాణ సంబరాలలో భాగంగా సోమవారం వెలుగు మండల సమైక్య ఆధ్వర్యంలో జయశంకర్ భూపాలపల్లి జిల్లా మొగుళ్లపల్లి మండల కేంద్రంలో ఇందిరా మహిళా శక్తి సంబరాలను నిర్వహించారు. ఈ సందర్భంగా మహిళా సంఘం సభ్యులు మండల కేంద్రంలో ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసినటువంటి ఏపిఎం రవివర్మ మహిళా సంఘం సభ్యులను ఉద్దేశించి మాట్లాడారు. మహిళా సంఘంలో లేని మహిళలను సంఘాలలో చేర్పించడం, ఇందిరా మహిళా శక్తి కార్యక్రమం ద్వారా రుణ బీమా పథకం, ప్రమాద బీమా పథకం, పాఠశాల కమిటీల ఏర్పాటు, విద్యార్థులకు యూనిఫాంల తయారీ, డ్వాక్రా బజార్ ఏర్పాటు, బ్యాంకు లింకేజీ కార్యక్రమం, వడ్డీ లేని రుణాలు, ఎంటర్ప్రైజెస్ ఏర్పాటు, జిల్లా సమైక్య భవనాల నిర్మాణం లాంటి పథకాలతో మహిళలను కోటీశ్వరులను చేయడమే లక్ష్యంగా ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలోమండల సమైక్య అధ్యక్షురాలు బి మంజుల, మండల సమైక్య కార్యదర్శి పి శిరీష, సీసీలు బత్తిని శ్రీనివాస్ గౌడ్, గాజుల బాబురావు, గ్రామ సంఘాల ప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.




# రామాజీపేట్ విద్యార్థులకు క్రీడా సామాగ్రి పంపిణీ

**తెలుగు వెలుగు ప్రతినిధి రాయికల్ రూరల్ నవంబర్ 18:**

రాయికల్ మండలంలోని రామాజీపేట ప్రభుత్వ ఉన్నత పాఠశాల విద్యార్థులకు నిజామాబాద్ కు చెందిన స్వచ్ఛంద సేవ కార్యకర్త ధనుంజయ యాదవ్ క్రీడ సామాగ్రిని అందజేశారు.పాఠశాల విద్యార్థులు క్రికెట్ ఆడేందుకు కావలసిన క్రీడ సామాగ్రిని ధనుంజయ యాదవ్ అందజేశారు.ఈ సందర్భంగా సామాజిక సేవకున్ని పాఠశాల అధ్యాపక బృందం,నాయకులు అభినందించారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు నరేందర్,ఉపాధ్యాయులు విజయ్ కుమార్,ప్రతాప్ రెడ్డి,గ్రామ నాయకులు కోల రాజు,హరీష్ రావు,సుధీర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.




# గిరిజన సంఘాల నాయకుడు హరిలాల్ రాథోడ్ ముందస్తు అరెస్ట్

**తెలంగాణ తెలుగు వెలుగు ప్రతినిధి నారాయణఖేడ్ 18**

నారాయణఖేడ్ నియోజకవర్గం సిర్గాపూర్ మండల కేంద్రంలో గిరిజన సంఘాల నాయకులను పోలీసులు వారిని ముందస్తు అరెస్టు చేయడం జరిగింది. తెలంగాణ రాష్ట్రం లో కొడంగల్ లగచర్ల ఫార్మా కంపెనీ కోసం గిరిజన లంబాడి బిడ్డల భూములను అక్రమంగా వారి దగ్గర నుండి లాక్కొని చిత్రహింసలు గురి చేస్తూ మనోభావాలను దెబ్బ తీస్తూ పోలీస్ స్టేషన్ తీసుకెళ్లి దారుణంగా కొట్టి కేసులు పెట్టి జైలుకు తరలించడం జరిగిందని వెంటనే ఆ బాధితులను విడుదల చేసి కేసులు ఎత్తివేయాలని సచివాలయం ముట్టడి సందర్భంగా సిర్గాపూర్ మండల నుంచి తరలి వెళ్తున్న గిరిజన సంఘాల నాయకులు హరిలాల్ రాథోడ్ రమేష్ నాయక్ లకు అడ్డగించి ముందస్తుగా అరెస్టు చేయడం జరిగింది ఎన్ని అరెస్టులు చేసినా తెలంగాణ రాష్ట్ర ఎస్సీ ఎస్టీ బీసీ వాళ్లపై జరిగిన దాడులను మద్దతు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వంపై వ్యతిరేకంగా ధర్నాలు రాస్తారోకోలు నిర్వహిస్తామని బంజారా సంఘం నాయకులు హరిలాల్ రాథోడ్ రమేష్ నాయక్ ప్రభుత్వానికి హెచ్చరించారు.



# జగపతిరావు విగ్రహం ఏర్పాటుకు 20 గుంటల స్థలం కేటాయించేందుకు కృషి చేయాలి..

**సుడా చైర్మన్ నరేందర్ రెడ్డి తో పాటు కాంగ్రెస్ నేతలు పురుమల్ల శ్రీనివాస్,వహాజుద్దీన్ కు వెలిచాల సాధన సమితి నేతల వినతి...**

( తెలుగు వెలుగు ప్రతినిధి కరీంనగర్ నవంబర్ 18 )

ప్రజాసేవయే పరమావధిగా తుది శ్వాస విడిచే వరకు ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యంగా పనిచేసిన మహెూన్నత నేత, ప్రముఖ తెలంగాణ ఉద్యమకారులు, కాంగ్రెస్ సీనియర్ నేత, మాజీ ఎమ్మెల్యే దివంగత వెలిచాల జగపతిరావు విగ్రహం కరీంనగర్ లో ఏర్పాటు చేసేందుకు 20 గుంటల స్థలం కేటాయించేలా సహకరించాలని కోరుతూ సోమవారం సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ కరీంనగర్ అసెంబ్లీ నియోజకవర్గ ఇన్చార్జి పురుమళ్ళ శ్రీనివాస్, కాంగ్రెస్ నేత వహాజుద్దీన్ కు వెలిచాల సాధన సమితి కన్వీనర్ సరిల్ల రతన్ రాజు, కో కన్వీనర్ గండి రాజేశ్వర్, అడ్వైజర్లు దర్శనాల నారాయణ, ఎండి ఖషిద్, పులి నరసింహారావు డైరెక్టర్ చిందం శ్రీనివాస్ వినతిపత్రాలు అందజేశారు. అలాగే స్మార్ట్ సిటీ లో భాగంగా నిర్మించిన కరీంనగర్ లోని మానేరు రివర్ ఫ్రంట్ కు జగపతిరావు పేరు పెట్టేలా కృషి చేయాలని కోరారు. పేదల పెన్నిధిగా ప్రజల మన్ననలు పొందిన మహా నాయకుడు జగపతిరావు విగ్రహం ఏర్పాటుకు 20 గుంటల స్థలం, మానేరు రివర్ ఫ్రంట్ కు ఆ మహానేత పేరు పెట్టేలా తమ వంతు కృషి చేస్తామని వారు హామీ ఇచ్చారు. ఈ విషయాన్ని ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి ఆ కార్యం నెరవేర్చేలా చూస్తామని వారు పేర్కొన్నారు.జగపతిరావు రెండుసార్లు ఎమ్మెల్యేగా, ఒకసారి ఎమ్మెల్సీగా పనిచేశారని, ఎంతోమంది పేదలకు ప్రభుత్వ, ప్రైవేటు ఉద్యోగాల కల్పనకు ఎంతో కృషి చేసిన మహానేత అని వెలిచాల సాధన సమితి నాయకులు పేర్కొన్నారు. జగపతిరావు ఎమ్మెల్యేగా, ఎమ్మెల్సీగా పనిచేసిన కాలంలో కరీంనగర్ ను అన్ని రంగాల్లో అభివృద్ధి చేసి రాష్ట్రంలోనే ఆదర్శంగా కరీంనగర్ ను తీర్చిదిద్దారని తెలిపారు. రెండుసార్లు మార్క్ ఫెడ్ చైర్మన్గా పనిచేసి దేశంలోనే మంచి గుర్తింపు తీసుకొచ్చిన నాయకుడు జగపతి రావు అని చెప్పారు. జగపతిరావుకు పిన్నవయసులోనే హైదరాబాద్ స్వతంత్ర పోరాటంతో ప్రత్యేక అనుబంధం ఉందని గుర్తు





చేశారు. కవిగా, రచయితగా, ఫ్రీలాన్స్ జర్నలిస్టుగా, గతంలో మూడు విశ్వవిద్యాలయాలకు సెనెట్ మెంబర్గా పనిచేసి ఎంతో ఖ్యాతి గడించారని పేర్కొన్నారు. అంత గొప్ప నేత సేవలను ప్రజలు స్మరించుకోవడానికి గుర్తుగా కరీంనగర్లో జగపతిరావు విగ్రహం ఏర్పాటుకు మున్సిపల్ కార్పొరేషన్ ఏరియా పరిధిలో 20 గుంటల స్థలం కేటాయించాలని విజ్ఞప్తి చేశారు. కరీంనగర్ నియోజకవర్గంలో జగపతిరావు ప్రజా బంధు, టైగర్ అనే పేరును సంపాదించుకున్నారని పేర్కొన్నారు.

# సంగారెడ్డి జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యకర్తల విస్తృతస్థాయి సమావేశం

( సంగారెడ్డి జిల్లా తెలంగాణ తెలుగు వెలుగు ప్రతినిధి )



రాష్ట్ర పిసిసి అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్, రాష్ట్ర మంత్రి దామోదర్ రాజనర్సింహ, సంగారెడ్డి మాజీ శాసనసభ్యులు తూర్పు జయప్రకాశ్ రెడ్డి జగ్గా రెడ్డి ల తో పాటు జిల్లా చెందిన శాసనసభ్యులు , పార్టీ సీనియర్ కార్యకర్తలు, నియోజకవర్గ ఇన్చార్జిలు పాల్గొన్నారు.ఈ సమావేశంలో రాష్ట్ర మంత్రి దామోదర రాజనర్సింహ కామెంట్స్:పిసిసి అధ్యక్షుడిగా మొదటి సారి సంగారెడ్డి కి వచ్చిన మహేష్ కుమార్ గౌడ్ ను స్వాగతంరాష్ట్రంలో గతంలో నిరంకుశ పాలన కొనసాగింది.తెలంగాణా పోరాటాన్ని గౌరవించి మంచి నిర్ణయం తీసుకుని తెలంగాణ ను ఇచ్చింది సోనియా గాంధీ రాష్ట్రంలో అధికారంలోకి వచ్చాక సంక్షేమ పథకాలను వరుసగా అమలుచేస్తుంది పేదలకు భూములను పంచిన ఘనత కాంగ్రెస్ పార్టీది ప్రతి కుటుంబానికి గృహాన్ని ఇచ్చే పనిలో కాంగ్రెసు ఉంది.కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్న పనులను జనంలోకి తీసుకు వెళ్ళాలి ,వచ్చే స్థానిక సంస్థల ఎన్నికల్లో మన సత్తా చాటాలి.దేశంలో కుల గణన జరగాలన్నది రాహూల్ గాంధీ కల. ఇప్పుడు తెలంగాణ లో కుల గణన జరుగుతోంది విజయవంతంగా రేవంతరెడ్డి సామాజిక న్యాయం కోసమే కులగణన జరుపుతున్నారుయాభై నాలుగువేల ప్రభుత్వ ఉద్యోగాలను భర్తీ చేసిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానిది.అందరికీ ఆరోగ్యం ప్రభుత్వ బాధ్యత ప్రతి పేదవానికి గృహాన్ని అందిస్తాంప్రభుత్వం చేసే కార్యక్రమాలను జనంలోకి తీసుకు వెళ్ళాల్సిన బాధ్యత ప్రతి కార్యకర్తపై ఉందన్నారు.



# సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వేలో పాల్గొన్న ఎమ్మెల్సీ

తెలుగు వెలుగు ప్రతినిధి రాయికల్ రూరల్ నవంబర్ 18

రాయికల్ మండలంలోని అల్లీపూర్ గ్రామంలో సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వేలో సోమవారం రోజు పట్టభద్రుల ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలు వారి వివరాలు క్లుప్తంగా చెప్పాలని ఎలాంటి అపోహలు పెట్టుకోవద్దని అన్నారు. తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం నిరుపేదల సంక్షేమమే లక్ష్యంగా పనిచేస్తుందని అన్నారు.గడిచిన సంవత్సర కాలంలో ఉచిత బస్ ప్రయాణం తో పాటు 200 యూనిట్ల ఉచిత విద్యుత్,500 రూపాయలకు సబ్సిడీ గ్యాస్ సిలిండర్ మరియు రైతులకు 2 లక్షల రుణమాఫీ చేసిందని అన్నారు.కొంత మందికి రుణమాఫీ టెక్నికల్ ప్రాబ్లమ్స్,రేషన్ కార్డు ఇతర కారణాల వల్ల జరగలేదనేది వాస్తవమని, అధికారులు వారి కుటుంబ వివరాలు సేకరించారు. నిధుల కొరతతో జాప్యం అవడం వాస్తవం అని,కానీ తొందరలోనే 2 లక్షల పైన ఉన్న వారివి కూడా అందరికి రుణమాఫీ అవుతుందని తెలిపారు.గత ప్రభుత్వం తెలంగాణ రాష్ట్రాన్ని అప్పుల ఊబిలోకి నెట్టిందని,అందరికీ తెలిసిందే అయిన తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం రైతులకు 18,000 కోట్ల రుణమాఫీ జరిగిందని,ఇంకా 10,000 కోట్లు వెచ్చించి 2 లక్షల రుణమాఫీ చేస్తామని అన్నారు.నిధుల కొరతతో కొన్ని పథకాలు జాప్యం వాస్తవం కానీ త్వరలోనే రాష్ట్ర ప్రభుత్వం పెన్షన్ తో పాటు అన్ని పథకాలు త్వరలోనే అమలు చేస్తుంది అని తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



# వెన్నంపల్లి ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం ఎదురుగా రైతుల నిరసన

(తెలుగు వెలుగు ప్రతినిధి కరీంనగర్ నవంబర్ 18)

కరీంనగర్ జిల్లా సైదాపూర్ మండలం వెన్నంపల్లి ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం లో ఉన్నటువంటి వ్యక్తులు రైతుల వరి ధాన్యాన్ని కొనకుండా కాలయాపన చేస్తున్నారని రైతులు నిరసనకు వ్యక్తం చేశారు.ఇదివరకే సొసైటీ అధికారులకు వినతి పత్రాలు ఇచ్చిన కూడా అధికారులు పట్టించుకోకపోవడంతో నెల క్రితం నుండి ఉన్న వరి ధాన్యమును కొనుగోలు చేయకుండా వేరే పది రోజుల క్రితం కోసిన వరి ధాన్యాన్ని కొనుగోలు చేస్తూ సీరియల్ నెంబర్ గా కాకుండా సొసైటీ సి ఓ మిత్రులకు వెంటనే ధాన్యం కొనుగోలు చేయడం, నెల క్రితం రైతులకు బార్దానీయకుండా ఇబ్బందులకు గురి చేస్తున్నారని రైతులు ఆందోళన చేశారు. అయినా గాని మళ్లీ పాత మాదిరిగానే నిర్వహిస్తున్నారు సోమవారం సొసైటీ ముందట గడ్డి కట్టలు కాలపెట్టి మంటలో సంచులు వేసి రైతులు నిరసన తెలిపారు.




# దుబాయి రామాజీపేట్ వారధి సంఘం చేయూత

తెలుగు వెలుగు ప్రతినిధి రాయికల్ రూరల్ నవంబర్ 18:

రాయికల్ మండలంలోని రామాజీపేట్ గ్రామానికి చెందిన న్యావనంది మధు అనే యువకుడు ఇటీవల అనారోగ్యంతో మృతి చెందాడు.కాగ మృతుని కుటుంబం పేదరికం తో ఉండడంతో,ప్రవాస భారతీయులు దుబాయ్ లో వారధి సంఘం,మృతుని కుటుంబానికి అండగా నిలిచేందుకు ఆర్థిక చేయుతనందించారు.ఉపాధి నిమిత్తం దుబాయ్ దేశం వెళ్లిన రామాజీపేట్ యువకులు 56 మంది కలిసి దుబాయ్ వారధి సంఘంను ఏర్పాటు చేశారు.కాగ వీరు గ్రామంలో వివిధ ఆధ్యాత్మిక కార్యక్రమాల తోపాటు,సేవ కార్యక్రమాలకు ఆర్థిక చేయూత అందజేస్తున్నారు.దీనిలో భాగంగానే మృతుడు మధు కుటుంబానికి పది వేల రూపాయలు ఆర్థిక సాయం అందజేసి,తమ సేవా భావాన్ని చాటుకున్నారు.ఈ సందర్భంగా దుబాయ్ వారధి సంఘం సభ్యులను గ్రామస్తులు అభినందించారు.



# పెంచికల్ పేట్ లో పేకాట స్థావరాలపై దాడి: ముగ్గురి పట్టివేత

తెలంగాణ తెలుగు వెలుగు జిల్లా ప్రతినిధి, నవంబర్ : 18

పెంచికల్ పేట్ : కొమురంభీమ్ ఆసిఫాబాద్ జిల్లా పెంచికల్ పేట్ మండల కేంద్రంలోని బెస్తవాడ లో పేకాట ఆడుతున్న ముగ్గురి పట్టివేత. %ా.×% కొమురయ్య తెలిపిన వివరాల ప్రకారం, నమ్మదగిన సమాచారం మేరకు సోమవారం సాయంత్రం పోలీసులు దాడులు నిర్వహించగా పేకాట ఆడుతున్న చెమ్మకరి తొగయ్య, యండి మసూద్, డబ్బుల వెంకటేష్ లను పట్టుకుని స్టేషనుకు తరలించారు. వారి వద్ద 21,400 రూపాయల నగదు, మూడు సెల్ ఫోన్లు స్వాధీన చేసుకున్నట్లు ఆయన తెలిపారు. మిగతా నలుగురు వ్యక్తులు సముద్రాల రాజన్న, మూలమటం విశ్వేశ్వర్, మెరుగు రమేష్, నరేందర్ గౌడ్ అను నలుగురు వ్యక్తులు పరారీలో ఉన్నారు. వారిని కూడా త్వరలోనే అదుపులోకి తీసుకుంటామని ఆయన తెలిపారు. పేకాట, క్రికెట్ బెట్టింగ్, కోడి పందాలు నిర్వహిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని ఆయన హెచ్చరించారు.



# గంజాయి,ఇసుక,పి.డి.ఎస్. బియ్యం,అక్రమ రవాణా,పేకాట స్థావరాల పై ఉక్కుపాదం:

**రామడుగు పోలీస్ స్టేషన్ ను సందర్శించిన కరీంనగర్ పోలీస్ కమీషనర్ అభిషేక్ మొహంతి..**

తెలుగు వెలుగు కరీంనగర్ బ్యూరో నవంబర్ 18

కరీంనగర్ కమీషనరేట్ పరిధిలోని రామడుగు పోలీస్ స్టేషన్ ను సోమవారంనాడు కరీంనగర్ పోలీస్ కమీషనర్ అభిషేక్ మొహంతి సందర్శించారు. పోలీస్ స్టేషన్ లో గల పెండింగ్ కేసులపై సమీక్ష చేసారు. వాటికి గల కారణాలు తెలుసుకున్నారు.త్వరితగతిన వాటిని పూర్తి చేయాలనీ సూచించారు. విసిబుల్ పోలీసింగ్ పై ప్రత్యేక దృష్టి చూపుతూ, స్టేషన్ పరిధిలోని గ్రామాలను తరుచూ సందర్శించాలన్నారు.నేరాలు ఎక్కువగా జరిగే ప్రాంతాలపై ప్రత్యేక దృష్టి పెట్టాలన్నారు.పోలీస్ స్టేషన్ పరిధిలోని ప్రాంతాల్లో, గ్రామాల్లో, వార్డుల్లో వీధి రౌడీలుగా చలామణి అవుతూ గ్రూపులుగా ఏర్పడి,సామాన్య ప్రజలను బెదిరింపులకు గురిచేసినా,ప్రజల శాంతిభద్రతలకు భంగం కలిగించే వారిని గుర్తించి వారిపై రౌడీ షీట్లు తెరవాలని కరీంనగర్ పోలీస్ కమీషనర్ అభిషేక్ మొహంతి సూచించారు. రౌడీ షీటర్లు, హిస్టరీ షీటర్ల పై ప్రత్యేక నిఘా ఏర్పాటు చేసి వారి కదలికలను ఎప్పటికప్పుడు గమనించాలన్నారు. ప్రతి నెల వారికి సంబంధించిన నూతన సమాచారం ఎప్పటికప్పుడు సేకరించి నమోదు చేసుకోవాలన్నారు. సైబర్ నేరాల బారిన పడకుండా పరిధి పోలీస్ స్టేషన్ పరిధిలోని గ్రామ ప్రజల్లో అవగాహన పెంచాలన్నారు. పెండింగ్ వారెంట్లు అమలు చేయాలన్నారు.రోడ్డు ప్రమాదాలపై చర్చించారు. తరుచూ రోడ్డు ప్రమాదాలు జరిగే ప్రాంతాలను ఆక్సిడెంట్ జోన్ లుగా, బ్లాక్ స్పాట్స్ గా గుర్తించి, రోడ్డు ప్రమాదాల నివారణకై చర్యలు చేపట్టాలన్నారు.గంజాయి రవాణా, అక్రమ ఇసుక రవాణా పి.డి.ఎస్. బియ్యం, పేకాట స్థావరాలను గుర్తించి ఆదేశాలని పట్టుకోవడం, వాటిపై ఉక్కుపాదం మోపాలన్నారు.ఈ కార్యక్రమంలో రామడుగు పోలీస్ స్టేషన్ ఎస్సై వి.శేఖర్ తో పాటు ఇతర అధికారులు మరియు సిబ్బంది పాల్గొన్నారు.



# తాడిచెట్టు ప్రమాద బాధిత కుటుంబాన్ని పరామర్శించిన

**మోకుదెబ్బ గౌడ సంక్షేమ సంఘం నాయకులు.**

(తెలుగు వెలుగు ప్రతినిధి కరీంనగర్ నవంబర్ 18)

కరీంనగర్ జిల్లా మానకొండూరు మండలం పచ్చునూరు గ్రామానికి చెందిన ముదగోని కనకయ్య గౌడ్ గత నాలుగు రోజుల క్రితం తాటి చెట్టు ఎక్కి కల్లు గీస్తుండగా ప్రమాదవశాత్తు కాలు జారి కిందపడి మరణించడం తో సోమవారం రోజున సర్వాయి పాపన్న మోకుదెబ్బ గౌడ సంక్షేమ సంఘం మానకొండూరు మండల అధ్యక్షులు నేరెల్ల శంకర్ గౌడ్ ,జిల్లా అధ్యక్షుడు కత్తి ప్రభాకర్ గౌడ్ ఆధ్వర్యంలో బాధిత కుటుంబాన్ని పరామర్శించి 50 కిలోల బియ్యాన్ని అందించారు.. ఈ సందర్భంగా రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ మేడగోని బుచ్చయ్య గౌడ్ , రాష్ట్ర అధ్యక్షులు జాగిరి మాట్లాడుతూ బాదిత కుటుంబానికి ప్రభుత్వం వెంటనే 10 లక్షల ఎక్స్గ్రేషియా అందించాలని, తక్షణ ఆర్థిక సహాయం కింద బీసీ కార్పొరేషన్ నుండి 25000/- అందించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. అదేవిధంగా తాడిచెట్టు ప్రమాదాలు తగ్గాలంటే ప్రభుత్వం చేపట్టినటువంటి కాటమయ్య రక్షణ కవచం కిట్లు అతి త్వరగా గీతా కార్మికులందరికీ సరఫరా చేసి వృత్తి ప్రమాదాలు నివారించాలని ప్రభుత్వాన్ని కోరారు. బాధిత కుటుంబానికి ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేయాలని,వారి కుటుంబానికి ఉపాధి కల్పించాలని ప్రభుత్వాన్ని కోరారు. ఈ కార్యక్రమంలో సర్వాయి పాపన్న మోకు దెబ్బ గౌడ సంక్షేమ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు బత్తిని వీరస్వామి గౌడ్ , మార్గ్వారం శ్రీనివాస్ గౌడ్ ,జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ పల్లర్ల కొమురయ్య గౌడ్, జిల్లా ప్రధానకార్యదర్శి పేరుమాండ్ల సదానందం గౌడ్, మానకొండూర్ మండల ప్రధాన కార్యదర్శి రాచకొండ శ్రీనివాస్ గౌడ్, ఉపాధ్యక్షులు రావుల తిరుపతి గౌడ్ ,ఇల్లంతకుంట మండల అధ్యక్షులు జితేందర్ గౌడ్ , కెళ్ళేడు గ్రామ శాఖ అధ్యక్షులు బుర్ర అనిల్ గౌడ్, ప్రధాన కార్యదర్శి బొమ్మ సతీష్ గౌడ్ , గ్రామ శాఖ యువత అధ్యక్షులు ఎరుకొండ అనేష్ గౌడ్ , గౌడ సంఘం నాయకులు పంజాల సదయ్య గౌడ్, ముదిగొని సతీష్ గౌడ్ స్థానిక గౌడ సంఘం నాయకులు పాల్గొన్నారు



# సన్న రకం వరి ధాన్యం కోనుగోలు కేంద్రాన్ని ప్రారంభించిన

**ఖమ్మం ఎంపీ రామసహాయం రాఘురాం రెడ్డి ..**

**పాల్గోన్న రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు..**

**తెలుగు వెలుగు ప్రతినిధి**

పాలేరు నియోజకవర్గం ఖమ్మం రూరల్ మండలం ది.ప్రాధమిక వ్యవసాయ సహకార పరపతి సంఘం లి: ఏదులాపురం వారి అధ్వర్యంలో వాల్యా తండా గ్రామంలో సన్న రకం వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఖమ్మం ఎంపీ రామసహాయం రాఘురాం రెడ్డి గారు ప్రారంభించారు..ఈ కార్యక్రమంలో రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు,మద్దులపల్లి మార్కెట్ కమిటీ చైర్మన్ భైరు హరినాథ్ బాబు,తదితరులు పాల్గొన్నారు...



# సైబరాబాద్ పోలీసులు ఆకస్మిక దాడులు

**తెలంగాణ తెలుగు వెలుగు ప్రతినిధి**

ప్రజలు నివసించే ప్రాంతంలో ప్రజలకు మరియు వాహనదారులను ఇబ్బందికి గురి చేస్తున్న 12 మంది ట్రాన్స్‌జెండర్లు పట్టుబడ్డారుకె.సృజన డీసీపీ,సైబరాబాద్ ఆదేశాల మేరకు అలాగే (ఉమెన్ %ఉ% చిల్డ్రన్ సేఫ్టీ వింగ్) (డబ్ల్యూ అండ్ సీఎస్‌డబ్ల్యూ), యాంటీ హ్యూమన్ ట్రాఫికింగ్ యూనిట్ (ఏహెచ్‌టీయూ) లిఇన్‌స్పెక్టర్ జేమ్స్ బాబు,అతని బృందం సభ్యులతో కలిసి నాలుగు ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేశారు.ఈ పోలీస్ బృందాలు గచ్చిబౌలి పోలీస్ స్టేషన్ పరిధిలోని 16.11.2024 న రాత్రి 9 గంటల సమయంలో నానక్ రామ్ గూడ పోలీసులు ఆకస్మిక దాడులు నిర్వహించారు. ఈ ప్రత్యేక ఆపరేషన్ సమయంలో మొత్తం 12 మంది ట్రాన్స్‌జెండర్లు తమ శరీరాలను బహిర్గతం చేయడం, పాటలు పాడడం, ప్రజలను ఆకర్షించేలా హావభావాలు చేయడం మరియు బహిరంగ ప్రదేశాల్లో ప్రజలకు మరియు వాహన దారులకు ఇబ్బంది కలిగించడం వలన వీరిని పట్టుకొని పోలీస్ స్టేషన్ కు తరలించామన్నారు....




# యువత ముత్తుకు దూరంగా ఉండాలి: ఎమ్మెల్యే సంజీవరెడ్డి

**తెలుగు వెలుగు ప్రతినిధి నారాయణఖేడ్ డివిజన్**

యువత గంజాయి, ముత్తు పదార్థాలకు బానిసగా కావొద్దని నారాయణఖేడ్ ఎమ్మెల్యే సంజీవరెడ్డి సూచించారు. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతి పేద కుటుంబానికి, సామాజిక వర్గానికి న్యాయం చేకూరుస్తుందన్నారు. ఆదివారం సాయంత్రం జోగిపేటలో నిర్వహించిన ప్రజా పాలన విజయోత్సవ సభలో ఆయన మాట్లాడారు. రాష్ట్ర ప్రభుత్వంలో డ్రగ్స్, గంజాయి అనే మాట లేకుండా చేయాలని లక్ష్యంతో పనిచేస్తుందన్నారు.



# కురుమ సంఘం ఆధ్వర్యంలో కనకదాస్ జయంతి

**తెలుగు వెలుగు ప్రతినిధి డివిజన్**

నారాయణఖేడ్ కురుమ సంఘం ఆధ్వర్యంలో కనకదాస్ 515వ జయంతి వేడుకలను పూలమాల వేసి ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కురుమ సంఘం అధ్యక్షులు సెంటెల్లి అంజన్న, యువత ఉపాధ్యక్షులు సిందోల్ దశరథ్ మాట్లాడుతూ.. కనకదాస్ శ్రీకృష్ణుని యొక్క గొప్ప భక్తుడు, ప్రసిద్ధ పండితుడు అని అన్నారు. కార్యక్రమంలో సిర్గాపూర్ మండల అధ్యక్షులు సంతోష్ తుకరం, సురేశ్, సుభాష్ కురుమ కులస్తులు పాల్గొన్నారు.




# కార్మికులకు కనీస వేతనాలు అమలు చేయాలి
# కార్మికుల శ్రమను దోచుకుంటున్న కింగ్స్ యాజమాన్యం

**పట్టించుకోని అధికారులు ఇబ్బందుల్లో కార్మికులుకార్మికులకు ఈఎస్ ఐ, పి ఎఫ్ సౌకర్యం కల్పించాలి**

**తెలంగాణతెలుగు వెలుగు ప్రతినిధి)**

కింగ్స్ ఫ్యామిలీ దాబాలో పనిచేస్తున్న కాంట్రాక్ట్ కార్మికులకు కనీస వేతనాలు అమలు చేయాలని ఈఎస్ఐ, పిఎఫ్ సౌకర్యం కల్పించాలని వేతనాలు అమలు చేయకుండా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్న కింగ్స్ యాజమాన్యం పైన క్రిమినల్ కేసులు నమోదు చేయాలని సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి యాదగిరి ప్రభుత్వానికి డిమాండ్ చేశారు ఈరోజు సీఐటీయూ ఆధ్వర్యంలో స్థానిక

డిప్యూటీ కమిషనర్ హాఫ్ లేబర్ గారికి వినతి పత్రం ఇవ్వడం జరిగింది

ఈ సందర్భంగా సీఐటీయూ సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి ఎం, యాదగిరి మాట్లాడుతూ కింగ్స్ రెస్టారెంట్ దాబాలో పనిచేస్తున్న కాంట్రాక్ట్ కార్మికులకు కనీస వేతనాలు, ఈ ఎస్ ఐ.పి ఎఫ్ సౌకర్యం కల్పించకుండా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్న కింగ్స్ యాజమాన్యం పైన చర్య తీసుకోవాలని అన్నారు సంగారెడ్డి పట్టణం, మండలం పరిధిలో కింగ్స్ రెస్టారెంట్ దాబాలో పనిచేస్తున్న దాదాపు 350 మంది కార్మికులు పనిచేస్తున్నారు. కార్మికులకు కనీస వేతనాలు లేక ఈఎస్ఐ, పీఎఫ్ సౌకర్యం లేక అనేక మంది కార్మికులు ఇబ్బందులు పడుతున్న కింగ్స్ యాజమాన్యం పట్టించుకోకపోవడం చాలా దారుణం అని అన్నారు కార్మికులకు వేతనాలు అడుగుతే కార్మికులపై బెదిరింపులకు దిగుతున్న కింగ్స్ యాజమాన్యం దాబాలో పనిచేస్తున్న కాంట్రాక్ట్ కార్మికులకు కనీస వేతనాలు అమలు కావడం లేదు. కార్మికులకు వేతనాలు పెంచుమని అడుగుతే కార్మికులపై బెదిరింపులకు



దిగుతున్నారు. కనీస వేతనాలు లేక ఇబ్బంది పడుతున్న కార్మికులను ఆదుకోవాల్సిన యాజమాన్యం బెదిరింపులకు దిగాల్సిన అవసరం ఏముంది, కార్మికులకు ఈఎస్ఐ, పిఎఫ్ సౌకర్యం లేక అనేక మంది కార్మికులు ఇబ్బంది పడుతున్నారు.. ఒక్కొక్క రూమ్ లో 20 నుంచి 30 మందిని రూముల్లో పెట్టి బంధిస్తున్నారు కనీస వేతనాలు అమలు చేయకుండా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్న కింగ్స్ రెస్టారెంట్ దాబా యాజమాన్యంపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలి తీసుకోవాలని ఆయన ప్రభుత్వానికి డిమాండ్ చేశారు లేకపోతే పెద్ద ఎత్తున పోరాటం నిర్వహిస్తామని ఆయన హెచ్చరించారు ఈ కార్యక్రమంలో సీఐటీయూ నాయకులు శ్రీనివాస్ గౌడ్ విట్టల్ రాజు కిరణ్ మహేష్ తదితరులు పాల్గొన్నారులి

# టీఆర్ఆర్.. హాస్పిటల్ జన ప్రాచుర్యం పొందాలి

**నగరంలో కొత్త ఆసుపత్రి ప్రారంభోత్సవంలో ఎంపీ రఘురాం రెడ్డి**

**తెలుగు వెలుగు ప్రతినిధి**

ఖమ్మం: నగరంలో నూతనంగా ఏర్పాటు చేసిన టీఆర్ఆర్ ఆర్థో, యాక్సిడె%శీ%ట్ కేర్ హాస్పిటల్ జన%శీ% విశ్వాసాన్ని చూరగొని బాగా ప్రాచుర్యం పొందాలని ఖమ్మం ఎంపీ రామ సహాయం రఘురాం రెడ్డి అన్నారు. సోమవారం ఆయన.. అత్యవసర సేవల విభాగం, ఆపరేషన్ థియేటర్లను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎంపీ మాట్లాడుతూ.. అందరికీ అందుబాటులో ఉంటూ.. మెరుగైన వైద్య సేవలు అందిస్తూ.. మంచి పేరు సంపాదించుకోవాలని ఆకాంక్షించారు. డాక్టర్ తోట లక్ష్మణ్ కుమార్ దంపతులకు, నిర్వాహకులకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్లు తోట రామారావు, గోవిందమ్మ దంపతులు, కార్పొరేటర్ శీలంశెట్టి రమ, శీలంశెట్టి వీరభద్రం, కాంగ్రెస్ నాయకులు కొప్పుల చంద్రశేఖర్, నాయకులు మిక్కిలినేని నరేందర్, పలువురు ప్రజాప్రతినిధులు.. తదితరులు పాల్గొన్నారు.



# విద్యార్థులకు అల్పాహారం పంపిణీ

**తెలుగు వెలుగు ప్రతినిధి నారాయణఖేడ్ డివిజన్**

నారాయణఖేడ్ పట్టణంలోని ప్రభుత్వ జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాలలో సోమవారం దాతల సహకారంతో విద్యార్థులకు అల్పాహారం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా స్థానిక గెజిటెడ్ హెచ్ఎం మన్మథ కిషోర్ మాట్లాడుతూ.. విద్యా భివృద్ధి కోసం ప్రభుత్వ పాఠశాలలకు దాతలు అందించే సహకారం ఎంతో దోహదపడుతుందన్నారు. ఈరోజు విద్యార్థులకు అల్పాహారాన్ని ఖేడ్ సంజీవరెడ్డి సతీమణి అనుపమరెడ్డి అందజేశారని చెప్పారు. ఇందులో టీచర్లు విద్యార్థులు ఉన్నారు.



# టీచర్ ఇన్స్పిరేషన్ పురస్కారం 2024 అందుకున్న ఉపాధ్యాయుడు రామకృష్ణ

**హైదరాబాద్ తెలంగాణ తెలుగు వెలుగు ప్రతినిధి :-**

హైదరాబాద్ బి.ఎం.బిర్లా సెన్స్ సెంటర్ లోని భాస్కరా అడిటోరియంలో శారద ఎడ్యుకేషనల్ సొసైటీ వారి ఆద్వర్యంలో రాష్ట్ర స్థాయి టీచర్స్ ఇన్స్పిరేషన్ అవార్డ్స్ 2024 పురస్కారాల ప్రదానోత్సవ కార్యక్రమం ఆదివారం శారద ఎడ్యుకేషనల్ సొసైటీ చైర్మన్ పట్నం.కమలమనోహర్ అధ్యక్షతన నిర్వహించారు ఈ కార్యక్రమంలో సంగారెడ్డి జిల్లా సదాశివపేట మండల పరిధిలోని నిజంపూరు(కె) పాటశాల ప్రధానోపాధ్యాయులు డా. పోట్రు.రామకృష్ణ రాష్ట్ర స్థాయి టీచర్ ఇన్స్పిరేషన్ పురస్కారం 2024 ను ముఖ్య అతిది శాతవాహన యూనివర్సిటీ వైస్ చైర్మన్ ఉమేష్ కుమార్,రోబోటిక్ సి.ఈ.ఒ మనీష్ జిందాల్ చేతుల మీదుగా అందుకున్నారు. పాఠశాల నిర్వహణ,వినూత్న బోధన మరియు సామాజిక సేవలకుగాను ఈ పురస్కారం రామకృష్ణ కు ప్రదానం చేసినట్లు నిర్వహకులు తెలియచేశారు. ఈ కార్యక్రమములో శాతవాహన యూనివర్సిటీ వైస్ చైర్మన్ ఉమేష్ కుమార్, వ్యాపారవేత్త మునిష్ జిందాల్,డా.సాహిత్యవల్లి,నక్క శ్రీనివాస్,పట్నం సుజాత, తోట.ప్రవీణ నాయుడు,భాగ్యలక్ష్మి మొదలగువారు పాల్గోన్నారు




# %ఫ్రూఖీ% జిల్లా అధ్యలుగా ఎన్నికైన %వీ%. సోమ శేఖర్ ప్రధాన కార్యదర్శిగా అనుముల రాంచందర్

**సంగారెడ్డి జిల్లా తెలంగాణ తెలుగు వెలుగు ప్రతినిధి**

టిపిటీఎఫ్ సంగారెడ్డి జిల్లా జనరల్ కౌన్సిల్ సమావేశం స్థానిక ఉపాధ్యాయ భవన్ లో జరిగింది. సమావేశ అనంతరం 2024-26 సంవత్సరాలకు గాను నూతన కమిటీని ఎన్నుకున్నారు. ముఖ్య అతిథిగా రాష్ట్ర అధ్యక్షులు వేసి. అదొక కుమార్, ఎన్నికల అధికారిగా రాష్ట్ర అదనపు ప్రధాన కార్యదర్శి ముత్యాల రవీందర్ లు పాల్గొన్నారు. నూతన కమిటిగా

జిల్లా అధ్యక్షులుగా

%వీ%.సోమ శేఖర్,

జిల్లా ప్రధాన కార్యదర్శిగా అనుముల రాంచందర్,

జిల్లా ఉపాధ్యక్షులుగా

బిచ్చయ్య, జనార్ధన్ రెడ్డి, నాజర్ పటేల్, మర్రి ప్రశాంతి, విజయ్ భాస్కర్, మల్లికార్జున్, గోవింద్, బాబూరావు, విఠల్

జిల్లా కార్యదర్శులుగా

అశోక్ కుమార్, చంద్ర ప్రకాష్, రాంతీర్థ్ నర్సింలు, సుమలత, బాణోత్ రవీందర్, మేకల శ్రీనివాస్, మహేశ్వర్ రావు, రాధ, శ్రీనివాస చార్యులు, జగన్నాథం,

రాష్ట్ర కౌన్సిలర్లుగా

సంజీవయ్య, సునీతా ఖన్న, రాజారెడ్డి, లక్ష్మయ్య యాదవ్, శ్రీనివాస్, భవాని, నాగేశ్వర్, జీవన్ రావు, రాంచందర్ భీంవంశి, గీతా మాలిని, భాస్కర్, కమ్రొద్దీన్, వెంకట్ రాథోడ్, సుభాష్ బాబు, భూమి శ్రీనివాస్,

ఆడిట్ కమిటీ కన్వీనర్ గా

నాగన్న, సభ్యులుగా ఆనందం, బి. రాములు,

అకడమిక్ సెల్ కన్వీనర్ గా

సాయిలు చారీ

సభ్యులుగా ఆనందం, పుండరీకం

జీవోల కమిటీ కన్వీనర్ గా ఇర్షాద్, సభ్యులుగా సామ్య నాయక్, దేవి సింగ్,

సోషల్ మీడియా కమిటీ కన్వీనర్ గా వేణుగోపాల్, సభ్యులుగా పద్మావతి, వినయ పాటిల్,

కల్చరల్ కమిటీ కన్వీనర్ గా జయపాల్, సభ్యులుగా రఘురామ్ రెడ్డి, యాదగిరీలు ఎన్నికైనారు.




# ప్రతి ఇంట్లో మరుగుదొడ్లు వినియోగించాలి. మరుగుదొడ్లు లేని వారునూతనంగా నిర్మించాలి.

### మరుగుదొడ్ల వినియోగం-మహిళల ఆత్మగౌరవానికి ప్రతీక-చంద్రశేఖర్, అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు

(సంగారెడ్డి జిల్లా తెలంగాణ తెలుగు వెలుగు ప్రతినిధి )

మరుగుదొడ్లు వినియోగించడం మహిళల ఆత్మ గౌరవం కి ప్రతీక అని సంగారెడ్డి జిల్లా అదనపు కలెక్టర్ చంద్రశేఖర్ అన్నారు. ప్రపంచ మరుగుదొడ్ల దినోత్సవం-2024 సందర్భంగా మరుగుదొడ్డి-మన ఆత్మ గౌరవం అనే అంశంపై నిర్వహించిన సదస్సుకు ఆయన ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. మన మరుగుదొడ్డి -మన ఆత్మగౌరవం అనే కార్యక్రమాన్ని అదనపు కలెక్టర్ చంద్రశేఖర్ ప్రారంభించారు. ఈనెల 19 నుండి వచ్చే నెల 10 వ తేదీ వరకు జిల్లాలోని అన్ని గ్రామాలను ఓడిఎఫ్ ప్లస్ గ్రామాలుగా మార్చడానికి అనేక చైతన్య నిర్వహించనున్నట్లు అదనపు కలెక్టర్ తెలిపారు. గ్రామాలలో పాఠశాలల్లో ఇతర విద్యా సంస్థల్లో మహిళా స్వయం సహాయక సంఘాలతో అవగాహన సదస్సులు నిర్వహించి మరుగుదొడ్ల వినియోగంపై అవగాహన కార్యక్రమాలు నిర్వహించినట్లు తెలిపారు. గ్రామాలలో మరుగుదొడ్లు లేని కుటుంబాలను గుర్తించి వారికి నూతన మరుగుదొడ్ల నిర్మాణం కోసం మంజూరు చేసి వారు మరుగుదొడ్లు నేర్పించుకునేలా చూడాలని సూచించారు. జిల్లాలోని అన్ని గ్రామాలను ఓడిఎఫ్ ప్లస్ గ్రామంలో చేసుకోవాలన్నారు. కళాజాత బృందాలతో గ్రామాలలో చైతన్య కార్యక్రమాలు నిర్వహించి ప్రజలకు ఓడిఎఫ్ పై అవగాహన కల్పించాలన్నారు. చిన్న చిన్న మరమత్తుల కారణంగా మరుగుదొడ్లు




వినియోగంలో లేకుంటే వాటికి మరమ్మతులు చేపట్టి వినియోగించుకునేలా ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు. గ్రామాలు పట్టణాలలో ప్రజా శౌచాలయాలు అవసరమైన చోట నూతనంగా నిర్మించాలన్నారు. ఆయా గ్రామాలు పట్టణాలలోని ప్రజా షోచాలయాలు,సామూహిక మరుగుదొడ్లను సుందరీకరించాలని అలా సుందరీకరించిన వాటికి జిల్లా మరియు మండల స్థాయిలో బహుమతులు అందజేస్తామని అదనపు కలెక్టర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో డిఆర్డిఓ జ్యోతి , జెడ్పి సీఈవో ,జానకిరెడ్డి , జిల్లా పంచాయతీ అధికారి సాయిబాబా , వివిధ శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.

# అన్నపురెడ్డిపల్లి శివాలయంలో కార్తీక సోమవారాన్ని పురస్కరించుకొని అన్నదానం....

అన్నపురెడ్డిపల్లి :నవంబర్ 18 (తెలుగు వెలుగు ప్రతినిధి )

అన్నపురెడ్డిపల్లి మండల కేంద్రంలో గల శ్రీ భ్రమరాంబ సమేత మల్లికార్జున స్వామి వారి దేవస్థానంలో సోమవారాన్ని పురస్కరించుకొని ఆలయంలో విశేషంగా మహన్యాస పూర్వక ఏకాదశ రుద్రాభిషేక కార్యక్రమం, అభిషేక కార్యక్రమాలు వైభవంగా ఆలయంలో నిర్వహించబడినది. కార్యక్రమంలో నాగ హారతి, అన్నదాన కార్యక్రమాలు ఆలయంలో నిర్వహించబడింది. అన్నపురెడ్డిపల్లి గ్రామస్తులు వనమా గాంధీ ఇట్టి అన్న ప్రసాద వితరణ కార్యక్రమంలో పాల్గొని స్వామివారి కృపకు పాత్రులు అయి ఉన్నారు. ఇట్టి కార్యక్రమంలో దేవాదాయ ధర్మాదాయ శాఖ ఇన్స్పెక్టర్ బేల్ సింగ్ మరియు మేనేజర్ వి రమణ మరియు గ్రామస్తులు సుదూర ప్రాంత భక్తులు పాల్గొని ఈ కార్యక్రమాన్ని నిర్వహించి ఉన్నారు





# న్యూ స్విఫ్ట్ డిజైర్ కారును లాంచ్ చేసిన పురుమల్ల.

(తెలుగు వెలుగు ప్రతినిధి కరీంనగర్ నవంబర్ 18)

కరీంనగర్ అసెంబ్లీ నియోజకవర్గం, కరీంనగర్ రూరల్ మండలం, బొమ్మకల్ గ్రామంలో గల వరుణ్ మోటార్స్ వారి ఆధ్వర్యంలో నిర్వహించన డ్జాలింగ్ - న్యూ డిజైర్ కార్ లాచ్ ఈవెంట్, కి ముఖ్య అతిథిగా హాజరై మారుతి సుజూకి స్విఫ్ట్ కారును లాంచ్ చేసిన...కరీంనగర్ అసెంబ్లీ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ పురుమల్ల శ్రీనివాస్...కార్యక్రమంలో మాజీ వార్డు మెంబర్ శ్రీ గాదె శ్రీనివాస్, బొమ్మకల్ వరుణ్ మోటార్స్ యాజమాన్యం, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



# కరీంనగర్ గంజాయి కేసులో ముద్దాయిలకు ఐదేళ్ల జైలు శిక్ష..!

### పదివేల రూపాయల జరిమానా..

తెలుగు వెలుగు కరీంనగర్ బ్యూరో నవంబర్ 18

2020 సంవత్సరం నవంబర్ నెల 10వ తేదీ స్థానిక కరీంనగర్ జ్యోతి నగర్ లో గల శివ థియేటర్ సమీపంలో జరిపిన వాహన తనిఖీలో 05 వ్యక్తులు అనుమానాస్పదంగా పట్టుబడగా,వారిని తనిఖీ చేయగా వారి వద్ద నుండి ఐదు కిలోల పొడి గంజాయిని పట్టుకున్నామని వారిపై కేసు నమోదు చేసి కోర్టులో హాజరు పరిచామని ట్రయల్స్ అనంతరం ఐదుగురు నిందితుల్లో %ూ%3 గా వున్న జాడి అజయ్ ఇటీవల చనిపోగా మిగిలిన నలుగురు నిందితులకు,సంగారెడ్డి జిల్లా వటెపల్లి మండలం గ్రామానికి చెందిన ఎర్రోళ్ల రమేష్ 25 పెద్దపల్లి జిల్లా పాలకుర్తి మండలం రామారావుపల్లి గ్రామానికి చెందిన అన్నం కృష్ణ,కరీంనగర్ జిల్లా రామడుగు మండలం వన్నారం గ్రామానికి చెందిన దుర్గం శ్రీధర్,కరీంనగర్ జిల్లా కొత్తపల్లి ,ప్రస్తుతం గాంధీ రోడ్ కి చెందిన మాడిశెట్టి రాజ్ కుమార్ లకు, గౌరవ ఫస్ట్ అడిషనల్ సెషన్స్ కోర్ట్ జడ్జ్ సోమవారం 05 సంవత్సరాల కఠిన కారాగార శిక్షతో పాటు 10 వేల రూపాయల జరిమానా విధించారని కరీంనగర్ టూ టౌన్ ఇన్స్పెక్టర్ విజయ్ కుమార్ తెలిపారు.



# గంజాయి అమ్ముతూ పట్టుబడ్డ నలుగురు నిందితులకు 05 సంవత్సరాల కఠిన కారాగార జైలు శిక్ష మరియు పది వేలు జరిమానా విధించిన

### గౌరవ ఫస్ట్ అడిషనల్ మరియు సెషన్స్ కోర్ట్ జడ్జ్

(కరీంనగర్ జిల్లా తెలంగాణ తెలుగు వెలుగు ప్రతినిధి )

2020 సంవత్సరం నవంబర్ నెల 10వ తేదీ స్థానిక కరీంనగర్ జ్యోతి నగర్ లో గల శివ థియేటర్ సమీపంలో జరిపిన వాహన తనిఖీలో 05 వ్యక్తులు అనుమానాస్పదంగా పట్టుబడగా, వారిని తనిఖీ చేయగా వారి వద్ద నుండి ఐదు కిలోల పొడి గంజాయిని పట్టుకున్నామని వారిపై కేసు నమోదు చేసి కోర్టులో హాజరు పరిచామని ట్రయల్స్ అనంతరం ఐదుగురు నిందితుల్లో %ూ%3 గా వున్న జాడి అజయ్ ఇటీవల చనిపోగా మిగిలిన నలుగురు నిందితులకు,సంగారెడ్డి జిల్లా వటెపల్లి మండలం మరియు గ్రామానికి చెందిన ఎర్రోళ్ల రమేష్ 25పెద్దపల్లి జిల్లా పాలకుర్తి మండలం రామారావుపల్లి గ్రామానికి చెందిన అన్నం కృష్ణ కరీంనగర్ జిల్లా రామడుగు మండలం వన్నారం గ్రామానికి చెందిన దుర్గం శ్రీధర్ కరీంనగర్ జిల్లా కొత్తపల్లి , ప్రస్తుతం గాంధీ రోడ్ కి చెందిన మాడిశెట్టి రాజ్ కుమార్ లకు, గౌరవ ఫస్ట్ అడిషనల్ మరియు సెషన్స్ కోర్ట్ జడ్జ్ సోమవారం నాడు 05 సంవత్సరాల కఠిన కారాగార శిక్షతో పాటు 10 వేల రూపాయల జరిమానా విధించారని కరీంనగర్ టూ టౌన్ ఇన్స్పెక్టర్ విజయ్ కుమార్ తెలిపారు.



# అన్నపురెడ్డిపల్లి లో జిల్లాస్థాయి వైజ్ఞానిక సదస్సు ఘనంగా ప్రారంభం....

అన్నపురెడ్డిపల్లి :నవంబరు 18 (తెలుగు వెలుగు ప్రతినిధి)

అన్నపురెడ్డిపల్లి సోషల్ వెల్ఫేర్ పాఠశాలలో రాజ్య స్థరీయ బాల్ వైజ్ఞానిక్ ప్రదర్శన( వైజ్ఞానిక సదస్సు ) సోమవారం స్థానిక శాసనసభ్యులు జారె ఆదినారాయణ అధ్యక్షతన ఘనంగా ప్రారంభమైనది. ఈ కార్యక్రమాన్ని ముఖ్య అతిథిగా ఖమ్మం పార్లమెంట్ సభ్యులు రామసహాయం రఘురాం రెడ్డి పాల్గొన్నారు .ఈ సందర్భంగా జిల్లా విద్యాశాఖ అధికారి వెంకటేశ్వరాచారి , జిల్లా సైన్స్ ఆఫీసర్ జగపతి రాజు , వరంగల్ నియోజకవర్గస్థాయి ఉపాధ్యాయ ఎమ్మెల్సీ నర్సిరెడ్డి , సోషల్ వెల్ఫేర్ జోనల్ అధికారిని స్వరూపారాణి మరికొందరు ప్రముఖులు జ్యోతి ప్రజ్వలన చేసి ఈ సతస్సును ప్రారంభించి భద్రాద్రి కొత్తగూడెం జిల్లా స్థాయిలో పలు పాఠశాలల నుంచి విద్యార్థినీ విద్యార్థులు ప్రదర్శించిన వివిధ రకాల ప్రాజెక్టులను పరిశీలించి అభినందించారు.









# గిరిజన సంఘాల నాయకు లను ముందస్తు అరెస్ట్

తెలంగాణ తెలుగు వెలుగు ప్రతినిధి టేక్మాల్ మండల్ నవంబర్ 18

అందోల్ నియోజకవర్గం టేక్మాల్ మండల్ కేంద్రంలో గిరిజన సంఘాల నాయకులను పోలీసులు వారిని ముందస్తు అరెస్టు చేయడం జరిగింది. తెలంగాణ రాష్ట్రం లో కొడంగల్ లగచర్ల ఫార్మా కంపెనీ కోసం గిరిజన లంబాడి బిడ్డల భూములను ఆక్రమంగా వారి దగ్గర నుండి లాక్కొని చిత్రహింసలు గురి చేస్తూ మనోభావాలను దెబ్బ తీస్తూ పోలీస్ స్టేషన్ తీసుకెళ్లి దారుణంగా కొట్టి కేసులు పెట్టి జైలుకు తరలించడం జరిగిందని వెంటనే ఆ బాధితులను విడుదల చేసి కేసులు ఎత్తివేయాలని సచివాలయం ముట్టడి సందర్భంగా బంజారా సేవాలాల్ సంఘం అధ్యక్షుడు రమేష్ నాయక్ చౌహాన్ టేక్మాల్ మండల్ నుంచి తరలి వెళ్తున్న గిరిజన సంఘాల నాయక్ లకు అడ్డగించి ముందస్తుగా అరెస్టు చేయడం జరిగింది ఎన్ని అరెస్టులు చేసినా తెలంగాణ రాష్ట్ర ఎస్సీ ఎస్టీ బీసీ వాళ్లపై జరిగిన దాడులను మద్దతు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వంపై వ్యతిరేకంగా ధర్నాలు రాస్తారోకోలు నిర్వహిస్తామని మట్టి తల్లిని నమ్ముకొని నిత్యం కష్టపడి జీవిస్తున్న అమాయక గిరిజన రైతులను ఊరుకునేది లేదు రైతుల ఆవేదనకు రాజకీయ రంగు పులిమి భూమిలో గుంజుకునే కుట్ర చేయడం బాధాకరం సంఘటన జరిగిన సమయంలో అక్రమ అరెస్ట్ అయిన అమాయక రైతులను జైలుకు వెళ్లి కలుస్తాం లంగా చర్ల ఘటనపై తప్పకుండా పూర్తిస్థాయిలో తగిన విచారణ జరిపి రైతులకు న్యాయం జరిగేలా చూస్తాం రైతులను అండగా నిలువ వలసిన ప్రభుత్వమే రైతుల చేతులను బేడీలు వేయడం దౌర్భాగ్యం దాడితో సంబంధం లేకపోయినా అక్రమంగా అరెస్టు చేసి రైతులను హింసించారని ప్రజలు ఆరోపించారు ప్రభుత్వం అంటే ప్రజాపక్షణ ఉండాలి కానీ ఇలా ప్రజల మీద దాడి చేసేలా ఉండకూడదు ఈ కార్యక్రమంలో మెదక్ జిల్లా బంజారా సేవాలాల్ సంఘం అధ్యక్షుడు రమేష్ నాయక్ చౌహాన్ విద్యార్థి సంఘ అధ్యక్షుడు చంద్రశేఖర్ మూడవ సురేష్ ప్రభుత్వానికి హెచ్చరించారు.



# ప్రతి కుటుంబ సమగ్ర సమాచారాన్ని సేకరించాలి

### జిల్లా కలెక్టర్ కుటుంబ సభ్యుల వివరాలు సమగ్ర సర్వేలో నమోదు చేసిన మున్సిపల్ కమిషనర్, ఎన్యుమరేటర్లు

### జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్

మెదక్, నవంబర్ 18:(తెలుగు వెలుగు ప్రతినిధి),

సోమవారం, మెదక్ పట్టణం మున్సిపాలిటీ పరిధిలోని ఒకటో వార్డులోని కలెక్టర్ క్యాంప్ కార్యాలయంలో జిల్లా కలెక్టర్ సమగ్ర కుటుంబ సర్వేలో కుటుంబ సభ్యుల వివరాలు నమోదు చేసుకోవడం జరిగింది సమగ్ర కుటుంబ సర్వే సంబంధించి కలెక్టర్ మాట్లాడుతూ జిల్లా వ్యాప్తంగా ప్రజల సహకారంతో సమగ్ర కుటుంబ సర్వే ప్రశాంతంగా కొనసాగుతుందని నిన్నటి వరకు 62.93% సమగ్ర కుటుంబ సర్వే నమోదయిందని 1,37, 673 కుటుంబాలకు.సమగ్ర సమాచారాన్ని సేకరించామని ఎటువంటి పొరపాట్లకు తావులేకుండా పక్కాగా ప్రతి కుటుంబం సమాచారాన్ని సేకరించిన సమాచార ఫార్మ్ లను గోప్యంగా ఉంచాలని సిబ్బందికి సూచించారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ శ్రీనివాస్ రెడ్డి, ఎన్యుమరేటర్లు తదితరులు పాల్గొన్నారు.





# గిరిజన సంఘాల నాయకుడు ఫుల్ సింగ్ నాయక్ ముందస్తు అరెస్ట్

**తెలంగాణ తెలుగు వెలుగు ప్రతినిధి పాపన్నపేట్ నవంబర్ 18**

మెదక్ జిల్లా నియోజకవర్గం పాపన్నపేట్ మండల కేంద్రంలో గిరిజన సంఘాల నాయకులను పోలీసులు వారిని ముందస్తు అరెస్టు చేయడం జరిగింది. తెలంగాణ రాష్ట్రం లో కొడంగల్ లగచర్ల ఫార్మా కంపెనీ కోసం గిరిజన లంబాడి బిడ్డల భూములను ఆక్రమంగా వారి దగ్గర నుండి లాక్కొని చిత్రహింసలు గురి చేస్తూ మనోభావాలను దెబ్బ తీస్తూ పోలీస్ స్టేషన్ తీసుకెళ్లి దారుణంగా కొట్టి కేసులు పెట్టి జైలుకు తరలించడం జరిగిందని వెంటనే ఆ బాధితులను విడుదల చేసి కేసులు ఎత్తివేయాలని సచివాలయం ముట్టడి సందర్భంగా పాపన్నపేట్ మండల నుంచి తరలి వెళ్తున్న గిరిజన సంఘాల నాయకులు బంజారా సేవాలాల్ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఫుల్ సింగ్ నాయక్ లకు అడ్డగించి ముందస్తుగా అరెస్టు చేయడం జరిగింది ఎన్ని అరెస్టులు చేసినా తెలంగాణ రాష్ట్ర ఎస్సీ ఎస్టీ బీసీ వాళ్లపై జరిగిన దాడులను మద్దతు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వంపై వ్యతిరేకంగా ధర్నాలు రాస్తారోకోలు నిర్వహిస్తామని బంజారా సంఘం నాయకుల ఆరోపించారు అంబ్రూ సక్రు జేమ్లా ధన్ సింగ్ మాజీ సర్పంచ్ విట్టల్ సంతోష్ మోహన్ ప్రభుత్వానికి హెచ్చరించారు.



# పోలీస్ లాంచనాలతో బషీరుద్దీన్ అంతక్రియలు

**తెలంగాణ తెలుగు వెలుగు జిల్లా ప్రతినిధి, నవంబర్ : 18**

కొమురంభీమ్ ఆసిఫాబాద్ జిల్లా కాగజ్ నగర్ మండలం ఇస్గం పోలీస్ స్టేషన్లో హెడ్ కానిస్టేబుల్ గా విధులు నిర్వహిస్తున్న బషిరుద్దీన్ అనారోగ్య కారణాలతో నిన్నటి రోజున మరణించడం జరిగింది. వారి మృతదేహాన్ని వారి స్వగ్రామమైనటువంటి నాగర్ కర్నూల్ జిల్లాకు పంపించడం జరిగింది. అనంతరం షోక్ శక్స్ పరేడ్ నిర్వహించి పోలీస్ లాంచనాలతో వారి మృతదేహానికి అంతక్రియలను నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా పోలీసు సంఘం అధ్యక్షులు ఎంవీఎస్ రెడ్డి పాల్గొన్నారు.



# యువత స్వయంఉపాధితో రాణించాలి

## మున్సిపల్ ఫ్లోర్ లీడర్అర్ధ. సుధాకర్ రెడ్డి

**వికారాబాద్ జిల్లా ప్రతినిధి నవంబర్ 18 తెలుగు వెలుగు :**

వికారాబాద్ మున్సిపల్ లోని అఫ్సార్ జంగ్ బాగ్ లో సోమవారం రోజు నూతనంగా ఏర్పాటు చేసిన రహీం డిజిటల్ ఫోటో స్టూడియో ప్రారంభించిన వికారాబాద్ పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు మున్సిపల్ ఫ్లోర్ లీడర్ అర్ధ సుధాకర్ రెడ్డి ఈ సందర్భంగా యువత చెడుమార్గంలోకి వెళ్లకుండా ప్రతి ఒక్కరు వివిధ రంగాల్లో తమ ప్రతిభని కనబర్చి ఉన్నత స్థాయికి ఎదగాలని గాంధీ బాటలో నడుస్తూ ప్రతి ఒక్కరు సమాజ సేవ న్యాయం, ధర్మం,అహింస సూత్రాలు పాటించి గౌరవంగా జీవించాలని తెలియజేసారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ యువనాయకుడు శ్రీనివాస్ ముదిరాజ్, రహీం,కరీం, విజయ్ కుమార్,మహేష్ సతీష్ ప్రశాంత్ సంతోష్ తదితరులు పాల్గొన్నారు.





# మహారాష్ట్ర ఛంద్రపూర్ జిల్లా రాజుర ఎన్నికల ప్రచారంలో

## మంత్రి సీతక్క తో కలిసి ఎన్నికల ప్రచారంలో మంత్రి పొన్నం ప్రభాకర్

**తెలంగాణ తెలుగు వెలుగు జిల్లా ప్రతినిధి నవంబర్ : 18**

నేను, సోదరీ మంత్రి సీతక్క చెబుతున్నాం.. రాహుల్ గాంధీ చెప్పినట్లుగా ఈ దేశంలో ఎవరు అడ్డుపడినా కుల గణన జరిగి తీరుతుంది. గడ్కరి, నరేంద్ర మోడీ ఎవరు ఆపలేరు. రేవంత్ రెడ్డి నేతృత్వంలో తెలంగాణ ప్రభుత్వం కుల గణన అంశంపై దేశానికి దిశా దశగా నిలుస్తోంది. కులగణన పై క్యాబినెట్ లో తీర్మానం చేశాం. అసెంబ్లీలో తీర్మానం చేశాం. ప్లానింగ్ శాఖ ద్వారా కుల గణన విజయవంతంగా నిర్వహిస్తున్న%శీ%. ఇప్పటికీ 50 శాతానికి పైగా సర్వే పూర్తయింది. ప్రజలే ముందుకు వచ్చి సర్వేలో తమ వివరాలు నమోదు చేయించుకుంటున్నారు. ఎన్యుమరేటెర్స్ ను ఇంటికి ఆహ్వానించి మరీ వివరాలు ఇస్తున్నారు. ప్రజలంతా సహకరిస్తుంటే కొంతమంది తప్పుడు ప్రచారం చేస్తున్నారు. మహారాష్ట్ర ఎన్నికల్లో లబ్ధి పొందేందుకు బిజెపి, బిఆర్ఎస్ వాళ్లు దుష్ప్రచారం చేస్తున్నారు. కాంగ్రెస్ పార్టీ దేశాన్ని ఐక్యం చేసే పార్టీ. దేశ ప్రజలను ఐక్యంగా ఉంచేందుకు తన త్యాగాలు చేసిన చరిత్ర కాంగ్రెస్ ది. స్వతంత్ర పోరాటంలో స్వతంత్ర భారతదేశంలో త్యాగాలు చేసింది కాంగ్రెస్ నేతలే. రాజుర నియోజకవర్గంలో కాంగ్రెస్ ఘన విజయం సాధిస్తుంది. మహారాష్ట్రలో కాంగ్రెస్ కూటమి గెలుస్తోంది. రాహుల్ గాంధీ ప్రజలకు ఇచ్చిన మాట ప్రకారం మహారాష్ట్రలోనూ కాంగ్రెస్ కూటమి కుల గణన చేపడుతోంది. జనాభా నిష్పత్తి ప్రకారం రిజర్వేషన్లు సంక్షేమ ఫలాలు అందిస్తాం. అందుకు తెలంగాణ ప్రభుత్వం సహకారం అందజేస్తుంది. బీసీ సంక్షేమ శాఖ మంత్రిగా అసెంబ్లీలో నేను ప్రతిపాదిస్తే సభ ఏకగ్రీవంగా కులదరణ తీర్మానాన్ని ఆమోదించింది. 1.17 కోట్ల కుటుంబాల వివరాలను 87 వేలఎన్యుమరేటర్లు సేకరిస్తున్నారు. ఒక్కో ఎన్ని మారేటర్ 150 ఇండ్ల వివరాలను సేకరిస్తున్నారు. కుల గణన చేపట్టే వారిని తన్ని తరిమేయాలని కేంద్ర మంత్రి నితిన్ గడ్కారి అహంకారంతో మాట్లాడుతున్నారు. ప్రజలు ఎవరిని తని తరిమేస్తారో




మహారాష్ట్ర ఎన్నికల్లో తేలిపోతుంది. తెలంగాణలో కుల గణన మొదలుపెడితే మోడీ ప్రభుత్వం వణికి పోతుంది. కుల గణన ప్రజలను చీల్చడానికి కాదు. వాటాగా సంక్షేమ ఫలాలు రిజర్వేషన్లు దక్కని వర్గాల కోసమే ఈ సర్వే. రాహుల్ గాంధీ గారి ఆలోచన మేరకు ఈ సర్వే చేస్తున్నాం. కుల గణన లతో వనికిపోయిన బిజెపి నేతలు సుప్రీంకోర్టులో పిటిషన్ కూడా దాఖలు చేశారు. ఆర్ఎస్ఎస్ వాళ్లు కులగలను వ్యతిరేకిస్తూ ఎన్నో ప్రసంగాలు చేశారు. సామాజిక న్యాయాన్ని కాంక్షించే బిజెపి నేతలు బయటకు రండి. మేమెంతో మాకు అంత నిజం చేసుకోవడానికి బిజెపి నాయకత్వాన్ని ప్రశ్నించండి. హిందూ ముస్లింల పేరుతో ప్రజలను చీల్చి బిజెపి రాజకీయాలు చేస్తుంది.

# సివిల్ ఫిర్యాదులను కోర్టు ద్వారానే పరిష్కరించుకోవాలి: జిల్లా ఎస్పీ శ్రీ డి వి శ్రీనివాసరావు ఐ పి ఎస్

**తెలంగాణ తెలుగు వెలుగు జిల్లా ప్రతినిధి, నవంబర్ : 18**

ప్రజావాణి కార్యక్రమంలో భాగంగా ఫిర్యాదు దారుల నుంచి ఫిర్యాదులు స్వీకరించిన జిల్లా ఎస్పీ సోమవారం రోజు ప్రజావాణి కార్యక్రమంలో బాగంగా వివిధ సమస్యలపై వచ్చిన ఫిర్యాదులను జిల్లా ఎస్పీ కార్యాలయంలో ఎస్పీ డి వి శ్రీనివాస రావు %ఖూ% బాధితుల నుండి మొత్తం 06 ఫిర్యాదులను స్వీకరించి వాటిని చట్టప్రకారం పరిశీలించవలసిందిగా %జ×, ా×% లకు సూచించారు. భూములకు సంబంధించి ఎలాంటి సమస్యలు ఉన్న కోర్టు ద్వారానే పరిష్కరించుకోవాలని ఫిర్యాదుదారులకు సూచించారు. భూములకు సంబంధించి గొడవలు పెట్టుకోరాదు అని అందరూ సామరస్యంగా మాట్లాడుకొని పరిష్కరించుకోవాలి అని కోరారు. అధికారులు బాధితులు తీసుకొవచ్చే ఎలాంటి ఫిర్యాదులు పెండింగ్లో ఉంచరాదని వాటిని వెంటనే పరిష్కరించాలని ఫోన్లో మాట్లాడి సంబంధిత అధికారులకు సూచించారు. అలాగే ఫిర్యాదులు పెండింగ్లో ఉంటే వాటికి సంబంధించిన సమాచారాన్ని బాధితులకు తప్పకుండా తెలపాలని సూచించారు. శాంతి భద్రతల పరిరక్షణలో భాగంగా ప్రజా సమస్యల పరిష్కారానికి పోలీస్ శాఖ నిరంతరం పని చేస్తుందని, పోలీసులు ప్రజల మన్ననలు పొందే విధంగా విధులు నిర్వర్తించి వారికి సరైన న్యాయం అందించి భరోసా, భద్రత కల్పించాలని సూచించారు. ప్రస్తుతం అధునాతన టెక్నాలజీ పెరుగుతున్నందున సైబర్ నేరాలు కూడా పెరుగుతున్నాయి కావున ప్రజలు సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలని అత్యవసర సమయంలో డయల్ 100 లేదా 1930 కి కాల్ చేసి సమాచారం ఇవ్వాలని ఎస్పీ గారు కోరారు.



# చోరీ కేసులో నిందితుడు అరెస్టు

**తెలుగు వెలుగు నవంబర్ 18 మంచిర్యాల్**

తాండూర్ పోలీస్ స్టేషన్ పరిధిలోని పెగడపల్లి గ్రామానికి చెందిన వేల్పుల సిద్ధార్థ అలియాస్ సిద్దు అనే యువకుడిని చోరీ కేసులో అరెస్టు చేయడం జరిగిందని తాండూర్ సర్కిల్ ఇన్స్పెక్టర్ కుమారస్వామి తెలిపారు .చిప్పకూర్తి తిరుపతి ఇంట్లో ఎవరు లేని సమయంలో తాళం పగలగొట్టి వారి ఇంట్లో నుండి 81 గ్రాముల బంగారాన్ని చోరీ చేయగా వారు స్థానిక పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేయడం జరిగిందన్నారు .వెంటనే తాండూర్ ఎస్సై కిరణ్ కుమార్ కేసును చేదించి నిందితుడిని పట్టుకొని అరెస్టు చేయడం జరిగిందన్నారు .ఈ కేసును చేదించడంలో ప్రతిభ కనబరిచిన ఎస్ఐ తో పాటు సిబ్బంది మనోహర్ ,శ్రీనివాస్ ,మల్లేష్ ను బెల్లంపల్లి ఏసిపి రవికుమార్ అభినందించడం జరిగిందని సిఐ వెల్లడించారు.




# అక్రమ అరెస్ట్ లు ఎన్ని చేసినా ప్రజల పక్షాననే నిలబడతాం కలబడతాం

## లగచర్ల బాధితులకు న్యాయం జరిగేవరకు బిజెపి పోరాటం

## నియోజకవర్గ బిజెపి పార్టీ కోఆర్డినేటర్ వడ్ల నందు

**వికారాబాద్ జిల్లా ప్రతినిధి నవంబర్ 18 తెలుగు వెలుగు :**

వికారాబాద్ జిల్లా పరిగి నియోజకవర్గం పూడూరు మండల్ మన్నెగూడ చెన్గోముల్ పోలీస్ స్టేషన్ వద్ద బిజెపి నాయకుల అరెస్టు.వికారాబాద్ జిల్లా లగచర్లకు వస్తున్న యస్ టీ కమిషన్ మెంబర్ హుస్సేన్ నాయక్ ని మర్యాదపూర్వకంగా కలవడానికి వెళ్లిన భారతీయ జనతా పార్టీ జిల్లా అధ్యక్షులు మాధవ రెడ్డి, వికారాబాద్ నియోజకవర్గ బిజెపి పార్టీ కోఆర్డినేటర్ వడ్ల నందు, యస్ టీ మోర్చా వికారాబాద్ జిల్లా అధ్యక్షులు గోవింద నాయక్, ధారూర్ పిఎసిఎస్ వైస్ చైర్మన్ రాజు నాయక్, పూడూరు మండల అధ్యక్షులు రాఘవేందర్, జిల్లా కార్యదర్శి వెంకట్, మరియు బిజెపి నాయకులను పోలీసులు అరెస్ట్ చేయడం జరిగింది.



# ద్విచక్ర వాహనం అదుపుతప్పి ఒకరు మృతి

**పాపన్నపేట/మెదక్, నవంబర్ 18:(తెలుగు వెలుగు ప్రతినిధి),**



ద్విచక్ర వాహనం అదుపుతప్పి కింద పడి ఒకరు మృతి చెందిన సంఘటన మండలంలో చోటు చేసుకుంది.ఏఎస్ఐ సంగన్న కథనం ప్రకారం..మండల పరిధిలోని కొత్తపల్లి గ్రామానికి చెందిన బైండ్ల జశ్వంత్ (19) కూలీ పనులు చేసుకుంటూ జీవనం సాగిస్తున్నాడు.ఆదివారం రాత్రి సమయంలో అదే గ్రామానికి చెందిన స్నేహితుడు ఉమామహేశ్వర్ తో కలసి ద్విచక్ర వాహనంపై పాపన్నపేటకు వెళ్లి తిరిగి వస్తుండగా యూసుఫ్ పేట గ్రామ శివారులో వాహనం అదుపుతప్పి కింద పడ్డారు.దీంతో ఇద్దరికీ తీవ్ర గాయాలయ్యాయి.అటుగా వెళ్లిన స్థానికులు గమనించి 108 వాహనంలో చికిత్స నిమిత్తం మెదక్ జిల్లా ఆసుపత్రికి తరలించారు.ఆసుపత్రికి చేరగానే అర్ధరాత్రి సమయంలో జశ్వంత్ మృతి చెందాడు.ఉమామహేశ్వర్ ను మెరుగైన చికిత్స కోసం గాంధీకి తరలించారు.మృతుడి తండ్రి దుర్గయ్య ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు ఏఎస్ఐ తెలిపారు.



# ఏడుపాయలలో ప్రదోషకాల పూజలు

**మెదక్, నవంబర్ 18:(తెలుగు వెలుగు ప్రతినిధి),**

ప్రసిద్ధి పుణ్యక్షేత్రమైన శ్రీ ఏడుపాయల వన దుర్గ భవాని దేవస్థానం నందు కార్తీక మాసం సోమవారాన్ని పురస్కరించుకొని ప్రదోషకాలం పూజ అనంతరం మరియు దీపారాధన మరియు ఆకాశ దీపోత్సవం మరియు గంగా హారతి కార్యక్రమం నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమంలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



# గ్రూప్ 3 పరీక్ష కేంద్రాలను క్షేత్రస్థాయిలో పరిశీలించిన

## మంచిర్యాల డీసీపీ భాస్కర్ ఐపిఎస్.

**ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా బ్యూరో తెలుగు వెలుగు నవంబర్ 18**

మంచిర్యాల జోన్ పరిధిలో మంచిర్యాల పట్టణ కేంద్రం లోని ఆర్.బి.హెచ్.వి స్కూల్, సి.వి రామన్ డిగ్రీ కళాశాల, నస్పూర్ లోని ఆక్స్ఫర్డ్ ఇంగ్లీష్ మీడియం స్కూల్ లలో ఏర్పాటు చేసిన గ్రూప్-3 పరీక్షా కేంద్రాలను క్షేత్రస్థాయిలో అధికారులతో కలిసి పర్యవేక్షించారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పరీక్ష కేంద్రాల వద్ద పటిష్టమైన బందోబస్తు ఏర్పాట్ల గురించి, పరీక్ష అనంతరం ఎగ్జామ్స్ షీట్స్ స్ట్రాంగ్ రూమ్ తరలింపు గురించి పోలీస్ అధికారులకు సిబ్బందికి తగు సూచనలు, సలహాలు చేశారు. ప్రతి పరీక్షా కేంద్రం వద్ద పటిష్టమైన బందోబస్తు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. పరీక్షా కేంద్రాల వద్ద (144 సెక్షన్) 163 బి ఎన్ ఎస్ ఎస్ అమల్లో ఉన్నందున 500 మీటర్ల లోపు ఎవరు కూడా గుమి కూడా వద్దని సూచించారు.




# శివ్వాయిల.సిద్దయ్య అంత్యక్రియలకు ఆర్థిక సహాయం అందించిన

## మెదక్ మాజీ ఎమ్మెల్యే యం. పద్మ దేవేందర్ రెడ్డి

**మెదక్, నవంబర్ 18:(తెలుగు వెలుగు ప్రతినిధి),**

హవేళి ఘనపూర్ మండలం సర్ధన గ్రామానికి చెందిన శివ్వాయిల. సిద్దయ్య ఆదివారం రాత్రి గుండెపోటుతో మృతి చెందారు. ఈ విషయం హవేళి ఘనపూర్ మండల పార్టీ అధ్యక్షులు సిహెచ్ . శ్రీనివాస్ రెడ్డి మెదక్ మాజీ ఎమ్మెల్యే దృష్టికి తీసుకువెళ్లారు. వెంటనే స్పందించిన మెదక్ బిఆర్ఎస్ జిల్లా పార్టీ అధ్యక్షురాలు మాజీ ఎమ్మెల్యే యం. పద్మదేవేందర్ రెడ్డి రూ. 5,000/- ఆర్థిక సహాయం గ్రామ నాయకుల ద్వారా వారి కుటుంబ సభ్యులకు సోమవారం అందజేశారు. సిద్దయ్య మృతి చెందడం పట్ల కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు.సిద్దయ్య కుటుంబ సభ్యులకు ఆర్థిక సహయం అందజేసిన హవేళి ఘనపూర్ మండల పరిషత్ మాజీ ఉపాధ్యక్షుడు రాధా కిషన్ యాదవ్, నాయకులు సతీష్ రావు,రంజిత్ యాదవ్ ' కృష్ణా గౌడ్, గొల్ల సిద్దిరాములు,నవీన్,రాజు, రమేష్ గౌడ్,రాకేష్ యాదవ్,యాదగిరి , శ్రీనివాస్ యాదవ్, ఆనంద్,గంపల కిషన్,డప్పు వెంకట్, లక్ష్మణ్ తదితరులు ఉన్నారు.



# బెస్ట్ అవైలబుల్ స్కీం బకాయిలను ప్రభుత్వం తక్షణమే విడుదల చేయలి

## కెవిపిఎస్,ఎస్ఎఫ్ఐ,టీజీటీ

**వికారాబాద్ జిల్లా ప్రతినిధి నవంబర్ 18 తెలుగు వెలుగు :**

సోమవారం రోజు ఎస్ఎఫ్ఐ కెవిపిఎస్ గిరిజన సంఘం ఆధ్వర్యంలో బెస్ట్ అవైలబుల్ పాఠశాలల పెండింగ్ బకాయిలను విడుదల చేయాలని వికారాబాద్ జిల్లా ఏ ఓ కి భారత విద్యార్థి ఫెడరేషన్( ఎస్ఎఫ్ఐ ) జిల్లా అధ్యక్ష,కార్యదర్శులు అక్బర్, సతీష్,కుల వివక్ష వ్యతిరేక పోరాట సంఘం(కేవీపీస్) జిల్లా ప్రధాన కార్యదర్శి ఉప్పలి మల్కయ్య,తెలంగాణ గిరిజన సంఘం.(టీజీస్ ) జిల్లా అధ్యక్షులు శ్రీనివాస్ ప్రతినిధి బృందంవినతిపత్రం ఇవ్వడం జరిగింది.ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో కార్పొరేట్, ప్రైవేటు పాఠశాలలో సోషల్ వెల్ఫేర్, గిరిజన సంక్షేమ శాఖల సహకారంతో బెస్ట్ అవైలబుల్ స్కీం కింద దళిత పిల్లలు 19వేల మంది గిరిజన పిల్లలు 6 వేలమంది మొత్తం.25 వేలమంది చదువుకుంటున్నారు. ప్రతి ఏటా ఫీజులు చెల్లించాల్సిన రాష్ట్ర ప్రభుత్వం గత రెండు సంవత్సరాలుగా 175 కోట్లు చెల్లించకుండా దళిత గిరిజన విద్యార్థుల చదువులకు కోత పడే అవకాశం ఉంది. గత టిఆర్ఎస్ ప్రభుత్వం 8 నెలలు చెల్లించలేదు. ప్రస్తుతం కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి ఏడాది అవుతున్నా ఈ బిల్లులు చెల్లించకపోవడంతో పేద విద్యార్థుల తమ చదువులు నష్టపోతున్నారు. ప్రభుత్వం ఫీజులు చెల్లించకపోవడంతో ప్రైవేటు పాఠశాలల యాజమాన్యాలు పిల్లలకు వసతి,భోజనాలు కూడా పెట్టలేకపోతున్నామని తమ గోడును వెల్లుబోసుకుంటున్నారు.ఈ స్కీం క్రింద చదువుతున్న విద్యార్థుల ఫీజులను తల్లిదండ్రులు చెల్లించాలని ఒత్తిడి చేస్తున్నారని తెలిపారు.రాష్ట్ర ప్రభుత్వం తక్షణం స్పందించి బెస్ట్ అవైలబుల్ స్కీం కింద ప్రభుత్వం నుండి బకాయి పడ్డ 175 కోట్ల రూపాయలను తక్షణమే చెల్లించాలని కోరారు.లేని పక్షం లో కెవిపిఎస్ , ఎస్ ఎఫ్ ఐ , టీజీటీ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళన చేస్తాం అని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.





# జర్నలిస్టు కుటుంబానికి ఎల్లప్పుడూ టీయూడబ్ల్యూజే సంఘం అండగా ఉంటుంది

## టీయూడబ్ల్యూజే (ఐజేయు) జిల్లా అధ్యక్షుడు అబ్దుల్ రహమాన్..

**తెలుగు వెలుగు నవంబర్ 18 కొమరం భీమ్ ఆసిఫాబాద్ జిల్లా**

జర్నలిస్ట్ సురేష్ కుటుంబానికి అండగా ఉంటామని తెలంగాణ రాష్ట్ర వర్కింగ్ జర్నలిస్టు సంఘం (టీయూడబ్ల్యూజే ) జిల్లా అధ్యక్షుడు అబ్దుల్ రహమాన్ అన్నారు. ఇటీవల మృతి చెందిన జర్నలిస్టు వడ్లూరి సురేష్ కుటుంబానికి సోమవారం పట్టణంలోని వైయస్సార్ కాలనీలో ఆయన నివాసంలో రెండు నెలల సరిపడే నిత్యవసర సరుకులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ మీడియా అకాడమీ చైర్మన్ శ్రీనివాస్ రెడ్డి , టీయూడబ్ల్యూజే రాష్ట్ర అధ్యక్షుడు విరాహత్ అలీ, ఐజేయు నాయకులు నగునూరి శేఖర్ సహకారంతో మీడియా అకాడమీ ద్వారా అన్ని రకాల వచ్చే బెనిఫిట్స్ ఆయన కుటుంబ సభ్యులకు అందే విధంగా చూస్తామన్నారు. ఎల్లప్పుడూ టీయూడబ్ల్యూజే సంఘం అండగా ఉంటుందని భరోసానిచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా అక్రిడేషన్ కమిటీ మెంబర్ ప్రకాష్ గౌడ్, టీయూడబ్ల్యూజే జిల్లా కోశాధికారి అడపా సతీష్ , సంఘ సభ్యులు హరికృష్ణ , తారు, మేకల శ్రీనివాస్ , సురేష్ చారి , వారణాసి శ్రీనివాస్ , రాధాకృష్ణ చారి, ఎమ్మార్పీఎస్ నాయకుడు వడ్లూరి కృష్ణ తదితరులు పాల్గొన్నారు.



# సాధారణ బదిలీల్లో భాగంగా పరిగి డీస్పీ బదిలీ

## జిల్లా ఎస్పీ కె. నారాయణ రెడ్డి

**వికారాబాద్ జిల్లా ప్రతినిధి నవంబర్ 18 తెలుగు వెలుగు :**

పరిగి డిఎస్పీ కరుణసాగర్ రెడ్డిని సాధారణ బదిలీలలో భాగంగా డీజీపీ ఆఫీస్ కి అటాచ్ చేస్తూ డీజీపీ డా.జితేందర్ ఉత్తర్వులు జారీ చేయడం జరిగింది అని జిల్లా ఎస్పీ తెలియజేయడం జరిగింది.పరిగి డీఎస్పీగా శ్రీనివాస్ బదిలీపైన రావడం జరిగింది.



# 110 మంది ఉద్యోగుల్లో 99 మందిపై వేటు

**న్యూఢిల్లీ, నవంబర్ 18తెలుగు వెలుగు :**

అమెరికాకు చెందిన ఓ మ్యూజిక్ కంపెనీ సీఈవో కీలక నిర్ణయం తీసుకున్నారు. మీటింగ్‌కు హాజరు కాలేదన్న కారణంతో పెద్ద సంఖ్యలో ఉద్యోగులను తొలగించారు. మొత్తం 110 మంది ఉద్యోగుల్లో 99 మందిపై వేటు వేశారు. సంస్థలో పనిచేస్తున్న ఓ ఇంటర్న్ ఉద్యోగి పెట్టిన రెడ్డిట్ పోస్ట్‌తో ఈ వ్యవహారం వెలుగులోకి వచ్చింది. ఇటీవలే సంస్థలో పనిచేస్తున్న ఉద్యోగులందరికీ సీఈవో మార్నింగ్ మీటింగ్ నిర్వహించారు. ఈ సమావేశానికి అందరూ హాజరు కావాలని ఆదేశించారు. అయితే, మొత్తం 110 మందిలో ఈ మీటింగ్‌కు కేవలం 11 మంది మాత్రమే హాజరయ్యారు. మిగతా 99 మంది సమావేశానికి గైర్హాజరయ్యారు. దీంతో తీవ్ర ఆగ్రహానికి గురైన సదరు సీఈవో.. ఉద్యోగులపై వేటు వేశారు. సమావేశానికి హాజరుకాని 99 మందిని ఉద్యోగం నుంచి తొలగిస్తున్నట్లు ప్రకటించారు. ఒప్పందం ప్రకారం చేయాల్సిన పనులు పూర్తిచేయడంలో, సమావేశాలకు హాజరుకావడంలో విఫలమైనట్లు పేర్కొన్నారు. ఈ కారణంచేత ఉద్యోగులతో ఉన్న ఒప్పందాలను కూడా రద్దు చేస్తున్నట్లు ప్రకటించారు. కంపెనీకి సంబంధించిన వస్తువులు ఏమైనా ఉంటే వాటిని వెంటనే తిరిగి ఇచ్చేయాలని ఆదేశించారు. సమావేశానికి హాజరైన ఉద్యోగులు మాత్రమే సంస్థలో ఉంటారని స్పష్టం చేశారు. ప్రస్తుతం సీఈవో వ్యవహారం తీవ్ర చర్చనీయాంశంగా మారింది. దీనిపై నెటిజన్లు తీవ్ర స్థాయిలో స్పందిస్తున్నారు.

# జూనియర్ విద్యార్థిని ర్యాగింగ్ చేసిన సీనియర్లు

## మూడుగంటలపాటు నిలబెట్టిన వైనం..

**గాంధీనగర్, నవంబర్ 18తెలుగు వెలుగు :**

గుజరాత్ రాష్ట్రంలో దారుణ ఘటన చోటు చేసుకుంది. సీనియర్ల ర్యాగింగ్‌కు ఓ వైద్య విద్యార్థి బలయ్యాడు. పటాన్‌లోని ధర్‌పూర్‌లో గల జీఎమ్ఈఆర్ఎస్ మెడికల్ వైద్య కళాశాలలో ఈ ఘటన చోటు చేసుకుంది. అధికారులు తెలిపిన వివరాల ప్రకారం.. అనిల్ మథానియా అనే విద్యార్థి జీఎమ్ఈఆర్ఎస్ మెడికల్ వైద్య కళాశాలలో ఎంబీబీఎస్ మొదటి సంవత్సరం చదువుతున్నాడు. అయితే, శనివారం రాత్రి ఫస్ట్ ఇయర్ విద్యార్థులతో సీరియర్లు సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ర్యాగింగ్‌కు పాల్పడ్డారు. ర్యాగింగ్‌లో భాగంగా అనిల్‌ను సీనియర్లు దాదాపు మూడు గంటల పాటు నిలబెట్టారు. దీంతో అనిల్ ఒక్కసారిగా అపస్మారకస్థితిలోకి చేరుకుని కుప్పకూలిపోయాడు. తోటి విద్యార్థులు వెంటనే అతిన్ని ఆసుపత్రికి తరలించినా ఫలితం లేదు. చికిత్స పొందుతూ అనిల్ ప్రాణాలు కోల్పోయాడు. ఘటన అనంతరం సీనియర్ విద్యార్థుల ర్యాగింగ్ వల్లే అనిల్ మరణించాడంటూ అతడి కుటుంబ సభ్యులు ఆరోపించారు. భవిష్యత్తులో ఇలాంటి ఘటనలు జరగకుండా కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నారు. మరోవైపు ర్యాగింగ్‌కు పాల్పడిన సీనియర్ విద్యార్థులపై మేనేజ్‌మెంట్ కఠిన చర్యలకు ఉపక్రమించింది. సదరు విద్యార్థులను హాస్టల్, కళాశాల నుంచి సస్పెండ్ చేసినట్లు మెడికల్ వైద్య కళాశాల అధికారులు తెలిపారు. తదుపరి ఉత్తర్వులు వచ్చే వరకూ ర్యాగింగ్‌కు పాల్పడిన విద్యార్థులపై ఈ చర్యలు అమల్లో ఉంటాయని వెల్లడించారు. ఈ ఘటనపై పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.



# ప్రతి కుటుంబం మరుగుదొడ్లు కలిగి ఉండాలి:

## జిల్లా కలెక్టర్ వెంకటేష్ దోత్రే

**తెలంగాణ తెలుగు వెలుగు జిల్లా ప్రతినిధి, నవంబర్ : 18**

జిల్లాలోని ప్రతి కుటుంబం వ్యక్తిగత మరుగుదొడ్లు కలిగి ఉండాలని జిల్లా కలెక్టర్ వెంకటేష్ ధోత్రే అన్నారు. సోమవారం జిల్లా కేంద్రంలోని సమీకృత జిల్లా కలెక్టరేట్ భవన సమావేశం మందిరంలో కాగజ్ నగర్ సబ్ కలెక్టర్ శ్రద్ధ శుక్లా, జిల్లా అధికారులతో కలిసి ప్రపంచ టాయిలెట్ డే గోడ ప్రతులను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలోని ప్రతి కుటుంబం వ్యక్తిగత మరుగుదొడ్డిని నిర్మించుకోవాలని, బహిరంగ మల, మూత్ర విసర్జన రహిత జిల్లాగా తీర్చిదిద్దాలని తెలిపారు. ప్రజా ఆరోగ్యం దృష్ట్యా ప్రతి కుటుంబం మరుగుదొడ్డిని కలిగి ఉండాలని, స్వచ్ఛ భారత్ మిషన్ గ్రామీణ్ లో భాగంగా గ్రామాలను పరిశుభ్రంగా ఉండేలా అందరం భాగస్వామ్యం అవుదామని, ప్రతి ఒక్కరూ బాధ్యతగా తమ ఇంటిని, పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవడం అలవర్చుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధికారులు, ఎస్. బి. ఎం. జిల్లా సమన్వయకర్త నజర్ అహ్మద్, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.




# రాష్ట్రవ్యాప్తంగా అక్రమంగా గిరిజన నాయకులు కార్యకర్తలను అరెస్టులను తీవ్రంగా ఖండిస్తున్నాం

## అరెస్ట్ చేసిన సేవాలాల్ సేన నాయకులను, కార్యకర్తలను

## వెంటనే బేశరథగా విడుదల చేయాలి

## సేవాలాల్ సేన రాష్ట్ర ఉపాధ్యక్షులు పాత్లావత్ రవి నాయక్

**వికారాబాద్ జిల్లా ప్రతినిధి నవంబర్ 18 తెలుగు వెలుగు :**

రాష్ట్రవ్యాప్తంగా లగాచర్లకు గిరిజన రైతులకు అండగా నిలబడి పోరాటం చేస్తున్న సేవాలాల్ సేన రాష్ట్ర నాయకులు,కార్యకర్తలను మరియు అన్ని గిరిజన సంఘాల నాయకులను రాష్ట్రవ్యాప్తంగా రాత్రి నుండి అక్రమంగా అరెస్టు చేస్తున్నారు ఈ అక్రమ అరెస్టులను సేవాలాల్ సేన రాష్ట్ర కమిటీ తీవ్రంగా ఖండిస్తున్నది అరెస్టు చేసిన నాయకులను వెంటనే బేషరతుగా విడుదల చేయాలి లేని పక్షంలో ఇంకా భారీ ఆందోళన కార్యక్రమం చేపడతామని కాంగ్రెస్ ప్రభుత్వాన్ని తీవ్రంగా ఎదుర్కొంటామని మా లంబాడీల భూమి జోలికి వస్తే ఎవరినైనా వదిలిపెట్టేది లేదని లగచర్ల బాధితులకు అండగా ఉంటామని లగచర్ల బాధితులు రైతులు వారి అక్రమ అరెస్టులకు నిరసనగా రాష్ట్రవ్యాప్తంగా సేవాలాల్ సేన చేస్తున్న ఉద్యమాన్ని అణిచివేయాలని కుట్రతో రేవంత్ రెడ్డి సర్కారు చేస్తున్న కుట్ర ఈ అక్రమ అరెస్టులు అందుకోసమే వెంటనే బేషరతుగా అరెస్టు చేసిన నాయకులను విడుదల చేయాలి.



# మహారాష్ట్రలో ప్రియాంకాగాంధీ రోడ్‌షో

**ముంబై,నవంబర్ 18తెలుగు వెలుగు :**

మహారాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో కాంగ్రెస్ నాయకురాలు ప్రియాంక గాంధీ వాద్రా ఆర్ఎస్ఎస్ కంచుకోట అయిన నాగపూర్‌లో ఆదివారం రోడ్‌షో నిర్వహించారు. ఈ సందర్భంగా ఒక భవనంపై ఉన్న బీజేపీ మద్దతుదారులు ఆ పార్టీ జెండాలను ఊపి నినాదాలు చేశారు. ఇది చూసి కాంగ్రెస్ మద్దతుదారులు కూడా తమ పార్టీ నినాదాలు చేశారు. కాగా, ప్రియాంక గాంధీ చిరునవ్వుతో దీనిపై స్పందించారు. బుధవారం జరుగనున్న పోలింగ్‌కు ఆల్ ది బెస్ట్ చెప్పారు. మైక్ తీసుకొని వారినుద్దేశించి ఆమె మాట్లాడారు. 'బీజేపీ మిత్రులారా, మీకు ఎన్నికల శుభాకాంక్షలు. కానీ మహా వికాస్ అఘాడీ గెలుస్తుంది' అని అన్నారు. దీంతో కాంగ్రెస్ కార్యకర్తల నుంచి పెద్ద ఎత్తున హర్షాతిరేకాలు వ్యక్తమయ్యాయి. మరోవైపు ప్రియాంక గాంధీ రోడ్‌షో తర్వాత నాగ్‌పూర్ సెంట్రల్ కాంగ్రెస్ అభ్యర్థి బంటీ షెల్కే, ఆ బీజేపీ మద్దతుదారుల మధ్య వాగ్వాదం జరిగింది. అయితే ఈ విషయం బయటకు రానివ్వలేదని సమాచారం. కాగా, బీజేపీ సైద్ధాంతిక మాతృసంస్థ అయిన ఆర్ఎస్ఎస్ ప్రధాన కార్యాలయం నాగపూర్‌లో ఉంది. దీంతో ఈ నగరాన్ని బీజేపీ కంచు కోటగా పరిగణిస్తారు. కేంద్ర మంత్రి నితిన్ గడ్కరీ 2014 నుంచి వరుసగా నాగపూర్ లోక్‌సభ స్థానం నుంచి విజయం సాధించారు. అలాగే ఆరు అసెంబ్లీ నియోజకవర్గాల్లో నాలుగు స్థానాలు ప్రస్తుతం బీజేపీ చేతిలో ఉన్నాయి.



# హామీల అమలులో రేవంత్‌రెడ్డి డకౌట్

## మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్‌రావు

**హైదరాబాద్, నవంబర్ 18తెలుగు వెలుగు :**

కాంగ్రెస్ పార్టీ ప్రకటించిన ఆరు గ్యారెంటీలను అమలు చేయడంలో రేవంత్ రెడ్డి డకౌట్ అయ్యారని మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్‌రావు విమర్శించారు. పేదోళ్ల ఇండ్లు కూలగొట్టడమే రేవంత్ హిట్ వికెట్ అని పేర్కొన్నారు. తుర్కయాంజల్ జేబీ గ్రౌండ్స్‌లో నిర్వహించిన తెలంగాణ ఛాంపియన్ ట్రోఫీ క్రికెట్ టోర్నమెంట్‌లో హరీశ్‌రావు ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. గెలిచిన టీం కాదు, ఓడిపోయిన టీం కూడా బాగా ఆడారు. గెలుపోటములు చాలా సహజం. భవిష్యత్తులో గెలుపు కోసం పోరాటం చేయాలి. ఆరు గ్యారెంటీలు బంద్ పెట్టి మూసీ దుకాణం మొదలు పెట్టిండు రేవంత్ రెడ్డి. 31 ఎస్టీపీలు, రూ. 3800 కోట్లతో మూసీ అభివృద్ధిని కేసీఆర్ ప్రారంభించాడు. కాళేశ్వరం ద్వారా గోదావరి నీళ్లను రూ. 1100 కోట్లతో మూసీలో పోయాలని ప్లాన్ చేశారు. మూసీ శుద్ధి చేయాలంటే గోదావరి నీళ్లు తేవాలి. అంతేగాని గరీబోళ్ల ఇల్లు కూలగొట్టడం కాదు. మూసీ పేరుతో రియల్ ఎస్టేట్ వ్యాపారం చేస్తా అంటే బీఆర్ఎస్ ఊరుకోదు అని హరీశ్‌రావు హెచ్చరించారు. ఆరు గ్యారెంటీలు అన్నడు మోసం చేసిండు. పింఛన్లు, విద్య భరోసా కార్డు, ఉద్యోగాలు ఏవీ లేవు. ఇప్పటి వరకు ఒక్క విద్యార్థికి కూడా స్కాలర్‌షిప్స్ డబ్బులు ఇవ్వలేదు. డిగ్రీ పాస్ అయిన విద్యార్థులకు యాజమాన్యాలు సర్టిఫికెట్లు ఇవ్వడం లేదు. పదేళ్ల కేసీఆర్ పాలనలో ప్రతి సంవత్సరం రూ. 20 వేల కోట్ల ఫీజు రీయింబర్స్‌మెంట్ ఇచ్చారు. ఏడాది అవుతున్నది ఒక్క రూపాయి కూడా ఇవ్వలేదు రేవంత్ అని హరీశ్‌రావు ధ్వజమెత్తారు.



# ఆమ్‌ఆద్మీ పార్టీకి షాక్

**న్యూఢిల్లీ, నవంబర్ 18తెలుగు వెలుగు :**

అసెంబ్లీ ఎన్నికలకు ముందు ఢిల్లీలో అధికార ఆమ్ ఆద్మీ పార్టీకి గట్టి షాక్ తగిలింది. ఆ పార్టీ కీలక నేతగా వ్యవహరించిన కైలాశ్ గెహ్లాట్ నిన్న ఆప్‌కు రాజీనామా చేసిన విషయం తెలిసిందే. తాజాగా ఆయన బీజేపీలో చేరారు. ఢిల్లీలోని ఆప్ ప్రభుత్వంలో కైలాశ్ గెహ్లాట్ రవాణా శాఖ మంత్రిగా పనిచేసిన విషయం తెలిసిందే. అయితే, ఆదివారం ఆయన పార్టీకి రాజీనామా చేశారు. ఆయన రాజీనామాను ముఖ్యమంత్రి ఆతిశీ ఆమోదించారని పార్టీ వర్గాలు తెలిపాయి. ఇక రాజీనామా అనంతరం ఆయన బీజేపీలో చేరుతారంటూ వార్తలు వచ్చాయి. ఆ వార్తలను నిజం చేస్తూ ఇవాళ కమలం పార్టీలో చేరారు. కేంద్ర మంత్రి మనోహర్ లాల్ ఖట్టర్, ఢిల్లీ చీఫ్ వీరేంద్ర సచ్‌దేవ్ సమక్షంలో బీజేపీ కండువా కప్పుకున్నారు. కాగా, రాజీనామా సందర్భంగా ఆప్ ప్రభుత్వంపై కైలాశ్ గెహ్లాట్ తీవ్ర ఆరోపణలు చేసిన విషయం తెలిసిందే. ఢిల్లీ ప్రభుత్వం అసంపూర్తి హామీలు ఇస్తోందన్నారు. ప్రజల హక్కుల కోసం పోరాటం చేయాల్సిన పార్టీ సొంత రాజకీయ అజెండా కోసం పాకులాడుతున్నదని ఆరోపించారు. తాజా పరిణామంతో వచ్చే ఏడాది ఫిబ్రవరిలో జరిగే అసెంబ్లీ ఎన్నికలకు ముందు ఆప్‌కు గట్టి ఎదురుదెబ్బ తగిలినట్లైంది.




# 2025-26 నాటికి వందే భారత్ స్లీపర్ రైళ్లు

**న్యూఢిల్లీ, నవంబర్ 18తెలుగు వెలుగు :**

భారతీయ రైల్వేశాఖ ఎప్పటికప్పుడు ప్రయాణికులకు మెరుగైన సేవలు అందించేందుకు కృషి చేస్తున్నది. ఇందులో భాగంగా వందే భారత్ రైళ్లను ప్రవేశపెట్టింది. ఈ సెమీ హైస్పీడ్ రైళు దేశవ్యాప్తంగా వివిధ నగరాల మధ్య దూసుకెళ్లనున్నాయి. ఈ రైళ్లకు ప్రయాణికుల నుంచి మంచి ఆదరణ లభిస్తున్నది. ఈ క్రమంలోనే కొత్తగా వందే భారత్ స్లీపర్ రైళ్లను ప్రవేశపెట్టబోతున్నది. సుదీర్ఘ నిరీక్షణ అనంతరం.. 2025-26 మధ్య నాటికి భారత్‌లో వందే భారత్ స్లీపర్ రైళ్లను ప్రారంభించేందుకు సన్నాహాలు మొదలుపెట్టింది. ప్రపంచస్థాయి సౌకర్యాలు, అత్యాధునిక డిజైన్‌తో తీర్చిదిద్దిన ఈ రైళ్లు సుదూర ప్రాంతాలకు రాకపోకలు సాగించే ప్రయాణికుల కోసం రైల్వేశాఖ అందుబాటులోకి తీసుకురాబోతున్నది. ఓ నివేదిక ప్రకారం.. భారతీయ రైల్వే.. 2025-26 నాటికి పది వందే భారత్ స్లీపర్ రైళ్లను ప్రవేశపెట్టాలని యోచిస్తున్నది. భారతదేశపు తొలి వందే భారత్ స్లీపర్ రైలు ట్రయల్ రన్ తర్వాత 2025లో ప్రారంభించే అవకాశం ఉన్నది. చెన్నైకి చెందిన ఇంటిగ్రల్ కోచ్ ఫ్యాక్టరీ జనరల్ మేనేజర్ సుబ్బారావు ఈ విషయాన్ని ధ్రువీకరించారు. నవంబర్ 15 నుంచి రెండునెలల పాటు రైళ్ల ఆసిలేషన్ ట్రయల్స్‌తో పాటు ఇతర పరీక్షలు నిర్వహిస్తామని.. ఆ తర్వాత కమర్షియల్ సర్వీస్‌లోకి తీసుకువస్తామని తెలిపారు.



# కర్నాటకలో బిజెపి రాజకీయ బేరాల కలకలం

మొదటి పేజీ తరువాయి

తగిన సమయంలో త్వరలోనే మీడియా ఎదుట వాటిని విడుదల చేస్తాం అని ఎమ్మెల్యే రవికుమార్ విలేకర్ల వద్ద అన్నారు. కిట్టూర్ ఎమ్మెల్యే బాబాసాహెబ్ డి. పాటిల్, చిక్కమగళూరు ఎమ్మెల్యే హెచ్‌డీ తమ్మయ్యలను భాజపా సంప్రదించిందని, భాజపా ప్రలోభపెట్టే ప్రయత్నాలను నిరూపించే 'డాక్యుమెంట్లు, ఆధారాలు ' తన వద్ద ఉన్నాయన్నారు. అయితే, భాజపా గానీ, ఇంకెవరు గానీ తమను సంప్రదించలేదని, డబ్బు ఆఫర్ చేయలేదని పాటిల్, తమ్మయ్య ఇద్దరూ స్పష్టం చేయడం గమనార్హం. మరోవైపు, ఇదే అంశంపై భాజపా దీటుగా స్పందించింది. దమ్ముంటే ఆధారాలు బయటపెట్టి విచారణ జరిపించాలని సవాల్ విసిరింది. భాజపాపై ఆరోపణలు వెల్లువెత్తుతుండటంతో ఆ పార్టీ నేతలు జైలుకు వెళ్లాల్సి వస్తుందని.. అందుకే ఎలాగైనా ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయాలని భావిస్తున్నారన్నారు. ఇందుకోసం కాంగ్రెస్ ప్రభుత్వాన్ని పడగొట్టాలని చూస్తున్నారని, దీనికి జేడీఎస్ సైతం తోడైందని ఆరోపించారు. దాదాపు 50 మంది ఎమ్మెల్యేలను ప్రలోభపెట్టి ప్రభుత్వాన్ని పడగొట్టాలని భాజపా యోచిస్తోందని, వారంతా గట్టి కాంగ్రెస్ వాదులు గనక పార్టీ మారరన్నారు. 30మందికి మంత్రి పదవులు ఇస్తామని చెప్పారన్నారు. ఎన్నిరకాలుగా ప్రలోభ పెట్టినా తగ్గకపోవడంతో తొలుత రూ. 50 కోట్లు ఇస్తామని.. ఇప్పుడేమో రూ.100 కోట్లకు పెంచారన్నారు. ఎలాగైనా ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయాలనుకొంటున్నారని రవి ఆరోపించారు. ఏ ఎయిర్ పోర్టులో, హోటల్‌లో, గెస్ట్ హౌస్‌లో ఎవరు ఎవరితో మాట్లాడారో.. దానికి సంబంధించిన పత్రాలను త్వరలోనే విడుదల చేస్తామని తెలిపారు. సీఎంను కలిసి చర్యలు తీసుకోవాలని కోరతానన్నారు. ఈ వ్యవహారంపై కర్ణాటక హోంమంత్రి జి.పరమేశ్వర స్పందించారు. ఇప్పుడు రూ.కోట్లకు విలువలేదని, అందువల్ల ఎంత మొత్తానికైనా కోట్ చేయొచ్చని ప్రతి ఒక్కరికీ తెలుసన్నారు. అయితే, అలాంటి ప్రయత్నాలు మాత్రం జరుగుతున్నాయనేది నిజమన్నారు. ఇందులో భాజపా ప్రసిద్ధిగాంచిందని ఎద్దేవా చేశారు. ఆపరేషన్ కమల చేపట్టడంలో నిపుణత కలిగిన ఆ పార్టీ మహారాష్ట్ర, గోవా, మధ్యప్రదేశ్‌లో ఇలాగే చేసిందని ఆరోపించారు. ఇప్పుడు అలాంటి చర్య కర్ణాటకలో చేస్తున్నారన్నారు. కచ్చితమైన మొత్తాన్ని చెప్పలేకపోయినప్పటికీ.. రూ.50 కోట్లు ఆఫర్ చేస్తున్నట్లు అంచనా ఉందని.. ఇలా జరుగుతున్నట్లు సీఎం స్వయంగా చెప్పారన్నారు. అయితే, ఈ ఆరోపణలపై దర్యాప్తునకు ప్రభుత్వం సిట్‌తో దర్యాప్తు జరిపిస్తుందా? అని విలేకర్లు అడిగిన ప్రశ్నకు హోంమంత్రి స్పందిస్తూ.. 'అవసరమైతే చేస్తాం....అలాంటి పరిస్థితి వస్తే అదే చేస్తాం అన్నారు. కాంగ్రెస్ నేతల ఆరోపణలపై భాజపా సీనియర్ నేత, కేంద్రమంత్రి ప్రహ్లాద్ జోషీ దీటుగా స్పందించారు. తమ వద్ద ఉన్నాయని చెబుతోన్న ఆడియో, వీడియో ఆధారాలను వెంటనే బయటపెట్టి విచారణ జరిపించాలని సవాల్ విసిరారు. సీఎం సిద్ధరామయ్య ముడా కేసులో పట్టుబడటం వంటి అంశాలనుంచి ప్రజల దృష్టి మళ్లించేందుకే కాంగ్రెస్ ఇలాంటి చర్యలకు పాల్పడుతోందని మండిపడ్డారు. రూ.కోట్ల డబ్బు ఎవరు ఇచ్చారో డాక్యుమెంట్లు విడుదల చేస్తే కేంద్ర ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందన్నారు.

# హెజ్‌బొల్లా మీడియా చీఫ్ హతం!!

మొదటి పేజీ తరువాయి

ఈ విషయాన్ని టైమ్స్ ఆఫ్ ఇజ్రాయెల్ వార్తా సంస్థ తెలిపింది. ఆ తర్వాత హెజ్‌బొల్లా కూడా ధృవీకరించింది. అయితే, సెంట్రల్ బీరుట్‌లోని సిరియన్ బాత్ పార్టీ ప్రధాన కార్యాలయంపై దాడిలో అఫీఫ్ మరణించినట్లు వెల్లడించింది.కాగా, సెంట్రల్ బీరుట్‌పై టెల్‌అవీవ్ సేనలు ఇటీవల కాలంలో దాడి చేయడం ఇదే తొలిసారి. అయితే, ఇప్పటికే హెజ్?బొల్లా చీఫ్ హసన్ నస్రల్లాను హతమార్చడం లాంటి పరిణామాల నేపథ్యంలో ఆ సంస్థ మీడియా వ్యవహార బాధ్యతలు నిర్వహిస్తున్న మహమ్మద్ అఫీఫ్ బాహ్య ప్రపంచంలో ఎక్కువగా సంచరిస్తున్నాడు. అది గమనించిన ఇజ్రాయెల్ అతడ్ని హతమర్చేసింది. ఇక, హెజ్?బొల్లా మిలిటెంట్లకు బలమైన స్థావరంగా ఉన్న బీరుట్ దక్షిణ శివారు ప్రాంతాలపైనా ఇజ్రాయెల్ డిఫెన్స్ ఫోర్స్ యుద్ధ విమానాలతో విరుచుకుపడింది. లెబనాన్ అధికారులు అమెరికా మధ్యవర్తిత్వంతో కాల్పుల విరమణ ప్రతిపాదనను పరిశీలిస్తున్న సమయంలో ఈ దాడులు జరిగాయి. మరో వైపు గాజాలో ఇజ్రాయెల్ జరిపిన దాడుల్లో 12 మంది మరణించినట్లు పాలస్తీనా వైద్యాధికారులు పేర్కొన్నారు.

# ఆక్రమణలను కూల్చిన హైడ్రా

**హైదరాబాద్, నవంబర్ 18తెలుగు వెలుగు:**

రాష్ట్రంలో హైడ్రా కూల్చివేతలు మళ్లీ కొనసాగుతున్నాయి. సంగారెడ్డి జిల్లాలో సోమవారం ఉదయం మరిన్ని కూల్చివేతలను మొదలుపెట్టాయి. అమీన్‌పూర్ మున్సిపాలిటీ పరిధిలోని వందనపురి కాలనీలో 848 సర్వే నంబర్‌లో ఉన్న నిర్మాణాన్ని నేలమట్టం చేశాయి. భారీ యంత్రాలతో రంగంలోకి దిగిన హైడ్రా అధికారులు అమీన్‌పూర్ పరిధిలోని పలు నిర్మాణాన్ని కూల్చివేశారు. ఈ క్రమంలో ఉద్రిక్త పరిస్థితులు తలెత్తకుండా ఉండేందుకు సమీపంలో పెద్ద ఎత్తున పోలీసులు మోహరించారు. కాగా, రహదారిని కబ్జా చేసి నిర్మాణాలు చేపడుతున్నారని కాలనీవాసులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు చర్యలు తీసుకున్నట్లు హైడ్రా అధికారులు చెబుతున్నారు.




# అంబులెన్స్‌కు దారినివ్వని వ్యక్తికి రూ.2.5లక్షల జరిమానా

**న్యూఢిల్లీ, నవంబర్ 18తెలుగు వెలుగు :**

రోడ్డుపై సైరన్ మోగిస్తూ అంబులెన్స్ వెళ్తుందంటే ఎవరో ప్రాణాపాయ స్థితిలో ఉన్నారని అర్థం. అందుకే అంబులెన్స్ సౌండ్ వినిపించగానే ఎంతటివారైనా సరే వెంటనే తమ వాహనాలను సైడ్‌కు తీసుకుంటారు. సినీ సెలబ్రిటీలైనా, రాజకీయ నేతలైనా.. చివరికి ప్రధాని, రాష్ట్రపతి అయినా సరే అంబులెన్స్ వెళ్లేందుకు దారి ఇస్తారు. అయితే, కొందరు ఆకతాయిలు ఇవేవీ పట్టించుకోరు. అంబులెన్స్‌కు దారి ఇవ్వకపోగా.. అడ్డుగా వెళ్తుంటారు. తాజాగా ఓ వ్యక్తి అంబులెన్స్‌కు దారి ఇవ్వకుండా నిర్లక్ష్యంగా కారు నడిపినందుకు పోలీసులు షాక్ ఇచ్చారు. కారు నడిపిన వ్యక్తి డ్రైవింగ్ లైసెన్స్ రద్దు చేయడమే కాకుండా.. భారీ జరిమానా కూడా విధించారు. ఈ ఘటన కేరళలో నవంబర్ 7న చోటు చేసుకోగా ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. ప్రాణాపాయ స్థితిలో ఉన్న ఓ వ్యక్తిని చలకుడిలోని పొన్నాని నుంచి త్రిస్సూర్ మెడికల్ కాలేజీకి అంబులెన్స్‌లో తీసుకెళ్తున్నారు. రోడ్డుపై అంబులెన్స్ వెళ్తుంటే అన్ని వాహనాలూ సైడ్‌కు వెళ్లాయి. అయితే, ఓ కారు మాత్రం అంబులెన్స్ ఎంతగా హారన్ కొడుతున్నా, కుయ్ కుయ్ అంటూ సౌండ్ చేస్తున్నా అవేవీ పట్టించుకోకుండా నిర్లక్ష్యంగా వ్యవహరించాడు. దాదాపు రెండు కిలోమీటర్ల వరకూ అంబులెన్స్ ఆ కారు వెనకాలే వెళ్లాల్సి వచ్చింది. ఇందుకు సంబంధించిన వీడియో ఒకటి సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది. ఈ వీడియో కేరళ పోలీసుల దృష్టికి వెళ్లడంతో వారు చర్యలకు ఉపక్రమించారు. వీడియో ఆధారంగా ఆ కారు ఎవరిదో గుర్తించారు. నేరుగా ఆ వ్యక్తి ఇంటికి వెళ్లి.. అంబులెన్స్‌కు దారి ఎందుకు ఇవ్వలేదని ప్రశ్నించారు. దీంతో అతడు పొంతనలేని సమాధానాలు ఇవ్వడంతో పోలీసులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. అంబులెన్స్‌కు దారి ఇవ్వకుండా నిర్లక్ష్యంగా వ్యవహరించిన సదరు వ్యక్తికి షాక్ ఇచ్చారు. దాదాపు రూ. 2.5 లక్షల భారీ జరిమానా విధించారు. అంతేకాదు అతడి లైసెన్స్ కూడా రద్దు చేశారు.



## మహబూబ్‌నగ్ ఎంపి

# డికె ఆరుణ అరెస్ట్

మొదటి పేజీ తరువాయి

వెళ్లి సీఎం రేవంత్ ను అరెస్టు చేసుకోండని పోలీసులపై ఆగ్రహం వ్యక్తం చేశారు డీకే అరుణ. ప్రజలను కలవడానికి వెళ్తున్న తమను అరెస్టు చేయడం ఏంటని ప్రశ్నించారు. తెలంగాణలో కేసీఆర్‌ను మించిన నియంతలా రేవంత్ రెడ్డి ప్రవర్తిస్తున్నారని ధ్వజమెత్తారు.

## అప్పల కోసమే

# టాస్‌ట్‌ఫోర్స్ ఏర్పాటు

మొదటి పేజీ తరువాయి

రైతు భరోసా, రుణమాఫీ లేదు. పింఛన్లు పెంచుతామన్నారు.. ఒక్క రూపాయి పెంచలేదు, కొత్త పింఛన్లు ఇవ్వలేదు. రేవంత్‌రెడ్డి వ్యక్తిగత విమర్శలకు దిగుతున్నారు. హామీలన్నీ ఆయన గాలికొదిలేశారు. పైగా మహారాష్ట్రలో నిర్వహిస్తున్న ప్రచారంలో తెలంగాణ సస్యశ్యామలం అయిందంటూ మాట్లాడుతున్నారు. ఇంతకంటే అబద్దాలు ఉంటాయా? కాంగ్రెస్, భారాస తమ వైఫల్యాలు కప్పిపుచ్చు కునేందుకు ప్రయత్నిస్తున్నాయి.దేశంలో కాంగ్రెస్ పార్టీ మూడు రాష్ట్రాల్లో అధికారంలో ఉండి భ్రష్టు పట్టించిందని కిషన్‌రెడ్డి విమర్శించారు. భాజపా నిర్మాణాత్మక రాజకీయాలు చేస్తోంది. స్థానిక సంస్థల ఎన్నికలు దృష్టిలో పెట్టుకుని భాజపా పోలింగ్ బూత్ కమిటీల నియామకం చేపట్టాలి. మళ్లీ మండల స్థాయి వర్క్‌షాపు లు ఉంటాయి. ఈ నెల 22న దిల్లీలో జరగనున్న పార్టీ సంస్థాగత సమావేశాల్లో మండల, జిల్లా ఎన్నికల తేదీలు వస్తాయి. తెలంగాణలో పనిచేయడానికి గుత్తేదారులు ముందుకు రావడం లేదంటే పరిస్థితి ఎంత దారుణంగా ఉందో గ్రహించాలన్నారు..

# సొంత నియోజకవర్గంలోనే భూములు లాక్కున్నాడంటే

## సీఎం ఎంత దుర్మార్గుడో తెలుస్తుంది

## రైతుల జీవనాధారాన్ని గుంజుకుంటే ఏలా బతుకుతారు?

## మాజీ మంత్రి సత్యవతి రాథోడ్

**హైదరాబాద్, నవంబర్ 18తెలుగు వెలుగు:**

సీఎం సొంత నియోజకవర్గంలో గిరిజనులపై అఘాయిత్యాలకు పాల్పడ్డారని బీఆర్ఎస్ ఎమ్మెల్సీ సత్యవతి రాథోడ్ ఆరోపించారు. ఎన్నో ఏళ్లుగా ఆ భూములను ఆధారంగా చేసుకొని బతుకుతున్న వారి జీవనాధారాన్ని గుంజుకునే ప్రయత్నం చేశారని మండిపడ్డారు. లగచర్లలో అర్ధరాత్రి సమయంలో పోలీసులు సృష్టించిన అరాచకంపై బాధితులు ఢిల్లీలోని జాతీయ మానవ హక్కుల కమిషన్‌కు ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా మాలోతు కవితతో కలిసి ఆమె మీడియాతో మాట్లాడారు. గత 9 నెలలుగా తమ భూములు ఇవ్వమని లగచర్ల రైతులు చెబుతునే ఉన్నారని సత్యవతి రాథోడ్ అన్నారు. భూములు తీసుకుంటామంటే ఆవేశంలో కొంతమంది దాడి చేశారని చెప్పారు. దాన్ని సాకుగా చూపి మహిళలపై అఘాయిత్యాలకు పాల్పడ్డారని మండిపడ్డారు. అర్ధరాత్రి కరెంట్ తీసేసి, ఇంటర్ నెట్ బంద్ చేసి మహిళలను హింసించారని.. కొట్టారని.. బూతులు తిట్టారని అన్నారు. 51 మంది రైతులపై అక్రమ కేసులు పెట్టారని.. ఊళ్లో ఉన్న మగవాళ్లంతా పారిపోయారని చెప్పారు. మళ్లీ ఏం చేస్తారోనని ఇప్పటికీ భయపడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. తమ ధర్మ పోరాటానికి అండగా ఉండాలని రైతులు అన్ని పార్టీల నాయకులను కోరారని సత్యవతి రాథోడ్ తెలిపారు. బీఆర్ఎస్ వారికి అండగా ఉంటుందని స్పష్టం చేశారు. ఇప్పటికీ కూడా పోలీసులు గ్రామంలోకి వచ్చి ఇంకా అరెస్ట్ లు చేస్తున్నారని పేర్కొన్నారు. బాధితులకు ఉరి శిక్ష పడుతుందని రేవంత్ రెడ్డి సోదరుడు బెదిరిస్తున్నాడని ఆగ్రహం వ్యక్తం చేశారు. మీ భూములు గుంజుకుంటామని చెబుతున్నాడని మండిపడ్డారు. ఢిల్లీలో మాత్రమే న్యాయం జరుగుతుందని భావించి ఇక్కడకు వచ్చామని తెలిపారు. జాతీయ మానవహక్కుల కమిషన్ ను కలిసి పోలీసులు చేసిన అఘాయిత్యాలపై వివరించామని స్పష్టం చేశారు. జాతీయ ఎస్సీ, ఎస్టీ, మహిళ కమిషన్ ను కూడా కలుస్తామని వెల్లడించారు. న్యాయం జరుగుతుందని భావిస్తున్నామని అన్నారు.. రాష్ట్రపతి కూడా ఆదివాసీ బిడ్డే అని.. ఆమె మాకు సమయం ఇస్తే వారికి కూడా ఈ సంఘటనను వివరిస్తాని తెలిపారు. కొద్ది రోజులుగా బాధితుల ఆవేదన చూస్తుంటే కడుపు తరుక్కుపోతోందని అన్నారు. లగచర్ల బాధితులందరికీ బీఆర్ఎస్ పార్టీ తరపున అండగా ఉంటామని తెలిపారు. తండ్రుల వారసత్వంగా వచ్చిన భూములను ఫార్మా కంపెనీ ఇవ్వాలని అంటున్నారని మాలోతు కవిత అన్నారు. ఫార్మా సిటీ కోసం గత ప్రభుత్వం ఇప్పటికే భూములు సేకరించిందని.. దాన్ని కాదని గిరిజనుల భూములను రేవంత్ రెడ్డి లాక్కుంటున్నాడని మండిపడ్డారు.

